# ధన్వంతరి వాణి

# DHANWANTARIVANI ❖ धन्वन्तरि वाणी

Volume - 15 Issue - 4 Monthly FEBRUARY- 2024 Rs. 20/-



# DFI NIRAAMAYAM

## MEDICAL WING OF DFI

**"HEALTH IS WEALTH"** Healthy mind in healthy body. Healthy body can strengthen healthy mind and healthy mind can strengthen health of physical body. Individuals with healthy mind and body can help for true prosperity of society, country and globe for generations.

Modern medicine progressed from basic level to many branches and sub branches. Equipments with researches are energing rapidly in multi disciplines. Expertise of Doctors in various faculties, paramedical personnel, new inventions with rapidly emerging equipments and medical establishment of infrastructure, Govt Policies, eroding ethics and human values etc., factors have deviated health care sector from service to filthy way profit making commercial industry.

As life cannot be brought back once lost, even a common man also in inevitable circumstances has to spend huge amounts of money for health care. To establish and run modern health care establishment due to above reasons is exorbitantly expensive. This will inevitably hike the cost of treatment.

To over come this situation and render ETHICAL HEALTH CARE at non commercial affordable cost, the establishment and running cost should come from Donations from members. Only when there are no burdens and overheads, this mission is possible.

Dhanwantari Foundation International is establishing Super Specialty Hospital in spacious half an acre land at heart of Hyderabad city AMBERPET, with above noble mission to render Ethical Health Care at affordable cost with human touch. To facilitate this mission we have established **"DHANWANTARI FOUNDATION INTERNATIONAL NIRAAMAYAM TRUST".** Donations given to this trust are exempted under section 80 (G) of Income Tax Act. DFI member can participate in following manner in this noble mission.

1) The cost of construction is estimated to be about Rs. 2000/- per square foot. Member can donate a minimum of one square foot cost or multiples of it as per their capacity. List of donor 1 sq. foot or multiples will be displayed in register.

**2) POSHAKA DONOR:** Rs.1.00 Lakh (One Lakh) : Donor name will be displayed on common board in each floor. 5% discount will be given For 10 years of donor members in Accommodation charges, Outpatient consultation, Lab investigations, In patient services

**3) RAJAPOSHAKA DONOR: Rs. 5.00 Lakhs (Five Lakhs):** Donor or Donor suggested name will be displayed on one inpatient room. Donor and family members not more than 5 will be given 5% discount facility as in POSHAKA DONOR for 15 years.

**4) MAHARAJA POSHAKA DONOR : Rs. 50.00 Lakhs (Fifty Lakhs):** Donor or Donor suggested name will be displayed on one faculty part of each floor. Donor and family members not more than 5 will be given 10% discount for services as POSHAKA DONOR for 20 years.

**5) CHAKRAVARTHY POSHAKA DONOR : Rs. 1.00 Crore (One Crore) :** Donor or Donor suggested name will be displayed on one floor of hospital. Donor and family members not more than 5 will be given 15% discount for services as POSHAKA DONOR for 20 years.

All the DFI members are appealed to participate at their capacity in this noble mission.

**CONSTRUCTION WORKS OF DFI HOSPITALS GOING ON**

*further details members may contact:* **93471 23079, 93471 23078, 98491 59713, 93471 23076**

BANK DETAILS: Name of Beneficiary: DFI NIRAAMAYAM A/c Number: 555702010002167

IFSCode: UBIN0545627 Name of the Bank/Branch: Union Bank of India, Dilsukhnagar, Hyderabad.

**"SARVE SANTU NIRAAMAYAAHA"**

Let us collectively put effort to make our ancient noble saying a reality.

DR. P. KAMALAKARA SHARMA

Founder/Managing Trustee | 93910 56404

# ధన్వంతరి వాణి

## మాస పత్రిక

శోభకృత్ నామ సంవత్సర మాఘ మాసము / ఫాల్గుణ మాసము

సంపుటి : 15 | ఫిబ్రవరి 2024 | సంచిక : 4



వ్యవస్థాపకులు, సంపాదకులు మరియు ప్రచురణకర్త

**డాక్టర్. పంతంగి కమలాకర శర్మ**

గౌరవ సంపాదకులు

**ప్రొ. కె.వి. అచలపతి**

గౌరవ సంపాదక సలహా మండలి

**శ్రీ ఆర్. ప్రభాకర రావు** ఐ.పి.ఎస్. (రిటైర్డ్)

**శ్రీ జి. వల్లీశ్వర్** చీఫ్ ఎడిటర్, భారత్ టుడే

సంపాదక విభాగం & కార్యనిర్వహణ

**శ్రీమతి యేలూరిపాటి రాజరాజేశ్వరీ దేవి**

ముద్రణ విభాగం ఇన్‌ఛార్జి

**శ్రీమతి లక్కరాజు పద్మజ**



సంపాదక చిరునామా :

**ధన్వంతరి వాణి**

**ఇ.నెం. 2-3-693,**

**వడ్డెరబస్తీ(డీమార్ట్-ఆలీకేఫ్ లేన్),**

**బాగ్అంబర్‌పేట్,**

**హైదరాబాద్ - 500 013**

**ఫోన్ : 97041 41062 / 93471 23076**


**చందా వివరాలు**

| వివరములు | రూపాయలు |
|---|---|
| జీవిత సభ్యత్వం | 2500 |
| వార్షిక సభ్యత్వం | 200 |
| విడి ప్రతి వెల | 20 |


**E-mail**

**dfipublications@gmail.com**




## అర్థ సహిత విష్ణు సహస్రనామావళి

***838 స్థూలః*** - స్థూల స్వరూపము గల్గియున్నవాడు.

***839 గుణభృత్*** - సత్త్వరజస్తమో గుణములకు ఆధారమైనవాడు.

***840 నిర్గుణః*** - గుణములు తనలో లేనివాడు.

***841 మహాన్*** - దేశకాలాదుల నధిగమించి యున్నవాడు.

***842 అధృతః*** - సర్వమును తానే ధరించియుండి, తనను ధరించునది మరియొకటి లేనివాడు.

***843 స్వధృతః*** - తనకు తానే ఆధారమైనవాడైన భగవానుడు.

***844 స్వాస్యః*** - విశ్వశ్రేయమునకై వేదములను వెలువరించినవాడు.

***845 ప్రాగ్వంశః*** - ప్రాచీనమైన వంశము గలవాడు.

***846 వంశవర్ధనః*** - తన వంశమును వృద్ధినొందించువాడు.

***847 భారభృత్*** - భారమును మోయువాడు.

***848 కథితః*** - వేదములచేత సర్వోత్తముడుగా కీర్తించబడినవాడు.

***849 యోగీ*** - ఆత్మజ్ఞానమునందే సదా ఓలలాడు వాడు.

***850 యోగీశః*** - యోగులకు ప్రభువు.

***851 సర్వకామదః*** - సకల కోరికలను తీర్చువాడు.

***852 ఆశ్రమః*** - జీవులకు విశ్రాంతి స్థానమైనవాడు.

***853 శ్రమణః*** - భక్తి హీనులను, వివేకరహితులను శ్రమపెట్టువాడు.

***854 క్షామః*** - సర్వజీవులను క్షీణింపజేయువాడు.

***855 సుపర్ణః*** - రమణీయ పత్రములు కలిగిన వృక్షము తానైనవాడు.

***856 వాయువాహనః*** - వాయు చలనమునకు కారణభూతుడైనవాడు

***857 ధనుర్ధరః*** - ధనుస్సును ధరించినవాడు

***858 ధనుర్వేదః*** - ధనుర్వేదము తెలిసినవాడు.

***859 దండః*** - దండించువాడు.

***860 దమయితా*** -శిక్షించువాడు.

***861 దమః*** - శిక్షానుభవము ద్వారా ఏర్పడు పవిత్రత తానైనవాడు.

***862 అపరాజితః*** - పరాజయము తెలియనివాడు.

***863 సర్వసహః*** - సమస్త శత్రువులను సహించువాడు.

***864. నియంతా***- అందరినీ తమ తమ కార్యములందు నియమించువాడు.

***865 అనియమః*** - నియమము లేనివాడు.

***866 అయమః*** - మృత్యుభీతి లేనివాడు.

***867 సత్త్వవాన్*** - సత్త్వము గలవాడు.

*సశేషం*

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| అర్థ సహిత విష్ణు సహస్రనామావళి | 3 |
| హర హర మహాదేవ - శ్రీమతి దిశాదేవి | 5 |
| మహాశివరాత్రి మన కర్తవ్యం - శ్రీ దావులూరి రామకృష్ణ | 7 |
| శ్రీ లలితా సహస్ర నామాల వ్యాఖ్యాన నీరాజనం - ఆచార్య శ్రీమతి కుప్పా విజయశ్రీ | 9 |
| రాజహంస - డా॥ దిట్టకవి శ్యామలాదేవి | 10 |
| అమృత పాశుపతం - అపరాజిత | 14 |
| గజేంద్ర మోక్షం (పద్య వివరణ) - శ్రీమతి వై. అన్నపూర్ణ | 17 |
| పరిణతవాణి - డా॥ తాడేపల్లి పతంజలి | 18 |
| తిరుమల లీలామృతం- శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ | 20 |
| లేఖా వాణి | 22 |
| శ్రీ మహా భాగవతము - బ్రహ్మశ్రీ మొకరాల కృష్ణమూర్తి శర్మ | 23 |
| డిఎఫ్ఐ ల్యాండ్స్ విభాగం సమాచారం | 37 |
| డిఎఫ్ఐ భవ్య బ్రాహ్మణ వృద్ధాశ్రమం సమాచారం | 38 |
| శివరాత్రి ప్రసాదం - సగ్గుబియ్యం కిచిడీ | 39 |
| శ్రీమదాంధ్ర మహాభారతము | 40 |
| పుచ్చకాయ - ఆరోగ్య ప్రయోజనాలు | 42 |
| ఆనాటి మహనీయులు - పురందర దాసు | 43 |
| ప్రకృతి,జీవాత్మ, పరమాత్మ మరియు దైవమాయ - శ్రీ సిహెచ్. శర్మ | 46 |
| విశ్రాంతి - శ్రీమతి లక్కరాజు కృష్ణకుమారి | 48 |
| ఓ మహిళా నీకు జోహార్లు - శ్రీమతి వై.వి.ఎస్.ఎస్. అన్నపూర్ణ | 49 |
| శ్రీమద్భగవద్గీత - శ్రీమతి ఆకెళ్ళ విశాలాక్షి | 50 |
| శివపార్వతుల వింత వివాహం | 51 |
| సంస్కృత భాషాభ్యాసం - శ్రీ కృపాలు | 52 |
| మన ఋషులు - విశ్వామిత్రుడు- డా॥ ఆకెళ్ళ రేణుక | 53 |
| శ్రీమతి డొక్కా సీతమ్మ - శ్రీమతి భావరాజు లలిత | 54 |
| శ్రీమద్రామాయణం (అయోధ్యాకాండము) | 55 |
| వాక్కు పరబ్రహ్మ స్వరూపమ్ - సుసర్ల మాధవి | 56 |
| పదకేళి -3 శ్రీ చిల్లర సీతారామారావు | 57 |
| డిఎఫ్ఐ నెట్‌వర్క్ | 58 |


## డిఎఫ్ఐ జీవిత సభ్యులకు మనవి

'ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ (డిఎఫ్ఐ)' జీవిత సభ్యులకు 'ధన్వంతరి వాణి' మాసపత్రిక సమాచార సారధిగా, బ్రాహ్మణులకు వారధిగా 2008 నుండి సేవలను అందిస్తోంది. సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సమాచారంతో పాటు పలు సమాచార, సాహిత్య, ఆధ్యాత్మిక అంశాలకు సంబంధించిన శీర్షికలను కూడా ప్రచురిస్తోంది. ఇప్పటి వరకు ధన్వంతరి జీవిత సభ్యులందరికి పత్రికను కాంప్లిమెంటరీ కాపీగా పంపటం జరిగింది. పత్రిక తయారీ (పేపర్, ప్రింటింగ్, బైండింగ్ పనులు) ఖర్చులు ఎక్కువవుతున్నందున పత్రికకు చందా (జీవిత చందా **రూ.2500-,** సంవత్సర చందా **రూ.200/-లు**)కోరుతున్నాము. దయచేసి సభ్యులంతా పత్రికకు చందా కట్టి సహకరించగలరు. డిఎఫ్ఐ పబ్లికేషన్ (ముద్రణ) విభాగాన్ని ప్రోత్సహించ గలరు.

పత్రిక చందాను పరిపాలనా కార్యాలయ చిరునామా: ఇ.నెం. **2-3-693, పడ్డెరబస్తీ(డీమార్ట్-ఆలీకేఫ్ లేన్), బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్- 500 013** అడ్రస్‌కు పంపగలరు. ఆన్‌లైన్ ద్వారా పంపేవారు. **'DFI Publications Pvt.Ltd.', Account No. 555701010050128 with Union Bank of India, Dilsukhnagar, Hyderabad 500 029. IFSCode UBIN0545627** కు పంపగలరు. మరిన్ని వివరాలకు


**శ్రీమతి వై. రాజరాజేశ్వరి దేవిని, 97041 41062 ద్వారా సంప్రదించగలరు.** Email : **dfipublications@gmail.com**

**శ్రీమతి ఎల్. పద్మజ, అడ్మినిస్ట్రేటర్, డిఎఫ్ఐ పబ్లికేషన్స్, 93471 23076**


### మీరు సంకోచిస్తున్నారు!

మన కోసం ఉన్న ఒకే ఒక పత్రిక మన **'ధన్వంతరి వాణి.'** ఒకప్పటి నారీరత్నం దుర్గాబాయి, మరో దేశ భక్తుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య, తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ ...ఇలాంటి వాళ్ళు మాత్రమే కాదు. ఇప్పటి మన కుటుంబాల్లోనూ మేధావులు, దేశభక్తులు, అసాధారణ ప్రజ్ఞాశాలురు, ధీరోదాత్తులు, ఆదర్శ పౌరులు జనిస్తూనే ఉన్నారు. మన కుటుంబ సభ్యుల్లో ప్రజ్ఞని గుర్తించటం, ఆ ఆనందాన్ని నలుగురితో పంచుకోవటం, మరో పదిమందికి ప్రేరణ ఇవ్వటం కూడా **'ధన్వంతరి వాణి'** శీర్షికల్లో ఒకటి.

- పోటీ పరీక్షల్లో ఉన్నతస్థానాల్ని సాధించినా ...
- సర్వీసుల్లో పతకాలు, పురస్కారాలు పొందినా ...
- సాంస్కృతిక రంగంలో సత్కారాలు సాధించినా ...
- విద్యా రంగంలో విశిష్ఠ ముద్ర వేసినా ...
- సమాజ సేవలో తరిస్తున్నా ...
- ధార్మిక, ఆధ్యాత్మిక విషయాల్లో రాణిస్తున్నా ... ఇలా మన కుటుంబ సభ్యులు మనం గర్వపడేలా చేసే ఏ మంచి విషయాన్నయినా *'ధన్వంతరి వాణి'* ద్వారా *'ధన్వంతరి'* సమాజంతో పంచుకోండి. సమాజ శ్రేయస్సుని కోరుకునే బ్రాహ్మణ తేజస్సు దశ దిశలా విస్తరించేలా ఈ *'వాణి'* మీ బాణిగా చేసుకోండి.

*ధన్వంతరి వాణి*

'ధన్వంతరి వాణి' మాసపత్రికలో ప్రచురించబడిన రచనలు ఆయా రచయితల / రచయిత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు. వారి భావాలకు పత్రికా సంపాదకులు బాధ్యులు కారు.

# హరహర మహాదేవ

దిశాదేవి, 70756 38650

పాములను హారాలుగా అలంకరించుకొనేవాడు శివుడు. సర్వాభరణుడు. పామునే పరుపుగా చేసుకుని పవళించేవాడు హరి శేష సాయి. ఇద్దరూ హరించేవారే మన పాపాలను తాపాలను హరించి నిర్దోషులను చేసి నిష్కారణ కరుణా ప్రవాహాన్ని మనవైపు ప్రవహింపచేసి ఆదుకుని ఆనందింపచేసేవారు. అసలు ఈ దేవుడనే వాడు లేకుంటే సృష్టి సర్వస్వం అల్లకల్లోలం అరాచకం అస్తవ్యస్తం అయి వుండేది. ఇంటికి తల్లిదండ్రులు ఎలా రక్షకులో అలాగే దైవం కూడా జగద్రక్షకుడే. ఏ పేరుతో పూజించినా ఏ ఆకారంతో అర్చించినా దైవతత్త్వం వొక్కటే. శివశివా అంటూ శివరాత్రి వస్తోంది. ఓంనమశ్శివాయ అనుకుంటూ పంచాక్షరిని జపించుకుందాం.

**భస్మాలంకృత సర్వాంగశోభిత సుందరమ్ శివమ్**
**శ్వేత వ్యాళాభరణ భూషిత మనోహరం మహేశమ్**
**ఖండేందు శేఖర లసత్ లలాటోజ్వలం పరాత్పరం**
**హిమజా రమణమర్ధ నారీశ్వరం సాంబం సదాహృదిభజే.**

ఇదీ శివస్వరూపము. ఆయనకొక ఆకారము ఆభరణాలు అందచందాలు శోభలు ప్రకాశాలు. పరవశాలు! ఒక ఆకారం ఊహించి మన చిత్ర కారులు, శిల్పకారులు, కవులు శివుని వర్ణించారు. ఇలా ఉంటాడని చెప్పారు. యుగయుగాలుగా శివుణ్ణి భయభక్తులతో పూజించుకుంటున్నాము.

ఇది సగుణోపాసన ఏ ఆకారం ఏ భావం లేకుండా శూన్యాన్ని ధ్యానించడం కష్టం. కావున నిర్గుణోపాసనను యోగులు సిద్ధులు అవలంభిస్తారు. నిర్గుణోపాసన కష్టతరం కావున సామాన్యులు సగుణోపాసనే ఆలంబనగా చేసుకుంటారు. పట్టుకోడానికి ఒక తాడు ఉంటే పైకెక్కేందుకు పనికి వస్తుంది. ముందుగా శివ స్వరూపాన్ని చూద్దాం. శివమ్ అంటే అర్థం మంగళప్రదం శుభప్రదం అని అర్థం





కానీ ఆయన నివసించేది అమంగళకరమైన శ్మశానం. కృత్తివాసుడు అంటారు. ఆయన శరీరానికి అలదుకొనేది భస్మం. అంటే బూడిద! అదీ అప్పుడే దహనం కాబడిన శరీరం నుండి వచ్చిన విభూతి - చితాభస్మం శివునికెంతో ప్రీతికరం. ఇప్పటికీ కొన్ని ఆలయాల్లో చితా భస్మంతో శివలింగానికి అభిషేకం చేసే సంప్రదాయం ఉన్నది. ఈ భస్మాన్ని ఓ చిటికెడు ముఖానికి అద్దుకోడు... ఒళ్ళంతా రుద్దుకుంటాడు. చితాభస్మాలంకృతుడై సర్వాంగ సుందరంగా కళకళలాడిపోయే కళాధరుడు అయినప్పటికీ ఛీ ఛీ శ్మశాన విభూతి అనుకుని దూరంగా పోకూడదు. ఆయన మంగళ ప్రదుడు. మాంగల్యప్రద సర్వమంగళ అయిన హిమగిరి తనయను సగభాగంగా అదుముకొని శోభిస్తున్న శివుడు. ఈ అర్థాంగీశ్వరుని ఎవరు సేవించి భక్తితో పూజిస్తారో వారికి మానసిక వ్యాధులు చంద్రగ్రహ దోషాలు వుండవు. ఎందుకంటే సాక్షాత్తు శివుడు చంద్రకళా ధరుడు. శివ కూడా చంద్రకళాధరయే. రెండు శకలాలుగా వున్న చంద్రకళలకు అర్థనారీశ్వరుడైన శివజటాజూటం లలితా పరమేశ్వరీ చంద్రవంక సంపూర్ణ చంద్రజ్యోత్స్నలను ప్రసాదిస్తారు. ఇదొక అపూరూపమైన స్థితి. విషనాగుల్ని ఒళ్ళంతా చుట్టుకున్న శివుడు చంద్రుణ్ణి శిరసుపై పెట్టుకోడం వలన అమృతభాండమైన చంద్రుని ప్రభావం ఆ విషం తన ఛాయను కూడా చూపలేదు. అమ్మతో కూడిన ఈశ్వరుణ్ణి స అంబ సాంబ అవుతుంది. సాంబ సదాశివుణ్ణి భజించెదము గాక! నాగాభరణాలు కంఠాన గరళం వంటినిండా చితాభస్మాలంకరణ ఇవేవీ దూషితాలు కాకుండా ఉండడానికి మంగళస్వరూపిణి ఈశ్వరిని సగభాగం చేసుకోడం ఇద్దరూ ఖండేందు శేఖరులు అవడం

ఓం నమశ్శివాయ హరహర మహాదేవ అంటూ భక్తజనం ఘోషించడం శివరాత్రి ప్రత్యేకత. హృదయపాతాళంలో చిక్కుకుపోయిన శివభక్తి ఒక్కమారుగా పాతాళ గంగపైకి ఉబికి వచ్చినట్టు భక్తి అనే గంగ ఉవ్వెత్తు ధారలతో పొంగుకు వస్తుంది. ఇది మన సంప్రదాయంలో ఉన్న మహోన్నత మహిమ.

పరమేశ్వరా నీ మహిమని వర్ణించడానికి మాటలు సరిపోవు. మనస్సుకి కూడా నీ ప్రకాశం చేరువగా నైనారాదు. వేదాలు కూడా నిన్ను వర్ణించడానికి తబ్బిబ్బు పడతాయి. ఎవరైనా ప్రయత్నించినా అప్పుడే మాటలు వస్తున్న చిన్నారి వచ్చీరానట్లు పలికినట్లే వుంటుంది.

*పుష్పదంతుడు ఒకసారి ఆకాశ విహారం చేస్తూ భూమిమీద ఉన్న ఒక పుష్పవనాన్ని చూసి ఆకర్షితుడై పూలు కోస్తాడు. ఇది చిత్ర రథుడనే శివభక్తుడైన రాజు శివార్చన కోసం పెంచుకుంటున్న వనం. మరునాడు పూజకు పూలు లేకపోవడంతో రాజుతో సహా అందరూ ఆశ్చర్యపోతారు; రక్షక భటులు కాపలాకాస్తున్న వనం నుండి పుష్పాలను ఎవరు తస్కరించారు అని. ఇలా తరచుగా పుష్పాలను కోసుకుపోతుండగా రాజు పూలచెట్ల కింద మారేడు దళాలను పరితపిస్తాడు. మారేడు దళాలను కాళ్ళతో తొక్కడానికి ఎవరూ సాహసించరు అని రాజు భావన! పుష్పసౌందర్యం చూస్తూ మారేడు దళాలని చూడక తొక్కుకుంటూ పూలు కోసుకుంటాడు పుష్ప దంతుడు. రాజుకి బంధితుడౌతాడు. కారాగార వాసుడౌతాడు. జరి గిన దోషం గ్రహించిన పుష్పదంతుడు పరమేశ్వరునికై భక్తితో, ఆర్తితో ఆయన మహిమను వర్ణిస్తూ స్తవాన్ని రచిస్తాడు. ఈ స్తవం శివమహి మ్నస్తోత్రం అని ప్రఖ్యాతి కలిగింది.*

తల్లిలాగా నువ్వు కూడా సంతోషించు ప్రభూ. పశుపతీ మేమెప్పుడూ శిశువులమే. నీ డమరుకం నుండి "అయివుణ్ బులుక్" అంటూ అక్షరాలు పుట్టాయి. నీ నిశ్వాసం నుండి వేదాలు పుట్టాయి. మేము నిన్ను కీర్తించడం వల్ల నీకు కలిసివచ్చేది ఏమీ ఉండకపోయినా మా హృదయాలు, జిహ్వలు పవిత్రమౌతాయి. మాకు ఉన్నత భావాలు కలుగుతాయి. మాలో పాపచింతన లభిస్తుంది. ప్రభూ పరమేశ్వరా నిత్యం నిన్ను స్మరించుకునే సదవకాశాన్ని ప్రసాదించు ప్రభూ! నిన్ను తలిస్తే మా తలపులు నిర్మలమౌతాయి. నిన్ను కొలిస్తే మా నెలవులు కల్పవృక్షపు ఛాయలౌతాయి. నిన్ను పూజిస్తే పునరపి జననం పునరపి మరణమనే పౌనఃపున్యం ఉండదు. ఓ లయకార కుడా మమ్ములను కూడా నీలో లయింప చేసుకో తండ్రీ. కాల స్వరూపుడవైన నీవు కాలభైరవుడవయిన నీవు వీరభద్రుడవైన నీవు ముక్కంటి వైన నీవు మాకు సర్వకాలాలలో తోడుగా వుండి సదా కాపాడుతూ వుండు ప్రభూ. అల్పులము, ఆర్తులము, శరణాగతు లము అయిన మమ్ము నీ పదముల సన్నిధినే వుంచి పరిరక్షించుకో ఈశ్వరా!

సాంఖ్యం యోగం పశుపతిమతం వైష్ణవం శాక్తం అంటూ ఎన్నో మార్గాలలో దారీ తెన్నూ తెలియక అలమటిస్తూ పోతున్న అనేక సంప్రదాయ వాదుల నందరినీ నీ చంద్రశేఖర దృష్టితో చల్లగా చూచి మమ్ము చేదుకుని మాకొక ప్రశాంతతను కల్పించు. నదులనన్నిటినీ ఆకర్షించుకునే సాగరం లాగ మా హృదయ ప్రవాహాలనన్నిటినీ నీ కరుణా సాగరంలో మునకలెత్తనీ హిమజా రమణా!

నీ శిరమున పరమ పావనియైనర గంగ నీ సరిసగమున మహా కాళియైన శక్తి స్వరూపిణియైన గౌరి నీ ఒడిలో అత్యంత శక్తిమంతులైన గజముఖ షణ్ముఖ శిశువులు, ధనాధిపతియైన కుబేరుడు నీ మిత్రుడు, నీ మునివాకిట నంది సింహ వ్యాఘ్ర మయూర మూషి కాలు సర్వ సేవలకు సదా సంసిద్ధ చిత్తులైన దివ్యవాహనాలు. నీ గొప్పదనం ఔన్నత్యం ప్రఖ్యాతి ప్రభావం ఇంతింత అనలేనట్టివి. సేవకుడు ఎప్పుడూ ఘనమైన వారినే ఎన్నుకుంటాడు కదా! మమ్ము నీ సేవకులుగా మననీయండి విశ్వేశరా!

ఓం- అకార ఉకార మకారాలను మూడు అక్షరాలు మూడు వేదాలు. బ్రహ్మవిష్ణు రుద్రులను ముగ్గురు దైవతాలు. ఈఅన్నిటికీ నీవే మూలకారణమవు. భవా, శర్వా, రుద్రా, పశుపతీ, ఈశ్వరా పుష్పదంతుడనే గంధర్వుడు శాపగ్రస్తుడై శివుని అనేకంగా ప్రార్థించి శివానుగ్రహంతో తిరిగి గంధర్వ లోకాలు వెళ్ళాడని ప్రతీతి. ఇదియే శివమహిమ్న.






**శ్లో॥ కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః**
**ఫలాభ్యాం భక్తేషుప్రకటిత ఫలాభ్యాం భవతు మే**
**శివాభ్యామస్తోక త్రిభువన శివాభ్యాం హృదిపున**
**ర్భవాభ్యా మానంద స్ఫురదను భవాభ్యాం నతిరి**
**(శివానందలహరి) యమ్॥**

సకల విద్యా స్వరూపులు, మల్లోకములకు అత్యంత శుభదాయకులుగా నుండు వాడు, తలచినంతనే హృదయమునందు ప్రసన్నులగు ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులకు నా నమస్కారములు.

దుర్లభమైన మానవ జన్మ వృధా కాకుండా పురుషార్థముల ద్వారా జీవిత పరమార్థం సాధించడమే మానవ ధర్మం. మానవుడు తెలిసి చేసిన, తెలియక చేసిన తప్పులను క్షమించమని శరణాగతికి అవకాశమిచ్చిన రాత్రి మహాశివరాత్రి.

శివ అంటే శుద్ధత, శుభం, సుఖం, క్షేమం, శ్రేయస్సు, మంగళం కళ్యాణం, మోక్షం అనే అర్థాలున్నాయి. భక్తిశ్రద్ధలతో శివారాధన వలన వీటినన్నింటిని పొందవచ్చు. శివ నామస్మరణ వలన ముక్తి లభిస్తుంది. అభీష్టాలు నెరవేరుతాయి. శివదర్శనం వల్ల సకల పాపాలు పోతాయి.

**శ్లో॥ మాఘ ఫల్గుణ మోర్మధ్యే కృష్ణపక్షే చతుర్ధశీ**
**శివరాత్రి రీతిఖ్యాతా సర్వ యజ్ఞోత్తమోత్తమా**

సృష్ట్యాధిలో పరమేశ్వరుడు పార్వతీ సమేతంగా పంచముఖ స్వరూపుడై అఖండ అగ్ని తేజో లింగమూర్తియై ఆవిర్భవించినట్టి మాఘ బహుళ చతుర్ధశీ ధనిష్టా యుక్తమైన(08.03.2024) శుక్రవారం శుభకరమైన అర్ధరాత్రే, ఆ సర్వమంగళకర శుభరాత్రే దివ్య మహాశివ రాత్రి. తొలిగా బ్రహ్మ విష్ణువు ఇంద్రాది సకల దేవతలూ అందరూ ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులను అర్చించి, అభిషేకించి, శివపంచాక్షరి జపించి ఉపవాస జాగరణలు చేసి దివ్య జ్యోతిర్లింగ దర్శనం కావించి పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహము పొందారు.

శివరాత్రినాడు బ్రహ్మీ ముహూర్త కాలమందే నిద్రలేచి వీలైతే పుణ్యనదులలో పుణ్య తీర్థాలలో స్నానమాచరించాలి. కుదరని పక్షంలో ఇంటివద్దనే తలస్నానం చేయాలి. శివదర్శనం తప్పనిసరిగా చేయాలి. శివనామస్మరణతో ఉపవాస, జాగరణ, అభిషేకము, శివకళ్యాణాదులు చేయాలి. శివరాత్రి అంటే ఉపవాసం. శివరాత్రంటే శివస్మరణం. శివ రాత్రంటే కోలాహలం. ఆరోజు రాత్రింబవళ్లు అభిషేకాదులతో జ్యోతిర్లింగ రూపంలో నానుతూ వుంటాడు శివయ్య. మారేడు దళాలతో మునిగి వుంటాడు. విభూతి రేఖలతో వెలిగిపోతూ వుంటాడు. అసలే అశుతోషుడు ఆపైన శివరాత్రి. ఈ పర్వదినాన నియమనిష్టలతో ప్రసన్నం చేసుకుంటే మహాశివుడు మనకు వరాలిస్తాడు.

నిత్యమూ జీవన వ్యవహారంలో చేయవలసిన పూజా క్రియలు ఒక నమస్కారముతోనో, లఘుపూజతోనో సరిపెట్టుకుంటాము. కానీ భగవదారాధన విశేషంగా చేయవలసిన రోజు సంవత్సరానికి ఒకటి మహాశివ రాత్రి. ఈరోజు రాత్రింబవళ్ళు శివాలయాల్లో విధివిధానం శివార్చనలు చేస్తుంటారు.

శిరాత్రినాడు శివాభిషేకం ఒక్కొక్క ఝాము (నాలుగు గంటలు) ఒక్కొక్క పర్యాయంగా ఆరాధిస్తారు. మరొక పద్ధతిలో ప్రాతఃకాల, మధ్యాహ్నకాల, సాయంకాల, అర్ధరాత్రిలో పూజ. ఈ నాలుగు విశేషమే. కొందరు సాయంకాలము నుండి పూజ మొదలు పెట్టి మరురోజు ఉదయము వరకు చేస్తారు. శివరాత్రి మొత్తం మీద బాహ్య పూజతో పాటు మంత్రజపము చేసినా శివక్షేత్రములు దర్శించినా, ఆరాధింపబడిన మూర్తులను దర్శించినా కూడా పుణ్య విశేషమే.

శివాలయంనకు వెళ్లని వారు తమ ఇండ్లలో శివార్చన చేసుకోవచ్చును. ఈనాడు పూజించు వారు శివనామస్మరణ చేయాలి. శివలింగానికి ముఖ్యంగా శుద్ధజలం, ఆవుపాలు, పంచామృతం, పుష్పాలు, సుగంధ ద్రవ్యములు, మారేడు దళములు, తుమ్మి పూలు, గోగుపూలు, ఏవైనా తెల్లని పూలు, పసుపు, ఎరుపు వర్ణంగల పూలతో పూజించాలి. నైవేద్యంగా చిలకడదుంపలు, అరటి, జామ, ఖర్జుర పండ్లను సమర్పించి అష్టోత్తర, శివపంచాక్షరీ మంత్రము పఠించాలి. శివకళ్యాణం జరిపించాలి.

**ఉపవాసం చేయాలి :** ఉపవాసం అంతరార్థము మనిషి ఇంద్రియాలకు లోబడి ప్రవర్తిస్తాడు. సుఖ భోగాలు దైవచింతనకు దూరం చేస్తాయి. ఉపవాసం వలన ఇంద్రియాల ప్రభావము తగ్గి ఆధ్యాత్మిక మార్గము సుగమమవుతుంది. శరీర ఆరోగ్యం బాగుపడుతుంది. వృద్ధాప్య భారం తగ్గుతుంది. ఈ దీక్ష వలన మన శరీరమునకు కావలసిన గ్లూకోజ్,



ఎమినోయాసిడ్లు వంటివి లభిస్తాయి. విశ్వ జగతిలో మానవ సృష్టి ఒక అద్భుతము. ఓంకారమే పరమశివుని ప్రతిరూపము గావున నామ స్మరణ చేయాలి. ఉపవాసము వలన శరీరంలో విషతుల్యమైన పదార్థాలు బయటకు పోయేందుకు మార్గం సుగమమవుతుంది. జీర్ణకోశానికి తగిన విశ్రాంతి లభిస్తుంది. జీర్ణశక్తి పుంజుకుంటుంది. అయినప్పటికీ ఉప వాసము తరచుగా చేయకూడదు. ఏలయన రక్తంలో చక్కెర విలువలు తగ్గి ఇతర వ్యాధులకు దారి తీయవచ్చు. కావున సంపూర్ణ ఆరోగ్య వంతులే ఉపవాసము చెయ్యాలి. ఉపవాసం తరువాత స్వల్పముగా, పూర్తిగా సాత్వికాహారాన్నే తీసుకోవాలి.

మహాశివరాత్రినాడు జాగరణ అనగా మేలుకొని వుండడము కాదు. కళ్ళు తెరచి ఉండడం కాదు. మన మనస్సులో ఉన్న దుర్గుణాల నిర్మూలనకోసం ఉద్దేవించిందే ఈ శివరాత్రి. దైవ నామస్మరణతో కూడిన పరమ పవిత్రమైనది మహాశివరాత్రి. 'ఓం నమః శివాయ' అన్న శివ పంచాక్షరీ నామ జపంతో జాగరణ కార్యక్రమం నిర్వహిస్తే ముక్తి, భుక్తి, శక్తి, మోక్షం లభిస్తాయి. శివనామస్మరణతో దైవ సంబం ధమైన శక్తులను పొందగలుగుతారని ప్రాచీన కాలం నుంచి ప్రతీతి. జ్ఞానం అనే జాగరణతో అజ్ఞానం అనే చీకట్లు తొలగించుకోవాలి. అదే శివరాత్రి పరమార్థం. యోగం, ధ్యానం, శివనామస్మరణతో మహా శివరాత్రి జాగరణ నిర్వహించాలి. జ్యోతిర్లింగ దర్శన భాగ్యం కలిగించేం తటి పుణ్యప్రదం. శివనామస్మరణ జాగరణ వల్ల ఈ రాత్రి అంతటా విశ్వజ్ఞానం వికసిస్తుంది. అహంకార జ్ఞానం పారద్రోలి విజ్ఞాన చైతన్యం కలుగుతుంది. రాత్రంతా మేలుకొని వుండడం వల్ల భక్తి చింతనలో కాలం గడపడం వల్ల ఇతర వ్యాపకాలు వదులుకోవడం లాంటిది. ఇందువలన జ్ఞాన సౌభాగ్యం కల్గుతుంది. అదే పరమపద సోపానం.

శివారాధన కోసం సద్గుణాలనే రత్నాలతో పొదిగిన ఆసనాన్ని భావం ద్వారా హృదయంలో నెలకొల్పి మహాశివుడిని ఆసీనుడుని చేసి, భక్తిధారలనే గంగా జలంతో అభిషేకించి, ప్రేమ అనే దివ్యాం బర వస్త్రధారణ చేసి, మనస్సులోని కల్మషాలను సాధన అనే సానపై అరగ దీసి, బిల్వపత్రాలు, చంపకం వంటి పూజా పుష్పాలను సద్భావనలతో అర్చించి, మోహపు తెరలను వైరాగ్యమనే ధూపంతో తొలగించి, సుజ్ఞాన మనే జ్యోతిని వెలిగించి, మనసా వాచా, కర్మణా, ఆ మహా దేవుని అర్చించి స్వామి అనుగ్రహం పొంది శివసాయిజ్యం పొందాలి.



శివ సంకల్పమస్తు

# అనాకలిత సాదృశ్య చుబుకశ్రీ విరాజితా

ఆచార్య శ్రీమతి కుప్పా విజయశ్రీ, 63041 79385



శ్రీమాత మందస్మితాన్ని వర్ణించిన తరువాత అధరాల క్రింది భాగమైన చుబుకశ్రీని అత్యద్భుతంగా వివరించాలని అనుకొన్నారు వసిన్యాది వాగ్దేవతలు. వాస్తవానికి శ్రీమాత సౌందర్యాన్ని వర్ణించడానికి ఉపమానం అంటూ ఏదీ లేదు ఈ పృథ్విలో. కానీ భక్తులకు సులభంగా అర్థమవడానికి అమ్మవారిని ఏదో ఒక పదార్థంతో పోలికతో చెప్పి ఆ పదార్థాన్ని అధిగమించేటటువంటి సౌందర్యం అమ్మవారిలో ఉందని వర్ణిస్తూ వుంటారు. ఇంతవరకూ వచ్చిన నామాలన్నీ అటువంటివే. కానీ ఈ నామం మాత్రం అటువంటిది కాదు. ఇక్కడ శ్రీమాత చుబుకము శోభాయమానంగా సౌందర్యాన్ని విరజిమ్ముతున్నప్పటికీ అనాకలిత సాదృశ్య అనే శబ్దాలని ఉపయోగించారు. ఈ పదాలకి అర్థం ఏమిటంటే శ్రీమాత చుబుక సౌందర్యాన్ని వర్ణించడానికి బ్రహ్మాండాలన్నీ వెదికినా పోలిక దొరకడం లేదని భావన. అలా ఉపమానం దొరకనటువంటి సౌందర్యాతీత సకల లక్షణా శోభితంగా అమ్మవారి కొనదేరిన గడ్డం అత్యంత సౌందర్య రాశులను కుప్పపోసినదని అర్థం. ఏ వర్ణన దొరకక శ్రీమాత ముఖమే ఒక అద్దంలాగా వుందని, కొనదేరిన ఆమె ముఖము ఆ అద్దానికి పిడిలాగా వుందని ఒక ఉపమానాన్ని కల్పించుకొన్నారు. ఏ రకంగా వర్ణించినా అద్దం వంటి ఆ ముఖానికి పిడిలాగా వున్న ఆమె చుబుకమ్ము విషయ సౌలభ్యం కొరకు చెప్పినదే కానీ సాదృశ్యము మాత్రం దొరకని అనిర్వచనీయ శోభా విరాజితమని చెప్పడం వలన బ్రహ్మ పదార్థమైన శ్రీమాత ముఖ సౌందర్యము చివరి భాగమైన కొనదేరిన చుబుకము అనిర్వచనీయమైనదని ధ్వని. శంకర భగవత్పాదుల వారు కూడా సౌందర్యలహరి 67వ శ్లోకం

**కరగ్రేణ స్పృష్టం తుహినగిరిణా వత్సలతయా**
**గిరిశేనో దస్తం ముహురధరపానాకులతయా**
**కరగ్రాహ్యం శంభోర్ముఖముకురవృంతం గిరిసుతే**
**కథంకరం బ్రూమ స్తవ చుబుకమౌపమ్యరహితం** లో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ శ్లోకంలో హిమవంతుని పుత్రిక అయిన పార్వతీదేవి చుబుకాన్ని తండ్రి అల్లారు ముద్దుగా తన అరచేతిలో పట్టుకొని వాత్సల్య పూర్వకంగా పదే పదే పుణకటాన్ని హిమవంతుని పూర్వపుణ్యంగా చెపుతారు. అదే విధంగా మహాశివుడు శ్రీమాత ముఖ పద్మాన్ని తన చేతులలోకి తీసుకొని పదే పదే ఆమె చుబుకాన్ని పైకెత్తి ఆమె ముఖమనే అద్దానికి తన చేతిని పడిగా చేశాడని వర్ణన వాస్తవానికి అర్థనారీశ్వరుల అన్యోనతకి చెప్పిన విషయమే కానీ అమ్మవారి చుబుక సౌందర్యానికి సాదృశ్యం కానీ, ఉపమానం కానీ సృష్టిలో లేవని సిద్ధాంతీకరించారు.

ఇక్కడ అమ్మవారి చుబుక సౌందర్యము ఇంత శోభాయమానంగా ప్రకాశించడానికి ముందు చెప్పిన నామంలో శ్రీమాత మందస్మితం కూడా ఒక కారణము. అమ్మవారి పెదవులు జాజికాయ, జాపత్రి, మలు అనే సుగంధ ద్రవ్యాలతో మేళవించిన కర్పూర తాంబూల చర్వణ అధరాలు. అంత సౌందర్యవంతమైన పెదవుల మీద మందంగా, అందంగా పున్నమినాటి వెన్నెల సౌందర్యంతో చిన్నపాటి చిఱునవ్వు కనీ కనిపించని పలువరుసతో అద్వితీయమైన సౌందర్యాన్ని పెదవుల మీద ప్రసారం చేసినప్పుడు ఆ సౌందర్య భారాన్ని ఓపలేని పెదవులు కొంత వాటి కింద వున్న చుబుకానికి పంచి పెట్టాయేమో అన్నంతగా శ్రీమాత చుబుక సౌందర్యం వర్ణింపబడింది. అసలే ఉపమానం లేనటువంటి అద్వితీయ సౌందర్యం కల శ్రీమాత చుబుకానికి మందస్మితం అధికంగా పంచిన శోభతో ద్విగుణీకృతమైనటువంటి దివ్యశోభతో ఆమె చుబుకం అలరారిందని భావించాలి. సౌందర్య వర్ణనలో అన్ని నామాలు ఒక ఎత్తు అయితే ఈ నామం మాత్రము మారేడు దళమంత మహత్యం కలది. స్వస్తి

డా॥ దిట్టకవి శ్యామలాదేవి
97003 32443

# రాజహంస



**జరిగిన కథ**

*అలిసిపోయిన వెంకట్రామయ్యగారిని విశ్రాంతి తీసుకోమంటారందరూ. సరిత తన తండ్రి రాలేదని బాధపడుతుంది. జయను జిల్లెళ్ళమూడి రమ్మంటాడు విశ్వం. జయను చూసిన జనమంతా ఆ జిల్లెళ్ళమూడి అమ్మే మళ్ళీ వచ్చింది అని ఆనందపడతారు.*

*ఆ తరువాత...*

మేడమీద గదిలో కూర్చుని కృష్ణానదిలో కదిలే అలలపై మెరుస్తున్న తరుణ భాస్కర కిరణాలను చూస్తూ దీర్ఘంగా ఆలోచనలోకి వెళ్ళిపోయారు వెంకట్రామయ్య గారు. అవ్యక్తమైన విషాద ఛాయలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి.

"నాన్నా" అంటూ జయంతి వచ్చి పక్కనే కూర్చుని ఆయన చేతిని ఆప్యాయంగా పట్టుకుంది. వెంకట్రామయ్య ఆ ఆనంద స్పర్శకు తుళ్ళిపడ్డారు.

"ఏమిటి తల్లీ ఎన్నడూ లేనిది ఇలా వచ్చావు. నీ పూజాదికాలు పూర్తయినాయా?" కుమార్తెపై ఆయనకున్న ఆప్యాయత ఆనంద భాష్పాలు కురిపించింది.

"నాన్నా ఎందుకోందుకు మీరిలా ఆలోచిస్తూ బాధపడుతూనే ఉంటారా? జీవితాన్ని యధాతథంగా స్వీకరించగల మీ ధీరత్వం ఏమైపోయింది?" అంది.

"నా ధైర్యంలో సగం మీ అమ్మతోనే వెళ్ళిపోయిందమ్మా. ఇప్పుడు నా వయస్సు కూడా నా బలాన్ని లాగేసుకుంటోంది".


"అదేమిటి మీరు మరీ వృద్ధులేం కాదు. మీరు మానసికంగా బాధపడడంతో వృద్ధాప్యం వచ్చినట్లు భావిస్తున్నారు అంతే"!

వెంకట్రామయ్యకు నవ్వు వచ్చింది. "నిన్నకాక మొన్న పుట్టిన పసిగుడ్డు నాకు వేదాంతం చెబుతోంది" అన్నారు.

"నిజమే కదా మీ బిడ్డని నేను పసిగుడ్డునైతే మీరు వృద్ధులెందు కౌతారు"? అంది జయంతి.

"తల్లీ ఏవో ఆలోచనలు ఇప్పుడు అరుణాయ్ కూడా అమెరికా ప్రయాణం అవుతున్నాడు. నీ సంగతి ఏమిటో నాకు ఎంత ఆలోచించినా అంతు పట్టటం లేదు. నేను ఒంటరిగా మిగిలిపోతా నేమోనని చింతగా వుందిరా తల్లీ"!

"నేను ఆ సంగతే మాట్లాడదామని వచ్చాను. నీవు వంటరివాడివి ఎందుకౌతావు నాన్నా మన కుటుంబమంటే మనం నలుగురమే



కాదని నువ్వు నిరూపించావు నాన్నా! గౌరమ్మ గారు వుంది ఆమెకు నువ్వే పెద్ద దిక్కు. చిట్టి వుంది. దానికీ దాని కుటుంబానికీ నువ్వే అండ. పానకాలు. ఎవరున్నా లేకపోయినా పానకాలు నీ కాళ్ళదగ్గరే వుంటాడు. వియ్యంకుడివి అయ్యావు కుర్చీలో కూర్చోమంటే ససేమిరా వినడు. తుండుగుడ్డతో నేలను దులిపి నీ కాళ్ళనానుకుని కూర్చుంటాడు. ఇక విస్సి సంగతి సరేసరి నువ్వు దేవుడి కన్నా ఎక్కువ. నువ్వు పిలిస్తే దేవుడి పూజని కూడా ఆపేసి నీ దగ్గరికి పరిగెత్తుకు వస్తాడు. ఇంక వాళ్ళ పెళ్ళయి పోయింది. సుధేష్ణ అత్తయ్య లీనాపెళ్ళి అయినందుకు ఆ లోకాల నుండి ఎంత సంతోషించి ఉంటుందో. నాన్నా! రమేష్ చంద్ర మామయ్యదీ నీదీ ఒకే ప్రాణం. మీ యిద్దరివీ ఒకే మనస్తత్వాలు. ఎంత నువ్వంటే, మనమంటే ఇష్టంలేకపోతే మనందరం ఒకే ఇంట్లో ఉంటున్న ఉమ్మడి కుటుంబం లాగా వాళ్ళు మనతో కలిసి ఉంటారు?"

వెంకట్రామయ్య కూతురు వంక వింతగా చూశారు. రెండు మూడేళ్ళ నుంచి వహిస్తున్న మౌనవ్రతాన్ని ఒక్కమాటుగా విసర్జించినట్లు వుంది. అందరితో ఉపన్యాసాల లాగ భక్తిని గురించి మాట్లాడుతున్నా తండ్రిని ఇంత ఆప్యాయంగా పల్కరించినదిప్పుడే.

"అవునమ్మా అందరూ వున్నారు. నిజం చెప్పాలంటే ఊళ్ళో పెద్దలూ పిన్నలూ, రైతులు, కూలీలు అందరూ ప్రాణం ఇస్తారు. కానీ నా ప్రాణమైన నువ్వు అరుణ్ దూరమౌతుంటే ఈ ముసలి ప్రాణం తట్టుకోలేక పోతోంది".

"అదుగో మళ్ళీ ముసలి ప్రాణం అంటావు. నువ్వు ఇంకా మధ్య వయస్కుడివే. ఈ ఊరికి మన కుటుంబాలకీ నువ్వు చేయవల్సింది



చాలా వుంది. ముఖ్యంగా ఇప్పుడు నీ చేతి కింద రెండు వైద్యాల యాలు వున్నాయి. ఒకటి రవి సరితలది. రెండోది లీనావిశ్వాలదీ. నువ్వు, మామయ్య, రత్న అత్త, సరిత ఎంతో చెయ్యాల్సివుంది''.

''సరిత చేస్తోనే వుంది కదమ్మా! పేషంట్లకీ డాక్టర్‌కీ మధ్య సరిత ఎంతో బాగా ఉపయోగపడుతోంది. అందరూ సరితనే డాక్టరమ్మ అనుకుంటున్నారు. కలకత్తా డాక్టరమ్మట''!

''అయితే కొన్నాళ్ళకి విశ్వం కూడా డాక్టర్ విశ్వం అవుతాడు. జిల్లెళ్ళమూడి డాక్టర్''!

''విశ్వ వాడి పూల వ్యవసాయాన్ని ఎన్నటికీ మానుకోడు. వాడొక పూలబాలుడు''! ఇలా మాట్లాడుకుంటుండగానే అరుణ్ నిరుపమ వచ్చారు.

''బాబాయ్ గారూ'' అంటూ నిరుపమ వేడి వేడి ఆవుపాలు వెండిగ్లాసులో తెచ్చింది.

''అమ్మా! వెండిగ్లాసులో తెచ్చావా?'' అన్నాడు వెంకట్రామయ్య.

''అవును నాన్నా! కొత్త దంపతులకి వాటిల్లో ఇవ్వమని బయటికి తీయించా! మళ్ళీ జాగ్రత్తగా బీరువాలో పెడతానని చిట్టి చెప్పిందిలే! ఏవి ఉన్నా ఏవి పోయినా ఫరవాలేదు గానీ సుధేష్ణ అత్తయ్య ఒకే రకమైనవి పన్నెండు గ్లాసులు తెచ్చింది. వీటిని మాత్రం జాగ్రత్తగా ఆమె గుర్తుగా దాచండి'' అంది!

* * *

నిరుపమకి తెలుగు బాగానే పట్టుపట్టింది. ఎటొచ్చీ కర్త కర్మ క్రియల దగ్గర అటు విటు ఇటు వటూ అవుతుంటాయి. ''బాబాయి గారు మనం కొలకత్తా వెళ్ళాం....'' అంది. జయంతి విస్తుబోయి చూసింది.

''అవును రా! అరుణాయ్! ఆ అమ్మాయి మన ఊర్లోనే పెళ్ళి చేసుకుంటానని చెప్పేదిగా! ఇప్పుడేమిటి మళ్ళీ కలకత్తా అంటోంది''.

''అవును మామయ్యా! జ్యోతికి ఈ ఊరంటేనే ఇష్టం. మనమంతా ఉన్నాం కదా! పైగా తన ఫ్రెండ్స్ కూడా ఇక్కడే వున్నారని చెపుతుంది. కానీ పెళ్ళికొడుకు తరపువాళ్ళు అక్కడే అంటున్నారు. పెళ్ళికొడుకు తండ్రి హైకోర్టు జడ్జి ఆయన కొలీగ్స్, ఎడ్వకేట్స్ అక్కడయితేనే వస్తారు. జ్యోతి తరపున ఎవ్వరూ లేరు. మొత్తం బాధ్యత అంతా మగపెళ్ళివారిదే''.

''అయితే అన్నగా నీ బాధ్యత నీ కుంటుందిరా అరుణ్'' అన్నారు వెంకట్రామయ్య.

''నిన్నటి నుంచీ మన రత్నత్తయ్య సరిత దీన్ని గురించే చర్చిస్తు న్నారు. రవి కూడా జ్యోతి ఫ్రెండే కదా! సరిత అయితే సరేసరి. ఇక నిరుపమ కూడా ముందే బట్టలు సర్దేశింది. జ్యోతి మరీ మరీ విన్న పాలు చేసిందేమిటంటే నువ్వు రమేష్ చంద్ర మామయ్య కూడా తప్పనిసరిగా వివాహానికి రావాలిట. మీరు ఆశీర్వదిస్తే ఆ శివకేశవులు ఆశీర్వదించినట్లేనట! ఎలా తీసుకొస్తావో అన్నయ్యా; వాళ్ళని తప్ప కుండా తీసుకురా, ఇది నా కన్నీటి విన్నపం అంటూ జ్యోతి ఎన్నోసార్లు రాసి అండర్లైన్ చేసింది''.

''నేను రావాలంటే ఆలోచించాల్సిన విషయమే. రమేష్ చంద్రనడి గావా''!

''ఆలోచిస్తానన్నాడు''.

''లీనా విశ్వంని రామను'' అంది నిరుపమ.

* * *

జయంతికి కలకత్తా అనగానే ఎన్నెన్నో దివ్యరూపాలు తెరలు తెరలుగా వచ్చిపోతున్నాయి. ''నేను వస్తా'' అంది. అందరూ ఆశ్చ ర్యంతో గడ్డకట్టుకుపోయారు. కాళీఘాట్ కాళీమాయి. దక్షిణేశ్వర్ రామకృష్ణ పరమహంస శారదామాత పంచవటి మాస్టర్ మహాశ





యుడు. వివేకానందుడు. ఒక పిల్లవాణ్ణి ప్రసాదించమంటే పిశాచాన్ని ప్రసాదించావేమి మహాదేవా! వివేకానందుని తల్లి భువనేశ్వరీ మాత బాధ! అన్నీ కళ్ళముందు గిర గిరా తిరిగాయి. గదాయ్... గదాయ్ అంటూ రామకృష్ణుల తల్లి పిలుపు చెవులో ఎవరో చెప్పినట్లు విన్పించింది. ఇక ఒక యోగి ఆత్మకథ అడుగడుగునా అద్భుతాల పుట్ట! జయంతి నిలువెల్లా వణికింది. మరింక అక్కడ కూర్చోలేక పూజగదిలో అమ్మ పాదాల చెంత వాలిపోయింది.

"అమ్మా... అమ్మా.. నువ్వు అణువణువూ వున్నా కొన్ని ప్రత్యేక స్థానాలలో కొన్ని ప్రత్యేక ఘడియలలో నీ ఉనికి మరింత ప్రకటీకృత మౌతుంది. భావావేశంతో జయంతి వెక్కి వెక్కి ఏడ్చింది. జననీ విశ్వజననీ అంటూ! లక్ష్మీమాత శారదామాత కన్నా కాళీదేవి మరింత తామస మూర్తియై అరుణ సరోజాలతో నిండిన రక్త కాసారం లాగ భీభత్సమైన కరుణామూర్తి! దుష్ట శిక్షణకు చండియై చాముండియై పాపులను ఖండఖండాలుగా ఛేదించడానికి అమ్మ కూడా కర్కశు రాలు కాక తప్పదు. జయదుర్గే జయదుర్గే జయకాళీ కాత్యాయనీ..." అనుకుంటూ అలా ఎంతసేపు ఉండి పోయిందో! సరిత వచ్చి దీప ధూపాలు ఇచ్చి, మల్లెపూల మాలలు అమ్మ మెడలో వేసింది. గుప్పు మన్న పరిమళంతో మళ్ళీ ఈలోకానికి వచ్చి పడింది జయంతి. సరిత మెల్లగా జయంతిని పట్టుకుని కూర్చోబెట్టింది.

"ఒదినా! నువ్వు కూడా కలకత్తా వస్తానన్నావుటగా"

జయంతి నవ్వింది. "అన్నాను! అనుకున్నాను. కానీ కలకత్తా పురమహాత్ములు యోగులు ఇప్పటి వరకు ఇక్కడే వుండి వెళ్ళారు. గంగామాయి కూడా నాపై కరుణ రసాన్ని చిందించింది చూడు" అంటూ సరిత చెయ్యి పట్టుకుని తన తలమీద పెట్టుకుంది. జయంతి తల చల్లగా వుంది. అప్పుడే తలస్నానం చేసినట్లు!

"వదినా ఇదేమిటి?"

జయంతి నవ్వింది. "సరూ! శారదామాయి ఒక దొంగను తండ్రిగా భావించింది. ఆమె పుత్రికా ప్రేమను చూసి పొంగిపోయిన ఆ దొంగ నిజంగా ఆమె తండ్రి తనే అన్నట్లుగా ఆమెను లాలించి ఆదరించాడు. భావమే భగవంతుడు. సంపూర్ణమైన స్వచ్ఛమైన నిర్వ్యాజమైన నిష్కల్మషమైన భావమే ఆకృతిగా మారుతుంది. అనుభవంగా మారు తుంది. అనురాగంగా మారుతుంది. భక్తిగా మారుతుంది. పరమా త్మతో సంయోగంగా మారుతుంది".

సరిత వింటోంది కాని గ్రహించ లేకపోతోంది. నిరుపమకు కూడా ఏమీ అర్థం కాలేదు కానీ మధురమైన కంఠంతో మీరా భజన్ పాడింది.

నిరుపమది అద్భుతమైన గాత్రం. పాటతో పాటు శ్రోతల్ని కూడా మధురకో, బృందావనానికో లాక్కుపోతుంది. ఈరోజు జయంతి చాలా సార్లు అడిగి పాడించుకున్న...





కాలిపోతున్నాను. నా మీద ఇసుమంతైనా దయ తలచి ఏమైనా చల్లని విలేపనం అలది ఈ మంటలను చల్లార్చవా శిఖిపింఛమౌళీ... కృష్ణా బృందావన విహారీ! అని వేడుకుంటోంది" అని 'బాగా చెప్పానా' అన్నట్లు నిరుపమ వంక చూసింది సరిత!

నిరుపమ కళ్ళతోనే 'చాలా బాగా చెప్పావు నాకు కూడా అర్థం అయ్యింది' అన్నట్లుగా నవ్వింది.

"నువ్వు రోజూ పాడుతుంటే చాలా బాగుంది నిరుపమా. నేను, జ్యోతి ఈ పాటకి అర్థం ఏమిటో తెలియక తెగ రిసెర్చ్ చేసి జుట్టు పీక్కునే వాళ్ళం. దీని అర్థం ఏమిటో తెలుసుకోవాలని ఒకసారి హరేకృష్ణ మిషన్ వాళ్ళు ప్రింట్ చేసిన 'మీరా భజన్ అంతరార్థం' అనే పుస్తకం చదివాము. అంతే పండితులం అయిపోయాము" అంది సరిత.

"ఏమైతేనేం అర్థం తెలిశాక పాటకు మరింత మాధుర్యం వచ్చింది" అంటూ రత్న సంతోషించింది.


నిరుపమ "అవును" అంటూ తలవూపి హారతి పాడింది. అందరూ హారతిని తీసుకుని ప్రసాదాన్ని కళ్ళ కద్దుకుని స్వీకరించారు.

*మిగతా వచ్చే మాసం*

**"ఏరీ మైతో ప్రేమ్ దివానీ**
**మేరోదర్ద్ నా జానీకో**
**ధాయల్ కీ గతి ధాయల్ జాణే**
**జో కోయి ధాయిళ్ హెూ**
**జాహరీ కీ గతి జాహర్ జాగే**
**కీ దిన్ జాహర్ హెూయి**

సరితకి కూడా కనుల వెంట నీరుకారాయి. అప్పుడే అక్కడికి రత్న కూడా వచ్చి నిరుపమ పాటలో లీనమైపోయి... "పాట చాలా బాగుంది. అర్థం కూడా తెలిస్తే బాగుండును" అంది.

"మీరాబాయి ఒక రాణి అయి వుండి కూడా కృష్ణుణ్ణి మధుర భక్తితో సేవించేది. కృష్ణు నికై విరహంతో శోకించేది. నిత్యం అతని రాకకై ఆక్రోంచించేది. ఇల్లు వదిలి దిక్కు తెలియక ఎక్కడెక్కడో సంచరించేది. కృష్ణ ప్రేమతో నిలు వెల్లా తడిసి ముద్దయి వ్యాధుల పాలు కూడా అయ్యేది. ఈ పాటలో కృష్ణుణ్ణి... "ప్రభూ నీ మీద ప్రేమతో నేను పిచ్చిదాన్ని అయిపో యాను. నా హృదయం, మనస్సు నీ కొరకు ఎంత ఆక్రోశిస్తోందో.. ఎంత ఎదురు చూస్తోందో ఎవరికి తెలుసు! భర్తకోసం చితిమంటల్లోకి దూకిన భార్యకే అగ్నిమంటల బాధలు తెలుస్తాయి. నేను కూడా నీ విరహమనే మంటల్లో



## DFI BHAVYA (OLDGE HOME) – EVENTS AND DONATIONS JANUARY 2024

| No. | DATE | Donor's name | Amount(Rs) | OCCASION |
|---|---|---|---|---|
| 1. | 25.01.2024 | శ్రీ జి. భాస్కర్ | 5,000 | రాజా గారి 12వ రోజు సందర్భంగా ఒకరోజు భోజనము ఏర్పాటు చేశారు |
| 2. | 26.01.2024 | శ్రీమతి పి. విజయలక్ష్మి | 3,000 | భవ్యలో వుంటున్న పి. వెంకటేశ్వర రావు గారి పుట్టిన రోజు సందర్భంగా మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేశారు. |
| 3. | 31.01.2024 | శ్రీ టి. పవన్ కుమార్ | 3,000 | మార్చి 31న పుట్టిన రోజు ఉన్న కారణంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. |




# అమృత పాశుపతము

పాప పుణ్యాలు కలగలుపుకుని పుట్టిన ప్రతి జీవికీ కష్టసుఖాలు అనుభవించక తప్పదు. కొందరు పుణ్యాత్ములకి కష్టాలంటే ఏమిటో తెలియకుండానే బండి సాగిపోతుంది. కొందరు కర్మజీవులకు ఏ పనీ కలిసి రాదు. మంచికి పోతే చెడు ఎదురొస్తుంది. ఆట్టే మాట్లాడితే తాడే పామై కరుస్తుంది. పంటలు పండవు. ఆదాయం తక్కువ ఖర్చు ఎక్కువ. ఆర్థిక భారాలు ఆరోగ్యసమస్యలు. గ్రహాలు బాగా వున్నా వాటి స్థానాలు బాగుండవు. వాటి చూపు వక్రంగా వుంటుంది. తాత్కాలిక మిత్రులు తాత్కాలిక శత్రువులై ఒకే ఇంట్లో బంధింప బడ్డ మార్జాలాల్లాగ గ్రహాలు కొట్టుకుంటుంటే పాపం ఆ జీవి తట్టు కోలేక సతమతమై పోతాడు.

పండితుల దగ్గరకు వెడితే నవగ్రహారాధన చెప్తారు. లేదా రుద్రాభిషేకాలు చెప్తారు. ముందు ఈశ్వరుణ్ణి తృప్తి పరిస్తే ఆయన శాంతించి అన్ని గ్రహాలనూ అణకువగా వుండమని శాసిస్తాడు. అనుగ్ర హిస్తాడు. గ్రహాలు అనుగ్రహించాలంటే విగ్రహారాధనతో పాటు నవగ్ర హారాధన తప్పనిసరి. సమస్యలు ఇంకొంచం ఎక్కువగా వుంటే ఏక వార రుద్రాభిషేకం అంటే నమక చమకాలతో ఒకసారి శివుణ్ణి, శివ లింగాన్ని అభిషేకించడం.

**సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వైనమోనమః**

**భవే భవేనాతి భవే భవస్వమాం**

ఐశ్వర్యాన్ని ఇచ్చేవాడు శివుడు. జ్ఞానమిచ్చేవాడు శివుడు. ఆరోగ్య ప్రదాత శివుడు. సాక్షాత్ ఆనందమూర్తియైన శివుని ఆరాధిస్తే మన కాయన ఆనందాన్ని ప్రసాదిస్తాడు. శక్తితో కూడిన వాడు కాబట్టి శక్తి నిస్తాడు. చంద్రవంకతో వున్నవాడు కాబట్టి మనశ్శాంతినిస్తాడు. గంగా ధరుడు కాబట్టి భూములను సస్యశ్యామలం చేస్తాడు. ఇందుకు సాయంగా వారి కుటుంబ వాహనాలు నంది, ఎలుక, నెమలి కూడా సాయపడతాయి. లింగార్చన, సహస్రలింగార్చన, రుద్రం, శతరుద్రం, సహస్ర రుద్రం అని అనేక విధాలుగా అభిషేక విధాలు వున్నాయి. ఒకరికి మరీ ప్రమాద పరిస్థితి ఏర్పడితే అమృత పాశుపతమనే అభిషేకాన్ని చేస్తారు. కుజ దోషాలు ఉంటే సుబ్రహ్మణ్య పాశుపతం అనే అభిషేకం చేస్తారు.

అమృత పాశుపతమంటే మృత్యుంజయ మంత్రాన్ని నమక చమ కములతో సంపుటీకరించి అభిషేకం చెయ్యడం. అలాగే అనేక మంత్రాల్ని రుద్రగాయత్రిని సంపుటీకరించి అభిషేకం చెయ్యడం వల్ల ఫలం త్వరగా లభిస్తుంది అనే భావనను దైవజ్ఞులైన పండితులు ఆదేశిస్తూ వుంటారు. శ్రమ శ్రద్ధ భక్తి ఖర్చు కూడా ఎక్కువ కావల్సి వుంటుంది. అన్నిటిని మించి నమ్మకం! మొదటి మృత్యుంజయుడు మార్కండేయుడు...

పూర్వం మృకుండుడు అనే మహర్షి సంతానం కోసం మహేశ్వ రుణ్ణి గురించి తపస్సు చేశాడు. శివుడు ప్రత్యక్షమై.. "మృకుండా మంచి ధర్మాచరణ పరుడైన కుమారుడు అల్పాయుష్కుడు కావాలా అధర్మవర్తనుడైన దీర్ఘాయుష్మంతుడైన కుమారుడు కావాలా" అని అడుగుతాడు. అల్పాయుష్కుడై నాసరే ధర్మవర్తనుడైన కుమారుడే కావాలని కోరుతాడు. సరే అయితే పదహారు సంవత్సరాల ఆయ స్సుతో పుత్రుడు పుడతాడు అని శివుడు అదృశ్యుడౌతాడు. యువకు డైన మార్కండేయునికి తన జీవితము ముగింయ బోతుందని తెలిసి





ఒంటరిగా వనాలకు వెళ్ళి ఒక శివలింగాన్ని తెచ్చుకుని నిరంతరం శివధ్యానం చేయసాగాడు అతని ప్రాణాలు కొనిపోవటం యమభటులకు సాధ్యపడలేదు. స్వయంగా యముడు వచ్చి యమపాశాన్ని మార్కండేయుని మెడకు వేసి లాగసాగాడు. మార్కండేయుడు తన ఆత్మను శివలింగంతో ఆలింగనం చేసుకున్నాడు. శివుడు తన కరుణతో మార్కండేయుని బంధించాడు. శివబంధనం నుండి మార్కండేయుని ప్రాణాన్ని తస్కరించడం యముని వల్ల కాలేదు. మార్కండేయుని చిరాయువుగా శివుడు దీవించాడు. కాబట్టి మార్కండేయుని తలుచుకున్నా అకాల మరణాలు తప్పుతాయి అని ప్రతీతి. తరువాత ఆదిశంకరులకు కూడా ఆయన యొక్క భక్తి జ్ఞాన వైరాగ్యాలను మెచ్చి లోక కల్యాణ కారకంగా చేసిన కృషికి ఫలితంగా మరొక పదహారు సంవత్సరాల వయస్సును పరమేశ్వరుడు ప్రసాదించాడు. ఈనాటికి చిన్న పిల్లలకి స్నానం చేయించాక శ్రీరామరక్ష బ్రహ్మంతాయుష్షు మార్కండేయునంత ఆయుస్సు అంటూ తలచుట్టూ ముమ్మారు నీళ్ళు తిప్పడం ఆచారం.

**ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనమ్ ।**
**ఉర్వారుక మివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మాంమృతాత్ ॥**

ఈ మంత్రం పరమ పవిత్రమైనది. మహాశక్తివంతమైనది. విన్నా చదివినా కూడా చాలామంచిది. అన్ని కష్టనష్టాలు అకాల మృత్యువు దూరమౌతాయని ప్రతీతి! స్వయంగా మార్కండేయుడు ఈ మంత్రం జపించి శివుణ్ణి ప్రసన్నం చేసుకుని మృత్యుంజయుడైనాడు. "నీ మూడు నేత్రాలతో సర్వజగత్తును పరిపాలన చేస్తున్నావు. దోసకాయ ముదిరి పండుగా మారి తన తల్లి పాదునుండి ఎలా విడిపోతుందో అలాగే మృత్యువనే కోరల నుండి, బంధాలనుండి అలవోకగా మోక్షస్థానానికి నన్ను చేర్చు శివా అని అర్థం.

**వామదేవాయ నమోజ్యేష్ఠాయ నమఃశ్రేష్ఠాయ**
**నమోరుద్రాయ నమఃకాలాయ నమః కల వికరోణాయ**

మృత్యువు లేకుండా వుండడమంటే జీవి శాశ్వతంగా జీవించి వుండాలని అర్థం కాదు. కాలం కాల ధర్మాన్ని పాటిస్తుంది. ఆ కాలం కూడా శివుడే కాళుడు ఈశ్వరి కాళి. భయంకరమైన బాధలతో మృత్యువు కబళించకుండా కాలమాత తల్లిలాగ చేతులు చాపి తన ఒళ్ళోకి జీవుని ఆహ్వానించడమే మృత్యుంజయము. బ్రతికి నన్నాళ్ళు సత్కార్యాలు చేస్తూ పరహింస చెయ్యకుండా ఇతరులను మోసగించకుండా పరద్రవ్యాన్ని అపహరించకుండా పరులను సూటిపోటి మాటలతో విమర్శించి మనసును కష్టపెట్టకుండా కాలం గడిపితే ఈశ్వరుడికి ఈ జీవిపై ఎంతో ప్రేమ, జాలి, దయ కలిగి తన కృత్తివాసానికి ఎంత గౌరవంగా అభిమానంగా ఆహ్వానిస్తాడో ఈ మృత్యుంజయ స్తోత్రం తెలియచేస్తుంది.

ఇంతకు విరుద్ధమైన ప్రవర్తన వుంటే విరుద్ధమైన ఆహ్వానమే ఉంటుంది. అభిషేకాలూ, హోమాలు డబ్బు దండగ బేరాలు అనుకుంటారు. కానీ కాదు. అవి మానవుని మనస్సులో తాత్కాలికంగానైనా సద్భావాలు పుట్టేందుకు అవకాశం కలిగిస్తాయి.

రుద్రుడు కానివారు రుద్రుణ్ణి అర్చించరాదు అంటారు. అందుచేత నఖశిఖ పర్యంతం రుద్రుణ్ణి వేదమంత్రాలతో తనలోకి ఆవహింపచేసుకుంటాడు భక్తుడు. శిరసేనమః లలాటాయ నమః భృవేర్మధ్యాయ నమః అంటూ అష్టాంగాలను భూమికి ఆన్చి సాష్టాంగ నమస్కారం చేస్తాడు ఆ భక్తుడు. శరీరం మనస్సు హృదయం సమస్తం





శివమయం కావాలని శివసంకల్పమస్తు "తన్మే మనస్శివ సంకల్ప మస్తు" అనుకుని  తనను తను జాగృతం చేసుకుంటాడు. అప్పుడు అభిషేకం చేయడానికి అర్హత వస్తుంది. అహం బ్రహ్మాస్మి అన్నట్లు తనను తనే అర్చించుకుంటాడు. శివుడు మూర్తీభవించిన మట్టి మనిషి. విభూతి సుందరుడు. తనకు కావలసినవి పచ్చని ఆకులు. తేట నీరు. తియ్యని తేనె, నారికేళ జలం గో క్షీరం మరేమైనా ఫల రసాలు.

**యశ్శివోనామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా ।**
**తయో సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్ ॥**

పూజకు ముందు ఆచమనం చేస్తే గళం శుభ్రమౌతుంది. శివా అనే అమ్మ రూపాన్ని నామాన్ని తలచుకుంటే అన్ని అమంగళాలు అడ్డంకులు తొలిగి అంతా జయప్రదంగా జరుగుతుంది. జయమంగళకరమైన అమ్మ తలపుతో అన్నీ మంచిగానే జరుగుతాయి అనే విశ్వాసం ఉంటే మంచిది. ప్రాణాయామం చేయడం వల్ల ఊపిరిలో వచ్చే అడ్డంకులు తొలగుతాయి. దీపారాధన వల్ల అగ్నిదేవుడు మన ఆహ్వానాన్ని అందుకొని వచ్చి కూర్చున్న ముఖ్య అతిథి. పుష్పాలు సుందరంగా వుండి కనులకింపుగొలిపి దైవ సాన్నిధ్యానికి మనలను కొనిపోతాయి! ధూపం వాతావరణాన్ని సుగంధ భరితంగా వుంచి మన పూర్వ జన్మ దుర్వాసనలను పోగొడతాయి! నైవేద్యం వల్ల షడ్రసోపేతమైన రుచికరమైన ప్రసాదం ఈ జగత్ కుక్షిని సంతృప్తి పరుస్తుంది!

**నమో బల వికరణాయ నమో బలాయ నమో బల ప్రమథనాయ**
**నమస్సర్వ భూతదమనాయ నమోమనోన్మయాయ నమః**

వేదవేత్తలు ఉపనిషత్తులు జదువుతూ శివస్తోత్రం చేస్తూ పుట్ట మట్టితో మూడు వందల అరవై అయిదు లింగాలు చేసి; ఈ చిన్ని శివలింగాలనన్నిటినీ ఒక పెద్ద శివలింగంగా అమరుస్తారు. ఈ లింగాన్ని పార్థివ మహాలింగ పరమ శివస్వామిగా సర్వోపచారాలు చేస్తారు. ఈ లింగంలోనే అమ్మవారు త్రిపురసుందరీ దేవిని ఆవాహన చేస్తారు. ఇప్పుడు స్వామి అర్ధనారీశ్వరుడు. మహా త్రిపుర సుందరీ సమేత శ్రీమహా లింగ పార్థివ పరమశివ దేవతను ప్రతిష్టించి చుట్టూత బంధుమిత్ర పరివారాన్ని సర్వ సేవకులను, సైనికులను ఏర్పాటు చేస్తారు. సాక్షాత్తు కైలాసం వెళ్ళి శివుని దర్శించుకోవాలంటే ఇంత మందిని మెప్పించి ముందుకు వెళ్ళాల్సిందే. ఇందుకు పదహారు ఆవరణలను పూజించుకుని ఒక్కొక్క ఆవరణం దాటాలి. షోడశావరణ పూజాం కరిష్యే - ఆవరణ పూజకు స్వామి అనుజ్ఞను వేడుకోవాలి. ప్రధమావరణం బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపమైన గురు ఆవరణం. 2) ఇంద్రాది అష్టదిక్పాలురు, ఎనిమిది మందినీ ఒక్కక్కరినీ పూజిస్తూ ముందుకు వెళ్ళాలి. 3) త్రిసూలం. 4) తాండవేశ్వర. 5) గణపతి, వీరభద్ర, నందికేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర, దుర్గ, మహాకాళి మొదలైన దేవతలు. 6) శివుని అష్టమూర్తులు 7) ఏకాదశ రుద్రులు 8. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష-ఈశాన 9) ప్రజాపతులు 10) సప్తఋషులు 11) షట్తారకలు 12) దక్షిణామూర్తి 13) అంతశ్చండీశ్వర. 14) గౌరి. 15) మహాత్రిపుర సుందరీ 16. పరమశివ. ఇలా పదహారు ఆవరణలు ఏర్పాటు చేసి పదహారు ఆవరణలను పుణ్య ద్రవ్యాలతో అభిషేకిస్తారు. ఈ ఆవరణ పూజ ఎంతో విజ్ఞానాత్మకంగా ఉంటుంది. సులువుగా చేయడం కష్టం. ఒకసారి మృత్యుంజయ మంత్రం తరువాత ఒక నమకం ఒక చమకం ఇలాగ నమక చమకాలు పూర్తి అయ్యేవరకు త్ర్యంబకం మంత్రం పఠిస్తారు.

**అఘోరేభ్యో థ ఘోరేభ్యో ఘోర ఘోరేభ్యః**
**సర్వేభ్య స్సర్వ సర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూనేభ్యః**

ఇలా ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుంది. దీనిని పార్థివ లింగాభిషేకం అంటారు. లేదా శిల్పలింగం గాని రజిత లింగం గాని స్ఫటిక లింగం గాని ఉంటే ఆ లింగానికి పూజ చేస్తారు. ఇదే అమృత పాశుపతం! అమృత ఫలభరితం. ఏ పూజకైనా ముందు గణనాధుని పూజించడం విధిగా చెయ్యవలసిందే.

**పూర్వం పాతు పశుపతిః (తూర్పు)**
**దక్షిణే పాతు శంకరం (దక్షిణం)**
**పశ్చిమే పాతు మేశర్వో (పడమర)**
**నీలకంఠం తధోత్తరే (ఉత్తరం)**

ఈశాన్యం శర్వుడు ఆగ్నేయం పార్వతీపది నైరుతి రుద్రుడు వాయువ్యం నీలలోహితుడు. ఊర్ధ్వం త్రిలోచనడు క్రింద మహేశ్వరుడు. ఇలాగ దశదిశలా రక్షించమని ప్రార్థన. ఇలాగే అనేక సమస్యలకు అనేక మంత్రాలను నమక చమకాలతో సంపుటీకరించి అభిషేకాలు చేస్తారు. ఆర్థిక సమస్యలకు కుబేర పాశుపతం, కన్యల సమస్యలకు కన్యాపాశుపతం, శ్రీసూక్తంలో ఒక శ్లోకాన్ని సంపుటీకరించి పశుపతిని అభిషేకించడమే పాశుపతం.

**అపరాజిత, 89783 09285**

# గజేంద్రమోక్షము(పద్య వివరణ)

శ్రీమతి వై. అన్నపూర్ణ, 88972 30481



గత సంచిక తరువాయి

శా:: ఏ రూపమున దీని గెల్ తు, నిట మీదే వేల్పు జింతింతు , నె
వ్వారిం, జీ రుదు, నేవ్వరడ్డ మీక, నివ్వారిప్రచారో త్తమున్జి
వారింపందగు వార లేవ్వ రఖిల వ్యాపార పారాయనుల్
లేరే మ్రొక్కెద దిక్కుమాలిన మొ రాలింపం బ్రపున్యాత్మకల్.

భావము: అయ్యో! దీనిని ఏ విధముగా నేను గెల్చెదను? ఇక ఏ దేవుని పిల్చేదను,ఈ ఆపదలో నాకు అడ్డు పడేవారే లేరా? ఈ జల చర శ్రేష్ఠ నేదుర్కొనే వారు ఎవ్వరూ? నావంటి దిక్కుమాలిన వారి మొర ఆలకించు పుణ్యాత్ములు లేరా? ఎవ్వరైనా ఉన్నచో వారికి మ్రొక్కేదను.అని గజేంద్రుడు తలపోసెను.

శా:: నానానేక పయోధముల్ వనములోనన్ పెద్దకాలంబు స
న్మానిం పన్ దశ లక్ష కోటి కరణీ నాథుండ నై ఉండి మ
దానాంభ పరిపుష్ట చందన లతాంతా ఛాయ లందుండలే
కీ నిరాశ నితీల వచ్చితి భయం బె ట్లో కదే, ఈశ్వరా.

భావము: అనేకాకములు ఐన కుంజర యూధములు, వనములో, నన్ను చిరకాలము నుండి, ప్రభువుగా మన్నించు చుండ, అసంఖ్యాక ములైన. ఆడు ఏనుగులకు నేను నాదుడను ఐయుండ, అరణ్యము నందు దట్టముగా నున్న చందనాది వృక్షముల చల్లని నీడ యందు యుండ లేక జలక్రీడ కాంక్షతో ఈ మడుగులోనికి ఎందుకు వచ్చితినో, ఈ భయ నివారణ ఎట్లు తీరునో కదా ఈశ్వరా ?అని ఆ గజ రాజు వాపోవుచుండెను.

ఉ:: ఎవ్వని చే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై
ఎవ్వనియందు డిందు బరమేశ్వరు డెవ్వడు మూల కారణం
బెవ్వ దనాది మధ్య లయు డెవ్వడు సర్వము దానైన వాడు
ఎవ్వడు వాని నాత్మ భువు నీశ్వరునే శరణంబు వేడదన్.

భావము: ఈ విశ్వం మెవ్వని వలన ఉద్భవించునో,ఎవ్వని యందు లీనమై ఉండునో,ఎవ్వని యందు లఇంచునో, పరమేశ్వరుడు ఎవ్వడో, ఆది, మధ్య, అంతము లేని వాడెవ్వడో, అట్టి ఆత్మ భవుడైన ఈశ్వరునే శరణు వేడెదను.

క: ఒకపరి జగములు వెలినిడి
ఒక పరి లోపలికి గొనుచు నుభయము దానే ఐ
సకలార్థ సాక్షియగు న య్యకలంకుని
నాత్మ భూవు నే దలంతున్ .

భావము: వెలుపల, లోపలతానే ఐ ఉంటు, నిర్మలడైన ఆ ఆత్మ మూలునినే నాశక్తితో ప్రార్థింతును.

క: లోకములు, లోకేశులు,
లోకస్థులు, దేగినతుది నలోకంబగు పెన్
జీకటి కవ్వల నెవ్వన్
డేకాకృతి వెలుగు నతని నే సే వింతున్.

భావము: ఈ లోకము, లోకులు,కూడా అంతమైన పిమ్మట, పెంజీకటి, కవ్వల నెవ్వడు, పరంజ్యోతి రూపములో నుండునో వానిని నే సేవింతును

క: కడందురు దీ నులయడ,
గల దందురు పరమయోగి గణముల పాలం
గడందురు రన్ని దిశలను
గలడు గండెడు వాడు కలడో లేడో.

భావము: మకరి కాటు భాద యెక్కువ ఐ పోగ ఆ గజెంద్రుడు ఈ విధముగా తలపోయు చుండెను. దేవునికి నా మొర వినబడలేదా,? దీనుల యెడ దయ కలిగి ఉందునని అందురు కదా భగవంతుడు, ఉన్నాడు ఉన్నాడు అని అందరూ చెప్పే ఆ భగవంతుడు నిజముగా ఉన్నాడో, లేడో .

*మిగతా వచ్చే మాసం*


## DHANWANTARI VANI TARIFF

| S.NO. | POSITION | RS. |
|---|---|---|
| 1. | Title Back Cover Page Colour (Full) | 15,000 |
| 2. | Title Front Page Colour (Full) | 13,000 |
| 3. | Title Back Inner Page Colour (Full) | 12,000 |
| 4. | Centre Spread in Colour (2 Pages) | 30,000 |
| 5. | Inner Page Colour (Full Page) | 10,000 |
| 6. | Inner Half Page in Color | 5,000 |
| 7. | Idrnner Quarter Page in Color | 2,500 |
| 8. | Inner Full Page in B/W | 8,000 |
| 9. | Inner Half Page in B/W | 4,500 |
| 10. | Inner Quarter Page in B/W | 2,200 |
| 11. | Inner 8x6 cm Classified | 1,200 |

**బాపు "త్యాగయ్య" గొంతులో తారాడు నాదాలు - 07 వ భాగం**

(బాపుగారి త్యాగయ్య చిత్రంలో పలికించిన త్యాగరాజు కీర్తనలన్నింటిని తాత్పర్య విశేషాలతో వివరించాలని ఒక ప్రయత్నం)

**శ్రీరామ పాదమా నీ కృప జాలునే**
**శ్రీరామ పాదమా నీ కృప జాలునే చిత్తానికి రావే ॥శ్రీ॥**
**వారిజభవ సనక సనందన వాసవ నారదాదులెల్లఁబూజించే ॥శ్రీ॥**
**దారిని శిలయై తాపము తాళక**
**వారము కన్నీరును రాల్చఁగ**
**శూర అహల్యను జూచి బ్రోచి**
**తారీతి ధన్యు సేయవే త్యాగరాజ గేయమా ॥శ్రీ॥**

**తాత్పర్యము: భక్త రక్షణయందు శౌర్యము చూపు శ్రీరాముని పాదమా! నీదయ చాలును. నా మనస్సులో ఎప్పుడూ కొలువు తీరు. బ్రహ్మ సనక సనందనాదులు, ఇంద్రుడు, నారదుడు మొదలయిన వారందరూ పూజించే శ్రీరాముని పాదమా! నీ దయ చాలును. గౌతముని శాపమున శిలాకృతియై మాటిమాటికీ దుఃఖించుచున్న అహల్యను కాపాడినట్లే, త్యాగరాజును కూడ ధన్యునిగా చేయుము.**

**విశేషము - అహల్య:** 1) గౌతముని భార్య పేరు అహల్య. అహః అస్యాం లీయతే దినము దీనిలో లీనమగును. (రాత్రి) అని అహల్యా పదమునకు (న హలాయ యోగ్యమ్) దున్నుటకు యోగ్యము కానిది. బంజరు భూమి అని అహల్య పదమునకు ఇంకొక అర్థం. గౌతముని శాపంతో అహల్య శిలగా మారిందని వాల్మీకి రామాయణంలో లేదు. పాషాణముగా ఉండెనని స్ఫురించుచున్నదని దానికి పద్మపురాణ వాక్యము ఆధారమని గోవిందరాజీయ వ్యాఖ్యానంలో ఉన్నది.

2) అహల్య కథ ప్రతీకాత్మకము. 'సాధారణంగా పగలు కనిపించే కిరణాలు రాత్రిలో లీనమవుతాయి. ఇంద్రుడు అంటే సూర్యుడు అని ఒక అర్థం. సూర్యోదయంలో రాత్రి లీనమవుతుంది. ఇంద్రునిలో (సూర్యునిలో) అహల్య (రాత్రి) కలిసింది. అంటేకాని అహల్యాజారుడు ఇంద్రుడు కాడు. అహల్య, తార, ద్రౌపది, సీత, మండోదరి. పంచ కన్యలని ప్రసిద్ధి.

3) శూరు లహల్యను జూచి బ్రోచి రారీతి అని మరొక పాఠాంతరం

## ధర్మ సందేహం - 22

ప్రశ్న: శివ ప్రదక్షిణం విశేషంగ ఉండునంటారు. ధ్వజం చండీశ్వరుడు సోమసూత్రాల మధ్య వెనుకకు ముందుకూ నడుస్తూ అంటే సోమ సూత్రం దాటకుండా చేయాలనే శ్లోకం చూశాను కాని గుర్తులో లేదండి. వీలుంటే తెలుప ప్రార్థన.

**జవాబు:** శ్రీ శివ ప్రదక్షిణ విధానము: మీరు శివాలయంకి వెళ్ళినపుడు అన్ని ఆలయాలకి చేసిన విధంగానే ప్రదక్షిణ చేస్తున్నారా? ఇకపై అలా చేయకండి.

శివుడికి ప్రదక్షిణ చేయటం అంటే ప్రణవం చేయటం లాంటిది. అత్యంత విశిష్టమయినది. శివ మహా పురాణంలో శివుడికి అభిషేకం చేసి, మహా నివేదన చేసి, హారతి ఇచ్చిన తరువాత అపరాధాన్ని క్షమించమని ప్రదక్షిణ చేయాలి. 108 సార్లు ప్రదక్షిణ చేస్తే శివుడు సంతుష్టుడు అవుతాడు. సకల పాపాల్ని తుడిచేయగల ఫలితం

# ఫలితవాణి

నిర్వహణ: **ఆచార్య తాడేపల్లి పతంజలి, 77805 41502**


ప్రదక్షిణ ఇస్తుంది. ప్రణవం చేయటం వలన, ఓంకారం చేయటం వలన ఎలాంటి పుణ్యం వస్తుందో అలాంటి పుణ్యం కేవలం శివుడికి ప్రదక్షిణ చేయడం వలన వస్తుంది. శివుడికి ప్రదక్షిణ చేయటం వలన షోడశోపచార పూజ చేసిన పుణ్యం వస్తుంది. సకల పూజ చేయలేని వారు శివుడికి ప్రదక్షిణ చేయడం వలన అనంతమయిన పుణ్యం వస్తుంది. అలాగే చాలామంది దేవాలయంలో తెలియక చేసే పొరపాటు గర్భగుడి వెనుక భాగాన్ని తాకి నమస్కారం చేస్తారు. అలా చేయకూడదు. గర్భగుడి వెనుక భాగంలో రాక్షసులు వుంటారు. వారిని నిద్ర లేపినట్లు అవుతుంది తాకితే. మరో విషయం ఏమిటంటే, విగ్రహానికి ఎదురుగా నిలబడి ఏ దేవుడు లేదా దేవత దర్శనం చేసుకోకూడదు. ఎందుకంటే విగ్రహం నుంచి వెలువడే శక్తి తరంగాలు నేరుగా మనమీద పడతాయి. వాటి శక్తి మనం భరించలేం కనుక ప్రక్కన నిలబడి దర్శనం చేసుకోవాలని పెద్దలు చెప్తారు.

ప్రాణ కళారూప ధరుడు పశుపతి. ఆయన "నీలలోహితుడు" అని తాంత్రికం చెబుతోంది. అంటే, ప్రాణరూపమైన పాశంతో జీవుల్ని కట్టివేస్తున్న వాడు. పశుపతి పంచముఖుడు. నాలుగు ముఖాలు నాలుగు దిక్కుల్లో ఉంటాయి. అయిదోది ఆ నాలుగింటి పైనా వుంటుంది. తూర్పు ముఖం తత్పురుషం. పశ్చిమ ముఖం సద్యోజాతం. ఉత్తర ముఖం వామదేవం. దక్షిణంలో ఉండేది అఘోరం. పైన కనిపించేది ఈశానం. శ్రీ దక్షిణామూర్తి విజ్ఞానమయ రూపుడు. కళారూపమైన వాక్కుకు ఆ భూతేశుడే ఆధారప్రాయుడు.

ప్రశ్న : శివాలయంలో గృహస్తు ప్రదక్షిణ ఏ విధంగా చేయాలి?

1) శివాలయంలో ధ్వజస్థంబం వద్ద ప్రదక్షిణ ప్రారంభించి, ధ్వజ స్థంభం నుండి చండీశ్వరుని వరకూ ప్రదక్షిణ చేసి చండీశ్వరుని వద్దకు వెళ్ళి నమస్కరించవలెను.

2) అక్కడ నుండి మళ్ళీ వెనక్కి తిరిగి ధ్వజస్థంభం దగ్గరకు వచ్చి ఒక్క క్షణం ఆగి మరలా ప్రదక్షిణ మొదలు పెట్టి సోమసూత్రం (అభిషేక జలం బయటకు పోవు దారి) వరకు వెళ్ళవలెను.




శివాలయ ప్రదక్షిణా విధానం

3) తిరిగి ధ్వజస్థంభం దగ్గరకు వద్దకు వచ్చి నమస్కరించుకొని (అలా వస్తే ఒక్క ప్రదక్షిణ పూర్తి అవుతుంది) చండీశ్వరుని చేరవలెను. 4) మరల ధ్వజస్తంభము మీదుగా (మధ్యలో ఆగకుండా) సోమ సూత్రమును చేరవలెను. 5) అదే విధంగా, ధ్వజస్తంభము మీదుగా (మధ్యలో ఆగకుండా) చండీశ్వరుని చేరి నమస్కరించవలెను. 6) మరల ధ్వజస్తంభము వద్దకు వచ్చిన నమస్కరించుకొనిన ప్రదక్షిణ పూర్తి యగును.

ధ్వజస్తంభము లేని యడల, నందీశ్వరుని నుండి ఈ ప్రదక్షిణ చేయవచ్చును. ఈ విధంగా చేసే ప్రదక్షిణకే చండీ ప్రదక్షిణం లేదా సోమసూత్ర ప్రదక్షిణ అని పేరు. శివ ప్రదక్షిణలో సోమసూత్రం దాటరాదు ఎందుకంటే ఆయనకు అభిషేకం చేసిన జలం సోమ సూత్రం నుండి పోతుంది. అంతేకాక అక్కడ ప్రమథగణాలు కొలువై వుంటారు. అందుకే వారిని దాటితే శివుని కోపానికి గురి అవుతారు. ఈ విధంగా చేసే ప్రదక్షిణం సాధార ణంగా చేసే పదివేల ప్రదక్షిణా లతో సమానమని లింగ పురాణంలో పేర్కొనబడింది. ఇలా మూడు ప్రదక్షిణలు చేయాలి. అయితే నందికి శివునికి మధ్యలో నడవ కూడదు ఎందుకంటే సదా ఆయన చూపులు శివుని మీదే వుంటాయి. ఏ పూజలు చేయలేనివారు ఎన్ని ప్రదక్షిణలు చేస్తే అంత పాపాలని పోగొట్టుకున్న వాళ్ళు అవుతారు. ఈ జన్మలో పూర్వజన్మలో చేసిన పాపాలని కూడా మనం ప్రదక్షిణలు చేయడం ద్వారా పరిహ రించుకోవచ్చు. ప్రదక్షిణ చేసేటప్పుడు మన అడుగుల చప్పుడు వినపడకూడదు, అంత నెమ్మదిగా చెయ్యాలి.

ప్రశ్న : శివాలయంలో బ్రహ్మచారి ప్రదక్షిణ ఏ విధంగా చేయాలి?

**జవాబు:** బ్రహ్మచారి సోమసూత్రం దాటవచ్చును కాబట్టి ఎడమ ప్రక్కన నుంచి మొదలు పెట్టి గుండ్రంగా ప్రదక్షిణ చేసి శివునికి ఎదురుగా రావాలి.

ప్రశ్న : శివాలయంలో సన్యాసి ప్రదక్షిణ ఏ విధంగా చేయాలి?

**జవాబు:** సన్యాసి కుడి ప్రక్కనుంచి మొదలుపెట్టి పూర్ణ ప్రదక్షిణ చెయ్యాలి.

(బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారి ప్రవచనము నుంచి)...
మీరు అడిగిన...శ్లోకం

**శ్లోకం॥వృషం చండం వృషంచైవ సోమసూత్రం పునర్వృషమ్ ।**
**చండంచ సోమసూత్రంచ పునశ్చండం పునర్వృషమ్ ।**
**శివ ప్రదక్షిణే చైవ సోమసూత్రం న లంఘయేత్ ।**
**లంఘనాత్సోమసూత్రస్య నరకే పతనం ధ్రువమ్ ॥**

## ధర్మ సందేహం - 23

ప్రశ్న: సన్యాసంలో అద్వైత, ద్వైత విభేదాలు ఉంటాయా? అద్వై తంలో సన్యాసాశ్రమం స్వీకరించినప్పుడు యజ్ఞోపవీత త్యాగం చేస్తారు కదా, విశిష్టాద్వైతంలో స్వామి యజ్ఞోపవీతం ధరిస్తారెం దుకు? అసలు వారికి సన్యాసాశ్రమం వుందా? సన్యాసులకు కర్మా నుష్ఠానం లేదు, కర్మానుష్ఠానం లేనివారికి యజ్ఞోపవీత ధారణార్హత కూడా లేదు కదా, మరి వీరెందుకు ధరిస్తారు?

**జవాబు:** మీ ప్రశ్నకు జవాబుగా పెద్దలు చెప్పిన అంశములను పునశ్చ రణ చేయుచున్నాను.

సన్న్యాసము అనగా త్యాగం అని అర్థం. వదలుకోవటం. అంతే కాదు బాగా ఉంచడమని కూడా అర్థమే. Well place. అనాత్మ భావాన్ని వదలుకుంటూ మనస్సును ఆత్మ స్వరూపంలో నిలిపి ఉంచటమని భావం. అప్పటికి రెండర్థాలు సరిపోతాయి.

ఇది జిజ్ఞాసువుకైతే ఆశ్రమ సన్న్యాసం. జ్ఞానికైతే పరమహంస పారివ్రాజ్యం. దీనికే పరమార్థ సన్న్యాసమని పేరు. ఇది కేవలం మానసికం. బాహ్యమైన వేష భాషలతో నిమిత్తం లేదు. కాషాయ కమండల్వాదులు కూడా అక్కరలేదు. అది వైకల్పికం.

సూత్రకారులైన వ్యాసులు సన్యాసాశ్రమమనేది ఒకటి వున్నదని బ్రహ్మసూత్రములలో (3-4-20) వ్రాశారు. జైమిని తన పూర్వమీ మాంసలో గృహస్థుడు స్వకర్మను అనుష్ఠించి మోక్షం పొందుతాడు., అతనికి వైదిక కర్మ విహీనమైన సన్యాసం అక్కరలేదు, అని అభి ప్రాయం వెలిబుచ్చినారు. అమలానందుని కల్పతరువులో సన్యాసి ధర్మములు వివరింపబడినది. ఇందులో సన్యాసి శిరోముండనం చేసుకొని యజ్ఞోపవీతములును త్యాగం చేయనక్కరలేదని అంటారు. రామానుజుల విశిష్టద్వైత సంప్రదాయంలో ఈ విధమైన ఆచార మున్నది. ఈ విషయంగా కల్పతరు రచయిత "యేతు శిఖాయజ్ఞో పవీత త్యాగరూప పారమహంస్య వృత్తిం నమస్యన్తే తేన పశ్యన్తి ప్రత్యక్షఘటికాస్థానేషు పఠ్యమాన అధర్వణీం శృతిం- సశిఖః వపనం కృత్వా బహిస్సూత్రం త్యజేత్బుధః" అనగా పరమహంస వృత్తి అనుస రించే సన్యాసికి శిరోముండనము, యజ్ఞోపవీత త్యాగము కూడదని చెప్పేవారు. అందువలన విశిష్టాద్వైతంలో స్వామి యజ్ఞోపవీతం ధరిస్తారు.


యజ్ఞోపవీతం ఉన్న వాడికి సంధ్యావందనం ధర్మం, యజ్ఞోప వీతం లేకపోతే సూర్యుడికి నమస్కారం చేస్తే చాలు.ఎవరికి ఉండే అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికలా విధించింది శాస్త్రం.

కంచి స్వామి పీఠానికి వచ్చిన కొత్తలలో మఠంలో ఉండే పెద్దలలో ఒకరు స్వామివారితో "బ్రహ్మచారికి, గృహస్థుకు యజ్ఞోపవీతం ఎలాం టిదో సన్యాసికి దండం అటువంటిది. కాలకృత్యాల సమయంలో తప్ప దండాన్ని ఒక్క క్షణం కూడా పరిత్యజించి వుండరాదు. దండా నికి మీకు నడుమ ఎవరూ పోరాదు" అని చెప్పారట. స్వామివారు విశ్రాంతి తీసుకుంటున్న సమయములో గదిలో దీపం చిన్నది చేయ డానికి వెళ్ళిన ఆ పెద్దలు, స్వామివారు దండాన్ని శాటీతో తన నడు మునకు బిగించి కట్టుకొని పడుకోవడం చూసి ఆశ్చర్యపోయారు. మఠ నిర్వహణలో స్వామివారికి నిదురించే సమయమే ఎంతో తక్కు వగా వుంటుంది. ఇక దండం కట్టుకుని పడుకోవడం ఎలా? మరు సటి రోజు ఆ మఠంలోని పెద్దలు స్వామివారిని అడిగారు "దండం కట్టుకుని పడుకున్నారేమిటి?" అని.

"తమరు దండాన్ని జందెం వలె నిరంతరం ధరించి ఉండవలెను అని చెప్పారు కదా., నిదురించేప్పుడు చేతిలో పట్టుకుని ఎలా వుండటం? నాకు పాలుపోలేదు అందుకే నడుముకి అలా కట్టు కున్నాను" అన్నారు స్వామివారు. కనుక యజ్ఞోపవీతం ఎలాంటిదో సన్యాసికి దండం అటువంటిది.

స్వస్తి

# జాతకపక్షి జన్మ మూడుసార్లు



## తిరుమల లీలామృతం

(తరతరాల తిరుమల)

స్వర్గీయ శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్

**య**జ్ఞదేవ ఒక మహారాష్ట్ర బ్రాహ్మణుడు. చాలా ధార్మికుడు, సాత్వికుడు. అతని భార్య సుమతి. పేరుకే, ప్రవర్తనలో దుర్మతి... కొడుకు కూడా నికృష్టుడు.

కొడుకుకు ఉండదగని అవలక్షణాలన్నీ ఉంటాయి. పంచమహాపాతకాలు అతనిలోనే ఉన్నాయి. మద్యపానం, దుష్టస్త్రీ సంగమం, బ్రహ్మహత్య, దొంగతనం, ఈ నాలుగు పాపాలు చేసేవాళ్లతో స్నేహంగా వుండటం అనేవే పంచమహాపాతకాలు, కొడుకుని, అతనిని ప్రోత్సహించే భార్యను సన్మార్గంలోకి తేవడానికి యజ్ఞదేవ చేసిన ప్రయత్నాలేవీ ఫలించ లేదు.

చివరికి దూర్వాస మహర్షి దగ్గరకు వెళ్లి తన గోడు వెళ్లబుచ్చుకొని వారిని ఉద్ధరించమని అడుగుతాడు. ఆయన ఇచ్చిన సలహా మేరకు సుమతిని, కొడుకుని, వేంకటాచలానికి తీసుకువెళ్లి, స్వామిపుష్కరిణిలో స్నానం చేయించి వారి ఉద్ధారానికి దోహదపడతాడు.

❖ ❖ ❖

హేమాంగ ఒక మంచి మహారాజు. దానశీలుడు... అతడు చేసిన దానాల గురించి స్కాందపురాణంలో వేదవ్యాసులవారు అపూర్వంగా వర్ణిస్తారు. ఆకాశంలో నక్షత్రాలు ఎన్ని ఉన్నాయో, సాగరంలో నీటి బిందువులెన్ని ఉన్నాయో అన్ని గోవులు దానం చేశాడు. వీటితోపాటు బ్రాహ్మణులకు, పేదలకు, వికలాంగులకు కావల్సినంతగా బంగారం, వజ్రాలు, భూములు, ఇళ్లు విపరీతంగా దానం చేశాడు.

కాని అతనిలో ఒక దోషం ఉందని పురాణం చెబుతోంది. మన దృష్టిలో అది దోషంగా కనిపించకపోవచ్చుకాని, శాస్త్రం దృష్టిలో అది దోషమేనట. అతడు 'జలదానం' చేయలేదు. ఎన్ని దానాలు చేసినా ఎవ్వరికీ 'నీరు దానంగా ఇవ్వలేదు'. దూరంనుండి, ఎండలో వచ్చిన వారికి, దాహార్తులైనప్పటికీ 'నీరు' దానం చేయలేదు.. ఇతర దానాలు ఎన్నో ఇచ్చేవాడు.

'నీరు ఎవరైనా ఇస్తారు... ఎక్కడైనా దొరుకుతుంది - నీరు దానమిచ్చేదేమిటి . నేను మహారాజును. నా హోదాకు తగ్గట్లు గో, భూ, కనక దానాలు చెయ్యాలిగాని' - అని అతని భావన.

దీనితోపాటు ఇంకొక దోషం అతనిలో వుండేదట. దానమిచ్చేటప్పుడు అందరినీ సమానంగా చూడటం- పాత్రులా, అపాత్రులా అన్న విషయం ఆలోచించేవాడు కాదు, పండితులకూ, సద్బ్రాహ్మణులకూ, బ్రహ్మబంధువులకూ, పేదలకూ, వికలాంగులకూ సమాన సత్కారం. మంచి పండితులని ప్రాముఖ్యం లేదు. అంతేకాక నిజమైన పాండిత్యం లేకపోయినా, డాంబికాలు, దర్పాలు, దుష్టులైన బ్రాహ్మణులని కూడా విచారించకుండా దానాలు చేశాడు. ఇలా అయోగ్యులకు దానం చేయడం అనే దోషం అతనికంటుకుంది.

శాస్త్ర ప్రకారం, గౌరవం, ఆదరణ యోగ్యత చూసి యోగ్యులకు మాత్రమే దానంగానీ, సత్కారంగానీ చేయాలి. అందునా మహారాజుగా సన్మానాలు, దానాలు చేసేటప్పుడు సమాజం అంతా చూస్తుంది, కాబట్టి యోగ్యులకు మాత్రమే సత్కారాలు, సన్మానాలు చేయాలి.

అన్నార్తులు, వికలాంగులకు, యోగ్యత లేని వారికి ఎవరికైనా సహాయం చేయకూడదని అర్థం కాదు. అవసరం ఉందనుకుంటే ఎవరికైనా స్నేహపూర్వకంగా, ఇతోధిక సహాయం చేయవచ్చు.

దుష్టులకు సహాయం చేయడం పాపం. కాని దుష్టులైనా, ఎవరైనా అన్నార్తులకు, భోజనం నీరు ఇచ్చి తృప్తి పరచడం ధర్మము. మనం బీదవారని ధర్మం చేస్తూంటాం. మనకు చాలమందికి ఆ డబ్బుతో ఆ బిచ్చగాడు, ఏం చేస్తున్నాడో తెలియకపోవచ్చు. తెలిసినా, ధర్మం చేయడం మన కర్తవ్యం. వాడేం చేసు కుంటే వాడి ఖర్మ అని చాలామంది అనుకుం టారు. శాస్త్రం అంత సులభంగా దయతో మన లను వదలదు - మనం దానం చేసిన ధనంతో, తీసుకొన్నవాడు దుష్టకర్మలు చేస్తే ఆ పాపంలో మన భాగం మనకు వస్తుంది అని శాస్త్రం. యోగ్యత తెలుసుకొని (మన ప్రయత్నం మనం చేసి) యోగ్యులకు మాత్రం దానం ఇవ్వటం మన కర్తవ్యం. అలా ఆలోచించకుండా, తెలిసి నిర్లక్ష్యంతోనో, లేదా అందరినీ సమానంగా చూడటం మన ధర్మం అన్న అజ్ఞానంతోనో అయోగ్యులకు దానం చేస్తే, మహాపాపం. దాహార్తులకు నీరు ఇవ్వక పోవడం అనే పాపం చేస్తే 'జాతక పక్షి జన్మ మూడుసార్లు వస్తుందని శాస్త్రం.

అంతటి దానధర్మాలు చేసిన హేమాంగుడు చేసిన దోషాలకు పాపం అనుభవిస్తూ కుక్క గాడిద, పంది వంటి నీచ జన్మలు ఎన్నో వచ్చి, తరువాత 'బల్లి' జన్మ వస్తుంది... శ్రుతకీర్తి అనే రాజు ఇంట్లో బల్లిగా పుడతాడు. శ్రుతకీర్తి ధర్మిష్టి, నియమనిష్ఠలు కలవాడు. మహాత్ముల సేవ చేస్తుండేవాడు. ఒకసారి ఆ రాజు ఇంటికి 'శ్రుతదేవ' అనే బ్రాహ్మణుడు వస్తాడు. శ్రుతదేవమహాజ్ఞాని, సాధకుడు.

రాజు ఆ బ్రాహ్మణుని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించి సపర్యలు చేసి, పాద పూజ చేస్తాడు. అందులో భాగంగా శ్రుతకీర్తి దంపతులు శ్రుత దేవకు పాద ప్రక్షాళనం పాదపూజ చేసి తాంబూల దక్షిణలిచ్చి సత్కరిస్తారు. ఆ బ్రాహ్మణుని పాదాలు కడిగి, జ్ఞాన పాదోదకం రాజు తలపై జల్లుకుంటుంటే పైన గోడ మీద ఉన్న బల్లిపై కొన్ని చుక్కలు పడతాయి. ఆ బల్లికి ఆ జ్ఞానోదక స్పర్శతో పూర్వ జన్మ స్మృతి వస్తుంది.

తాను హేమాంగ రాజునన్న స్పృహ వచ్చిన బల్లి శ్రుతదేవను "నేను చేసిన తప్పేమిటి? అంత దాన ధర్మాలు చేసిన నాకు ఈ

నికృష్టపు జన్మ లేమిటి? కారణం చెప్పు"మని అడుగుతాడు. దానికి శ్రుతదేవ తన తపోశక్తితో హేమాంగుని విషయం పరిశీలించి రెండు పెద్ద దోషాలు చేసినట్లు చెపుతాడు. ఎన్ని దానాలు చేసినా 'జల దానం' చేయలేదని... తెలియక కాదు నిర్లక్ష్యంతో, శాస్త్రం తెలిసినా 'జలదాన'మిచ్చే దేమిటన్న భావనతో అవసరమున్న వారికి కూడా ఆ దానం చేయకపోవడం దోషం, పాపమనీ చెబుతాడు.

"యోగ్యత, అర్హత విచారించకుండా దానం చేయడం ఇంకొక దోషం... దుష్టులకు అయోగ్యులకు విచారించకుండా భూరిదానాలు చేయడం పుణ్యహేతువు కాదు.. పాప హేతువు. అందుకే నీకీ నీచజన్మలు" అని వివరిస్తాడు. హేమంగుడు (బల్లి) చాలా పశ్చాత్తాప పడి "మరి నాకు ఉద్ధారమయ్యే మార్గం, పాప పరిహారమయ్యే మార్గం ఏమిటి" అని శ్రుతదేవను అడుగుతాడు..

స్కాందపురాణం విపులంగా చెబుతుంది... కరుణించిన శ్రుతదేవ తన పుణ్యంలో ఒకరోజు తాను వేంకటాచలయాత్ర, స్వామి పుష్కరిణీ స్నానం, శ్రీ వరాహదర్శనం, శ్రీనివాస దర్శనఫలం హేమాంగునికి దానం చేశాడు. దానితోనే పాప ప్రక్షాళన అయినట్లు, వెంటనే అతనికి బల్లిశరీరం నుండి విముక్తి కలిగి మంచి సాధనాశరీరం గల సాత్వికజన్మ వచ్చి ఉద్ధారమయినట్లు పురాణం చెబుతుంది.

మరి అతను చేసిన యితర దానాల, పుణ్యం ఏమయినట్లు? చేసిన దోషాలకు ఆయా నీచజన్మలొచ్చినా, చేసినా, పుణ్యం వల్లనే - శ్రుతదేవకరుణకు పాత్రుడు కావడం, సాధనాశరీరం పొంది భగవత్ సాక్షాత్కారానికి దారితీయడం జరిగింది. చేసిన పుణ్యానికి పుణ్యఫలం, పాపానికి పాపఫలం రెండూ అనుభవించాల్సిందే, ఏవో కొన్ని చిన్న చిన్న పాపాలకు ప్రాయశ్చిత్తాలున్నాయి కాని, మిగతావన్నీ అనుభవించాలన్నదే శాస్త్రం, కలియుగంలో వేంకటాచల యాత్ర, పుష్కరిణీస్నానం, శ్రీనివాసదర్శనంతో ఎంతటి పాపమైనా ప్రక్షాళన అవుతుందని పురాణం, భక్తి, శ్రద్ధ, పశ్చాత్తాపం ముఖ్యం. పుష్కరిణి స్నానం, దర్శనం మాత్రమే చాలదు, అది భక్తిశ్రద్ధలతో చేయాలి.

ఆ భక్తి ఎలా వస్తుంది... జ్ఞానంతోనే భక్తి, ఏ జ్ఞానం? భగవంతుని మహాత్మ్యజ్ఞానమే అటువంటి భక్తినివ్వగలదు. భగవంతుని మాహాత్మ్యాన్ని చాటే ఈ పురాణగాథలు, వేంకటాచలం వెళ్లినప్పుడు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా పశ్తాతాపంతో స్వామి పుష్కరిణిలో స్నానం చేసి, పారాయణం చేసి, స్వామిదర్శనం చేయాలి.

## వేద

బ్రహ్మపురాణం 'దానం' చేయడం వల్ల వచ్చే పుణ్యం ఏమిటో, దాన మహాత్మ్యం ఏమిటో చెబుతుంది. దానం ఎక్కడ చేసినా పుణ్యమే, కాని క్షేత్రాలలో, తీర్థాలలో చేస్తే ఇంకా ఎక్కువ పుణ్యం. దేవస్థానాలు, భగవంతుని సన్నిధానం ఎక్కువగా వున్న ప్రదేశాలూ, మహాత్ములూ, దేవతలూ సాధన చేసి సిద్ధిపొందిన క్షేత్రాలూ, పెద్దలు మహాయజ్ఞాలు, పుణ్యకర్మలు చేసిన ప్రదేశాలూ, గంగాది తీర్థ ప్రదేశాలలో దానాలు మహాపుణ్యాన్నిస్తాయి. అందుకే మనం కాశీలో, హరిద్వార్‌లో, గయలో, బదరీలో, రామేశ్వరంలో రకరకాల దానాలు చేస్తాం. ఈ క్షేత్రాల్లో, తీర్థాల్లో తీర్థ విధి, శ్రాద్ధకర్మలు చేసి దశదానాలు చేసే సంప్రదాయం పురాతనంగా ఉంది.

బ్రహ్మపురాణం ప్రత్యేకంగా వేంకటాచలంలో చేసిన దానాల మహిమ గురించి చెబుతుంది. మిగతా క్షేత్రాలలో, తీర్థాలలో చేసిన దానాలకన్నా వేంకటాచలంలో దానం చేస్తే కోటిరెట్ల అధికఫలం అని. ఆ మహాత్మ్యం తెలియబర్చేదే విష్ణువృద్ధ కథ.

దేవస్వామి ఆచార్యులు జ్ఞాని, సాధకుడు, మంచి గురుకులాన్ని నడిపేవాడు. చాలామంది శిష్యులు. అందులో ఒకడు 'విష్ణువృద్ధ' అనే బ్రాహ్మణబాలుడు. జన్మాంతర ప్రారబ్ధ కర్మవశంగా ఈ విష్ణువృద్ధకు దుష్టబుద్ధి కలిగింది... తన గురుపత్నినే మోహించి అడ్డు వచ్చిన గురువును సంహరించి, గురుపత్నిని అనుభవిస్తాడు. బ్రహ్మహత్య, గురుద్రోహం పరదారాగమనం, సోత్తమ ద్రోహం - ఇలా ఘోరమైన పాతకాలన్నీ వెంటాడి అతను 'చండకోలాహల' అనే ఘోర నరకంలో పడతాడు... సమస్త నరకయాతనలు . అనుభవిస్తుంటాడు.

అతని కొడుకు వేద. చాలా యోగ్యుడు, జ్ఞాని. తండ్రి చేసిన తప్పు, దానివల్ల అతనికి కలిగిన దుర్గతి తెలుసుకొని తండ్రి ఉద్ధారం కోసం చాలా తీవ్రంగా ఆలోచిస్తాడు. పితృదేవతలకు పెట్టే శ్రాద్ధాలతో, పిండప్రదానాలతో, వాటి అనుబంధ దానాలతో తండ్రికి సద్గతి కలుగదు... ఎందుకంటే తండ్రి చేసిన పాపాలు అటువంటివి, అంత పెద్దవి. ప్రత్యేకంగా ఏదైనా చేసి తండ్రిని ఉద్ధారం చేయడం తన కర్తవ్యంగా భావిస్తాడు వేద. పురాణశాస్త్రాలు పరిశీలించి వేంకటాచలానికి వెళ్ళి 'దీపదానం' చేస్తే ఫలం లభిస్తుందని తెలుసుకొంటాడు. వేద అంత ధనికుడేమీ కాదు.

కాని భక్తితో, శ్రద్ధతో, వేంకటాచలానికి వెళ్లి, స్వామి పుష్కరిణిలో స్నానం చేసి, స్వామివారిని ఎంతోకాలం సేవించి, కొండపై తండ్రి నుద్దేశించి శ్రాద్ధకర్మ, తీర్థవిధి ఆచరించి ఆలయంలో అధికారులకు, అర్చకులకు దీపాలు, కావలసిన నెయ్యి, ఒక రాత్రిపగలు దేవస్థానంలో భగవంతుని గర్భాలయంతో సహా ఉన్న దీపాలకు కావాల్సిన సరంజామా అంతా తండ్రి తరపున దానంగా ఇచ్చి, అర్చకులను తన పేరుమీద తండ్రి నుద్దేశించి 'నందాదీపం' పెట్టమని తన శక్త్యానుసారం దానం చేసి ప్రార్థిస్తాడు. చివరికి యాత్ర పూర్తి చేసి కృష్ణార్పణమస్తు చెప్పినట్లు, తండ్రి ఉద్ధారమయినట్లు బ్రహ్మపురాణం చెప్తుంది. సంస్కృతంలో నూనె, నెయ్యిలలో 'స్నేహ' అనే గుణం ఉంటుందనీ, ఆ స్నేహగుణం ఉన్నంతవరకు దీపం వెలుగుతూ ఉంటుందని చెబుతారు. అలాగే భగవత్ ప్రకాశం కావాలంటే మన మనస్సులో భక్తి (అనే స్నేహ) గుణం ఉండాలి. అదే కారణంగా వేదయొక్క భక్తిలోని స్నేహగుణం వల్ల నరకంలోని తండ్రికి జ్ఞాన ప్రకాశమై ఉద్ధారమవుతాడు. తిరుమలలో శ్రద్ధాభక్తితో చేసిన చిన్న దీప దానానికి శక్తి అంతటిది.

దీప దానానికే తిరుమలలో అంత మహాత్మ్యం వుందా?... దానానికి మహాత్మ్యం ఉంది. తిరుమలలో విశేషంగా ఉంటుంది. కాని ఆ దానానికి ఆ విశేషం, ఆ దానం చేసిన పద్ధతిలో ఉంటుంది.

*మిగతా 45వ పేజీలో*

## లేఖావాణి



**పాఠకుల లేఖలు పత్రికకు ఔషధాల్లాంటివి.**
**మీ సలహాలను, సూచనలను సవినయంగా స్వీకరిస్తాము.**

### మూడింతల స్ఫూర్తి దాయకం

ఆపద్బాంధవుడు పి.వి. నరసింహ రావు, చరణ్ సింగ్ మరియు స్వామినాథన్ లకు భారతరత్న ప్రధానం చేయట. దీనికి హృదయ పూరిత స్వాగతం. (తెలుగు బిడ్డ) మాజీ ప్రధాని పి.వి. గారు ఆర్థికాభివృద్ధి చర్యలు తీసుకొని, అదీ సంక్షోభ సమయంలో, అప్పులపాలు గాకుండా ఎలా మన దేశాన్ని గట్టెక్కించారో అందరికీ తెలిసినదే.

ఇంకో మాజీ ప్రధాని చరణ్ సింగ్ కర్షకుల అభివృద్ధి - సౌభాగ్యం కొరకు యెనలేని సేవచేసారు, పాటు బడ్డారు. స్వామినాథన్ (వ్యవసాయ శాస్త్రజ్ఞుడు) హరిత విప్లవం కొరకు కొత్త కొత్త వ్యవసాయ పద్ధతులను పరిచయం చేశారు, భారతీయ కర్షకులకు శిక్షణ ఇప్పించారు, రాబడి పెంచేలా చేసి, ఎక్కువ లాభాలు సంపాదించే లా చేశారు. ముగ్గురూ ముగ్గురే. ప్రజల హృదయాల్లో తమ పేరును చిరస్మరణీయంగా చెక్కారు, తమ నిస్వార్థ - నిర్మాణాత్మక కార్యక్రమాలతో, దీక్షతో, పట్టుదలతో.

**మా సూచన:** స్వాతంత్ర యోధులు సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, గణిత మేధావి రామానుజన్‌కు, కరోనా సమయంలో కొత్త టీకా మందులు కనుక్కొని, తయారు చేసి, లక్షల, కోట్ల ప్రాణాలు కాపాడిన భారతీయ (మరియు విదేశీయ) శాస్త్రజ్ఞుల బృందానికి, వివిధ రకాలుగా ప్రపంచ సేవ చేస్తున్న బిల్ గేట్స్‌కు కూడా త్వరలో భారత రత్న ప్రకటించాలని మా విజ్ఞప్తి.

**పి.వి. శ్రీనివాస్ శ్రీలేఖ, 9348333346**

### వివేకానందుడి హితం - మానవాళికి ఉపయుక్తం

జనవరి, 2024 ధన్వంతరి వాణి లో... ఒక బ్రిటిష్ అధికారి తన ఉద్యోగికి తన తలితండ్రులను కలిసి రావటానికి రెండో శనివారం సెలవు సదుపాయం కలిగించారు (ఆదివారంతో సహా కలిపి). అలా రెండవ శనివారం సెలవు అని కొత్తగా తెలుసుకున్నాము; ఆనంద భాష్పాలు వచ్చాయి. ఔను తల్లి (తండ్రులు) తొలి దైవం అని వేదాలు కూడా చెప్పాయి.

| ÄŒE TV ఆకారంలో ఎగిరితే, ముందు ఉన్న పక్షుల రెక్కల కదలికల వలన వెనక వాటికి ఎగరటం తేలిక అవుతుంది మరియు ఢీ కొట్టుకునే అవకాశం ఉండదని కొత్తగా తెలుసుకున్నాము. దేవుడు వాటికి అంత జ్ఞానం ఇచ్చాడా? మిలటరీ వారు వైమానిక విన్యాసాల ప్రదర్శనలో ఇదే (Vఆకారం) సూక్తి పాటిస్తారు అంటే జ్ఞానం - విజ్ఞానం రెండూనూ.

స్వామి వివేకనంద జయంతి జనవరి 12 (జననం 1863)ను జాతీయ యువ దినోత్సవంగా జరుపుకోవటం ఉత్తమం. శుభం. అతడి బోధనలు, ప్రతి పలుకు సంతోష పూరిత నిర్వాహకము సూచిస్తుంది. సర్వ ప్రపంచంలో, అన్ని విద్యాలయాల్లో, కార్యాలయాల్లో:- వివేకానందుడి హితబోధ / ప్రవచనాలు బోధిస్తే అందరూ బాగుపడతారు. మస్తిష్కంలో చెడుకు కళ్ళెం పడుతుంది. ప్రపంచం మంచికి నిఘం టువులా మారిపోతుంది.

ఆనాటి బ్రాహ్మణ మహనీయులులో తాళ్ళపాక అన్నమయ్య గురించి బహు చక్కగా వివరించారు. తనన తానన పాటలు మరియు (అందరి కవిత - పాట) 'చందమామ రావే - జాబిల్లితేవే' అతని రచ నలు, సృష్టి అని చాలామందికి తెలియవు. అతడు మొదటి వాగ్గేయ కారులు (పాడే కవి).

విశ్వామిత్ర మహర్షి ఎప్పుడూ వశిష్ట మహర్షితో పోటీ ఏర్పరచుకొని కీర్తి, శక్తి యుక్తులు, రాజర్షి, బ్రహ్మర్షి వరాలు గడించాడు. కానీ ఎప్పుడూ శక్తులను కోపం, ప్రేమ, మోహానికి లోనై కోల్పోయేవాడు. అతడిని చూసి మనిషి ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదనేది తెలుసు కోవచ్చు.

ఏ యుగంలో నైనా, సర్వ మానవాళికి ఉపయోగపడే స్వామి వివేకానందుడి హిత బోధలు సంతోష పూరిత నిర్వహణ మరియు ఆనంద పూరిత పరిష్కారాలు


1) ఉపకారం మాత్రం చేయి అపకారం మాత్రం అస్సలు చేయకు. 2) దేవుడి గురించి ఆలోచనలు చెయ్యి, ఎల్లప్పుడూ ధ్యానం చెయ్యి; మనస్సును స్వచ్ఛమైన ఆలోచనలతో నింపేందుకు మంచి మాటలు, చేతలు వ్యాప్తి చేయటానికి. 3) మంచిని పంచే, పెంచే విధంగా స్వంతంగా కూడా ఆలోచన చేయాలి 4) స్వస్థతకు వ్యాయామం చేయాలి 5) ప్రజలు పల్లె జీవితం వల్ల ఎక్కువ ప్రశాంతత మరియు ఆరోగ్య కరంగాఎక్కువ కాలం జీవిస్తారు, అక్కడికి వెళ్ళి కూడా ఉండాలి 6) వ్యవసాయం ఆధునిక శాస్త్రీయ పరిశోధనకు తగ్గట్టు చేయాలి, అప్పుడు రైతులకు ఎక్కువ లాభం చేకూరుతుంది - గిట్టు బాటు అవుతుంది 7) దేశ భక్తి అంటే సహ జీవులకు - తోటి వారికి మంచి చేయటం - అభివృద్ధి, సుఖ సంతోషాలు సౌభాగ్యం పంచటం, వట్టి దేశాన్ని ప్రేమించటం కాదు - కేవలం ఉత్తుత్తి మాటలు కావు ఎందుకంటే దేశం అంటే మనుషులు... రాళ్లు, రప్పలు, భూమి కాదు 8) ఎల్లప్పుడూ తల్లిని గౌరవించు, ఆమె పట్ల కృతజ్ఞత కలిగి ఉండు. అలాగే తండ్రిని, చిన్న, పెద్ద, ఆడ, మగ అందరినీ గౌరవించాలి.

9) హిందూ ధర్మం అంటే ప్రపంచం మొత్తం అందరి మేలు - అభ్యుదయం కోరటం ... సర్వేజనో సుఖినో భవంతు. చివరిగా మా విన్నపం: లేఖా వాణికి ఒక పూర్తి పేజీ సమకూర్చాలి అని. అప్పుడు, ఎక్కువ పాఠకుల ఉత్తరాలు ప్రచురించ వచ్చు.

**పి.వి. మధు నివ్రితి, 91-7671054394.**

# శ్రీ మహాభాగవతము - చతుర్థ స్కంధము

*రచన : బ్రహ్మశ్రీ మొకరాల కృష్ణమూర్తి శర్మ*



(గత సంచిక తరువాయి)

**వా**రి యెనిమిది భుజముల మధ్య కాంతివంతమైన వైజయంతిక వనమాల లక్ష్మీదేవితో పోటీపడుచు శోభిల్లుచుండెను. దేవ గరుడ యక్ష కిన్నెరులు సమస్త దిక్కులయందు నిండిన హరి దివ్య యశో మహిమను కీర్తించుచుండిరి.

మాధవుడు కడగంటి చూపులతో ప్రచేతసులను వీక్షించి మేఘ గంభీర మధుర వచనములతో నిల్లు పలికెను. "తాపసోత్తములైన ప్రచేతసులారా! మీరు సుహృద్భావముతో కలిసి మెలిసి యొకే ధర్మము ననుసరించిన వారట. మీ సహృదయమునకు నేను కడుంగడు సంతసించితిని. మీ మనోరథము తీర్చెదను. అడుగుడు. ఉత్తములైన మిమ్ము నిదురించు సమయమున మనస్సు నందు తలచువాడు సోదర స్నేహమును, భూతదయను నిర్మలమైన బుద్ధిని సుజనుల ప్రీతిని కలిగి సుఖించును. సమస్త పాపములు తొలగిన వాడై వర్ధిల్లును.

"రాజపుత్రులారా! రుద్రునిచే గానము చేయబడిన నా స్తవమును నిత్యము స్తోత్రము చేయువారికి కోరిన వరమును శుభప్రదమగు ప్రజ్ఞ నొసంగెదను. మీరు సంతోషముతో జనకుని యాజ్ఞననుసరించుట వలన మీ కీర్తి లోకములందు వ్యాపించును. మీకు సమానమైన బ్రాహ్మణుడు, ముల్లోకములందు వ్యాపించు గుణములు గలిగిన పుత్రుడు జన్మింపగలడు. పూర్వము కండు మహాముని తపోభంగము చేయుటకు దేవేంద్రుడు పంపించిన ప్రమ్లోచయను యప్సరస యాముని వలన గర్భము దాల్చెను. దేవలోకమున కేగు సమయమున జన్మించిన పుత్రికను వృక్షములందుంచి యరిగెను.

ఆ శిశువు పేరాకలిచే బాధపడుచు నోరు తెరచి బిగ్గరగా యేడ్వసాగెను. ఆ యేడ్పు విని రాజైన చంద్రుడనువాడు యచటికి వచ్చి యమృతము చిందు తన చూపుడు వేలును శిశువు నోటియందుంచి త్రాగించెను. శిశువు యమృతము త్రాగి పెరిగి పెద్దదయ్యెను. ఆ కన్యక పేరు మారిష పుణ్యుడైన మీ తండ్రి ప్రాచీన బర్హి యాజ్ఞనను సరించి ప్రజాసృష్టి చేయ నుద్యుక్తులైన మీరందరు నెయ్యముతో నా కన్యను వివాహము చేసుకొనుడని వచించెను.

మాధవుడు ప్రచేతసులతో మరల నిట్లనెను. "పుణ్యాత్ములారా! ఒకే ధర్మము ననుసరించిన యభిన్న ధర్మశీలులు. ఆ కన్యక యభిన్న ధర్మశీలయై భార్యయై వర్ధిల్లును. మీరు వారింపని మహాతేజోవంతులై నాయనుగ్రహము వలన యిహపరమున దివ్యభోగములను భవించెదరు. తదనంతరము మీరు నాయందు గల భక్తి వలన నిర్మల హృదయులై యీ భోగములను నరక ప్రాయముగా తలంచి నా స్థానము పొందెదరు.

"రాజకుమారులారా! గృహస్థులైనను కర్మలను నాకు సమర్పించుచు, నా దివ్యకథామృతమును వినుచు సద్గుణవంతులై వెలుగు సజ్జనులకు గృహములు దుర్భర సంసార బంధ హేతువులు కావు. అదియేలయన బ్రహ్మవాదులగు మహాయోగిజనులు నా కథను గానము చేయ యిష్టపడదునని ప్రతీతి. అట్టి నేను నా జనులందు నూతనముగా నివసింతును. కావున వారికి గృహములు సంసార బంధ హేతువులు కానేరవు. ఇది నిత్యము. నన్ను హృదయములందు నిలుపుకొన్న పురుషులు మహాశోక మోహములను పొందరు. కావున నేను త్రిపురుషులకు ప్రభువును. బ్రహ్మభూతుడను.

ఈ విధముగా పలుకుచున్న హరిని ప్రచేతసులు దర్శించిరి.





హరిదర్శన మాత్రమున వారి రజ స్తమో గుణములు తొలగిపోయెను. వారు చేతులు మోడ్చి గద్గద స్వరముతో సర్వశరణ్యుడు, అగణ్యుడు, లక్ష్మీపతి, గెలువబడని వాడు, అనంతుడు, అనవద్య చరిత్రుడు, పవిత్రుడు, అచ్చుతుడు, పరుడు, పరమేశుడు, ఈశుడు, సంసార బంధమోచనుడు, పద్మలోచనుడు నైన హరినిట్లు ప్రస్తుతించిరి.

"కేశవా! నీవు యెడతెగని దుఃఖమును నశింపజేయువాడవు. ఘనుల మనస్సులకు, వాక్కులకు గోచరించవు. ప్రకాశవంతమైన మనోరథములను నెరవేర్చు యుదార గుణనాముడవు. సత్త్వ గుణము గలవాడవు. విశ్వమును సృష్టించి రక్షించి లయము చేయుటకు మాయాగుణ విగ్రహము ధరించువాడవు. సకలేంద్రియ మార్గములకు పొందబడని మార్గమున నుండువాడవు. మహాశాంత మానసుడవు. సంసారమును హరించువాడవు. మేధా సంపన్నుడవు. దేవదేవుడవు. వాసుదేవుడవు. సకల ప్రాణులందు నివసించువాడవు. సర్వసాక్షివి. అట్టి నీకు తండ్రీ! కృష్ణా! నమస్కారము"


"అంతేకాదు పద్మనాభా! నీవు సంసార దుఃఖమును హరించువాడవు. పరేశుడవు. పద్మపరాగము వంటి పరిశుద్ధ పీతాంబరమును ధరించువాడవు. సుగుణ సంపన్నుడవు. పరాపరాయా! రాక్షస సంహారా! కృష్ణా! నమస్కారము".

"కమలదళ లోచనా! భక్తుల కోరికలను దీర్చు స్వామీ! దుఃఖమునపహరించు నీ మహా దివ్యరూపము నాపత్కాలమున దుర్భర దుఃఖము నొందు మాకు కరుణతో జూపితివి. ఇంతకంటె యనుగ్రహము లోకమున వేరొకటి కలుగదు. ఈశ్వరా! యశుభములను తొలగించు యైశ్వర్య సమేతుడవైన మహాత్మా! దీనులను ప్రేమతో రక్షించి ప్రకాశించు దయామయుడవు. వీరు మావారని తలంచి మాకు సన్నిధివైతివి. అంతమాత్రము సత్కారము మాకు చాలు. ధన్యులము. నీచ ప్రాణుల హృదయములందును నీవు యంతర్యామివై స్థిరముగా నుందువు. ముక్తి నొసంగు ముకుందా! నీ పాద కమలములనర్చించు మాకు శుభప్రదములైన కోరికలేవో నీ వెఱుగవా? భక్తజనుల హృదయములోని కోరికల నిచ్చువాడవు.

"ఐనను కమలలోచనా! వినుము. నీవు మహితమైన మోక్ష మార్గమున నడుపువాడవు. పురుషార్థభూత విస్తరుడవు. నీవు మాకు ప్రసన్నడవగుటయే మాకు కోరిన వరమయ్యెను. ఐనను ప్రభో! నిన్నొక వరము కోరెదమనుకున్న నది కష్టము. ఏలయనగా నీ విభూతులుగ గణింప నలవి కాదు. కావున నిన్ను యనంతుడనుచు పలుకుదురు. కావున పరమపురుషా! నిన్ను ఏ వరమని మేము కోరగలము. దప్పిగొన్న బాలుడు గంగ నీళ్ళెన్ని త్రాగగలడు.

"అంతేగాదు పరమాత్మా! పూని నీ పాద పద్మముల దాసులమైన మేము నీ దర్శనము తప్ప మరొకటి కోరగలమా! పరంధామా! పారిజాత పుష్పములోని మకరందమున కాశపడిన తుమ్మెద మరొక పుష్ప మకరందము పానము చేయుట కిష్టపడదు స్వామీ! హరీ మాధవా! నీ మాయ చెందిన మేము యనురక్తితో భవకర్ములమై యెంతకాలము తిరుగుదుమో యంత వరకు మాకు నీ భక్తజనుల సహవాసము జన్మజన్మలలో సమకూరగా ననుగ్రహింపుము.


సశేషం






# ధన్వంతరి వాణి మాస పత్రిక

డిఎఫ్ఐ పబ్లికేషన్స్ ప్రై.లి.
ఇంటి నెం. 2-3-693,
వడ్డెరబస్తీ (డీమార్ట్- ఆలీకేఫ్
లేన్), బాగ్ అంబర్‌పేట్
హైదరాబాద్ -13




జీవిత చందా
రు.2,500/-
వార్షిక చందా
రూ.200/-
విడి ప్రతి (నెల)
రూ.20/-

# ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ కార్యక్రమాలు



# డిఎఫ్ఐ హాస్పిటల్ అభివృద్ధి పనులు













గ్రౌండ్ ఫ్లోర్ ప్లాస్ట్రింగ్ వర్క్



# డిఎఫ్ఐ నిరామయం

## ధన్వంతరి మెడికల్ విభాగం

***ఆరోగ్యమే మహాభాగ్యము.*** ఆరోగ్యవంతమైన శరీరము మానసిక ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యవంతమైన మనస్సు భౌతిక శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఈ రెంటికి విడదీయరాని సంబంధముంది. శారీరక, మానసిక ఆరోగ్యవంతులైన వ్యక్తులు సమాజ, ప్రపంచ ఆరోగ్యానికి, తరతరాల అభ్యున్నతికి మార్గదర్శనం చేస్తారు.

ఆధునిక వైద్యం శాఖోపశాఖలుగా విస్తరించి, ఎన్నో నూతన పరికరాలు నిరంతరం ఆవిష్కరింపబడుతున్నాయి. నిపుణులైన వైద్యులు, ఇతర సిబ్బంది, ఈ పరికరాల సమకూర్పు, వైద్యాలయ స్థాపన, ప్రభుత్వ పాలసీలు, సమాజంలో అందరికీ లోపిస్తున్న మానవతా విలువలు అన్నీ కలసి వైద్యాన్ని సేవారంగం నుండి లాభార్జన రంగంగా మరల్చినాయి. ప్రాణం అత్యంత విలువైంది కనుక తప్పనిసరి పరిస్థితులలో సామాన్యుడు కూడా వైద్యంకోసం దోపిడీకి గురికావలసి వస్తుంది. వైద్యాన్ని సేవగా చేయాలంటే వైద్యాలయ స్థాపన, పరికరాలు ప్రజలనుండి వితరణగా రావాలి. వైద్య సిబ్బంది మానవతా విలువలతో సేవలందించాలి.

నైతిక విలువలతో, మానవతా దృక్పథంతో లాభాలపై అత్యాశకాక నామమాత్రపు రుసుములతో వైద్యమందించాలని ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంకల్పించింది. హైదరాబాద్ నడిబొడ్డున అంబర్‌పేటలో అర ఎకరా స్థలంలో సూపర్ స్పెషాలిటీ వైద్యాలయం నిర్మించబడుచున్నది. సామాన్యునికి సైతం అందుబాటులో ఆధునిక వైద్యం అందించాలనే ఈ మహదాశయానికి ధన్వంతరి సభ్యులం దరూ వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిస్తున్నాము.
సభ్యులు ఈ క్రింది విధంగా పాల్గొనవచ్చు.

**డిఎఫ్ఐ నిరామయం ట్రస్ట్ :** లాభాపేక్ష లేని, స్వతంత్ర సేవా సంస్థ ద్వారా ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వైద్య సేవలందిస్తుంది. సభ్యులు ***ఈ సంస్థకిచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ సెక్షన్ 80(జి) మినహాయింపు కలదు.***

1) **ఒక చదరపు అడుగు :** 1 చదరపు అడుగు నిర్మాణానికి దాదాపు రూ.2000/-లు అవసరమౌతాయి. సభ్యులు కనీసం ఒక చదరపు అడుగు కాని, దాని బహుళ సంఖ్యలలో గాని విరాళమందించవచ్చు. దాతల పేర్లు రిజిస్టర్‌లో నమోదు చేయబడతాయి.

2) **పోషకులు : రూ.1.00 (ఒక) లక్ష దాతలకు** 10 సంవత్సరాల వరకు వైద్యసేవలలో వసతి రుసుము, ఔట్ పేషెంట్ రుసుము, ల్యాబ్ పరీక్షల రుసుము, ఇన్ పేషెంట్ విభాగంలోని సేవలరుసుములలో **5% రాయితీ కల్పించబడుతుంది.** దాతల పేరు / వారు సూచించిన పేరు కామన్ బోర్డుపై వ్రాయించబడుతుంది.

3) **రాజపోషకులు : రూ.5.00 (ఐదు) లక్షల దాతలు :** దాత కాని, దాత సూచించిన పేరు కాని ఇన్ పేషెంట్ రూమ్‌పై వ్రాయించ బడుతుంది. దాత, వారి కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ వైద్యసేవలలో పైన పేర్కొన్నట్టు 5% రాయితీ 15 సంవత్సరాల వరకు అందించబడుతుంది.

4) **మహారాజపోషకులు : రూ.50.00 (యాభై) లక్షలు :** ప్రతి అంతస్థులో ఒక విభాగానికి దాత / దాత సూచించిన పేరు వ్రాయించ బడుతుంది. దాత / దాత కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ వైద్యసేవలలో 10% రాయితీ 20 సంవత్సరాల వరకు కల్పించబడుతుంది.

5) **చక్రవర్తిపోషకులు : రూ.1.00 (కోటి)** దాత / దాత సూచించిన పేరు హాస్పిటల్ ఒక అంతస్తుకు వ్రాయించబడుతుంది. దాత/ దాత కుటుంబ సభ్యులు ఐదుగురికి మించకుండ పై వైద్యసేవలు 15% రాయితీ 20 సంవత్సరాల వరకు కల్పించ బడుతుంది. ♣ **డిఎఫ్ఐ హాస్పిటల్ నిర్మాణము పూర్తి అయిన పిమ్మట వైద్యపరికరాలు కూడా విరాళంగా ఇవ్వవచ్చు.**

ధన్వంతరి సభ్యులందరూ తమ తమ శక్త్యానుసారము పై విధాలుగా పాల్గొని ఒక మహోన్నతమైన మానవతా సేవా కేంద్రం స్థాపన, నిర్వహణలో భాగస్వాములు కావాలని విన్నవిస్తున్నాము. **"సర్వే సంతు నిరామయా:"** అన్న ఆర్ష సూక్తిని సాకారము చేయడానికి మనవంతు కృషి చేద్దాము.

**హాస్పిటల్ నిర్మాణము** పనులు ప్రారంభమైనాయి. పూర్తి సౌకర్యాలతో హాస్పిటల్ వైద్యసేవలందించే దిశగా కృషి చేస్తున్నాము.

ఇతర వివరములకు క్రింది ఇచ్చిన నెంబర్ల నందు సంప్రదించగలరు

**93471 23079, 93471 23078, 98491 59713, 93471 23076**

**BANK DETAILS :** Name of Beneficiary: **DFI NIRAAMAYAM** A/c Number : **555702010002167** IFSCode : **UBIN0545627** Name of the Bank & Branch : **Union Bank of India, Dilsukhnagar, Hyderabad.**


డా. పంతంగి కమలాకర శర్మ
ఫౌండర్ / మేనేజింగ్ ట్రస్టీ | 93910 56404

# DHARANI SHELTORS PRIVATE LIMITED

We are glad to inform that Dharani sheltors Private Limited, a real estate wing of Dhanwantari Foundation International floating a venture **DHANWANTARI SRI KANAKADURGA AGRAHARAM PHASE-2** at Perakalapadu near to Vijayawada.



## HIGHLIGHTS

- Venture is Located at perakalapadu under Kanchikacherla Mandal, Vijayawada, Krishna District
- Layout is duly approved by CRDA & AP RERA
- Adjacent to outer ring road of Amaravathi
- Very Near to Hyderabad Highway
- Ready for construction of house
- Within the reach of Educational Institutions and Temples

## PROPOSED AMENITIES

- 60 & 40 feet wide damber roads with central divider on 60 feet road
- Gated community with compound wall, Community Hall, over Head water tank, Under ground drainage, Street lights, Road side Foot paths & Greenery development
- Proposal for walking track and Children park


## TERMS OF PAYMENT

- Plot are available for DFI Premier life members with reasonable cost
- Cost of the plot @ Rs.6500/- per Sq.yard including layout and develpoment charges.
- Registration charges are applicable as per Govt. norms
- 50% of plot cost is to be paid as advance at the time of allotment
- Balance land cost ,Registration charges and development charges are to be paid at the time of registration
- In case of corner plot ,total land cost is to be paid at the time of allotment. Registration, Development charges can be paid at the time of registration
- Annual maintenance charges to be paid from the date of registration
- Plots are available for immediate registration

## Details for remittance

**DHARANI SHELTORS PRIVATE LIMITED, A/C NO. 327601010220111, IFSC CODE: UBIN0545627,**

For further details, please contact:
Smt. A. Anuradha, Administrator
**@9347123079**
Smt.K.Padma, Head of Marketing
**@ 9347123078**
**Dr. P. Kamalakara Sharma, Managing Director**



# DHARANI SHELTORS PRIVATE LIMITED

Dharani Sheltors Pvt. Ltd. is the Real Estate Wing of Dhanwantari Foundation International (DFI) group of commercial companies. **DHARANI** stands for **"Dhanwantari Foundation International Raghavendra Awass Nirmaan".** This Commercial Organisation has been established with a view to provide shelter to all the Brahmins. With this aim, we have planned to undertake DSPL Ventures in Five important districts of AP & Telangana as under, covering both states in the First Phase.



**Ongoing Brahmin Agraharam Projects in Telangana**

| SHELTOR -1 | SHELTOR -2 | SHELTOR -4 |
|---|---|---|
| DHANWANTARI SARASWATI AGRAHARAM | DHANWANTARI SRI GURU RAGHAVENDRA AGRAHARAM | DHANWANTARI SRI LAKSHMI AGRAHARAM |
| SIDDIPET (TELANGANA STATE) | MAHABOOBNAGAR - Near Jadcherla (Telangana) | MAHABOOBNAGAR - Near Jadcherla (Telangana) |
| 500 & 1000 Sq. Yards plots available for sale | 1000 Sq. Yards plots available for sale<br>500 & 1000 Sq. Yards plots available for sale | 200& 500 Sq. Yards plots available for sale<br>500 & 1000 Sq. Yards plots available for sale |
| **@ Rs. 1500/- per Sq. Yard** | **@ Rs. 1500/- per Sq. Yard** | **@ Rs. 1500/- per Sq. Yard** |
| for Immediate Registration | for Immediate Registration | for Immediate Registration |

**Completed Proejcts in Both States**


| | | |
|---|---|---|
| Mahaboob Nagar Dist. | Near Jadcherla | Dhanwantari Shiridi Sai Agraharam (Sheltor -3) |
| East Godavari Dist. | Near Rajahmundry | Dhanwantari Pavana Gowtami Agraharam (Sheltor 8) |
| KrishnaDist. | Near Vijayawada | Dhanwantari Sri Kanaka Durga Agraharam (Sheltor 7) |

SHELTOR - 3,6,7,8 Ventures completed / Bookings Closed.

## SHELTOR -5 : DHANWANTARI SRI KANAKA MAHA LAKSHMI AGRAHARAM VISAKHAPATNAM- Near Anakapalli (Andhra)

### SOME SALIENT FEATURES OF LAND

- Plots will be allotted to only **Premier Life Member of DFI.**
- Registrations are in Process. Already Registrations completed for **401** plots
- Land is abutting Chennai=Kolcutta NH -16 ( NH-5) and covered under Master Plan of VUDA
- Narisingabilly village is having Railway Station. Nearest Major Yelamanchili Railway Station is located at a distance of about 7 KMs.
- Proposed Central University, Visakha Steel Plant, Duvvada Export Processing Zone, Gangavaram Port, Coastal Corridor etc. are located at a distance of about 20 minutes drive
- International IT Companies like IBM, Micro Soft, Apple and film industry etc: are coming up around Vizg.
- Layout will have perimeter fencing and roads will be 40' width.
- Cost of the land will be Rs. 5000/- per Sq.yard
- Registration, Layout and Developmental charges@ Rs.1000/- per Sq.yard
- Few vacant Plots are available for immediate registration.




### SALIENT FEATURES OF DHARANI SHELTORS

- ☆ 20% of Profit will be transferred to Dhanwantari Foundation International Charitable Trust for development works like Establishment of Edn. Institutions, Hospitals etc., and for establishing World wide Network.
- ☆ Plots will be allotted by selection ☆ Most of the plots will be East & West facing.
- ☆ Dimensions for plots will be fixed as per the concerned DTCP / UDA norms.

### TERMS OF PAYMENT

a) 50% of the plot cost at the time of booking for common Plot.

b) Remaining 50% + Registration Charges + Applicable DTCP/UDA Approval charges+ Developmental Charges before Registration.

c) 100% of plot cost at the time of Booking for Corner Plots

(Registration charges + Applicable DTCP/UDA Approval charges+Dev.charges before Registration)

For details contact

Smt. Akella Anuradha, Administrator - DSPL @ 93471 23079

Smt. K. Padma, Head of Marketing @ 93471 23078

**2-3-693 / 4, Between D'Mart and Alicafe Road, Vaddera Basthi, Amberpet, Hyderabad - 13**

**Dr. P. Kamalakara Sharma**
Managing Director




# SRI GOUTAMI NITYANNADANA TRUST

Mira Chetan, Hill Bypass Kharkadi, Haridwar -249401

శ్రీ గౌతమి నిత్యాన్నదాన ట్రస్ట్, హరిద్వార్

sarmavasu@gmail.com

www.telugusatram.org

9927687899,
9634717899, 9219345917

(Regd. No. 225/2019)

| G. Vasudeva Sharma | G. Padmaja Rani | V.Lakshmi Ranjan | V.Saraswathi |
|---|---|---|---|
| Managing Trustee | Secretary | Trustee | Trustee |

అన్ని దానాలలో కెల్ల అన్నదానం మిన్న — 9634717899

**సప్త మోక్ష పట్టణమైన హరిద్వార్‌లో తొలితెలుగు నిత్యాన్నదాన సత్రమైన మన శ్రీ గౌతమి అన్నదాన సత్రమునకు సొంత భవననిర్మాణం కొరకు సంకల్పం చేయడం జరిగింది.**

ఈ భవన నిర్మాణంలో దాతలందరూ ముందుకు వచ్చి భూరి విరాళములు ఇచ్చి సహకరించగలరు.

ఈ కలియుగంలో దానమునకు విశిష్టమైన ఫలితాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా గోదానం, కన్యాదానం, అన్నదానం, సువర్ణ దానం, భూదానం మొదలైనవి.
అన్నదానం వలన ఆయుర్వృద్ధి, భూదానం వలన శాశ్వతకీర్తి కలుగును.

యాత్రలకు వచ్చే భక్తులకు, సాధు సంతులకు, బ్రాహ్మణులకు నిత్యము మేము అన్నదానము చేస్తున్నామని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాము. ఇప్పటివరకు అన్నదానం అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నాము. దానివల్ల ఆర్థికంగా భారంగా మారినది. అదే మన సత్రమునకు సొంత భవనం ఉన్నట్లయితే ఇంకా ఎక్కువగా అన్నదానము నిర్వహించడానికి అవకాశం ఉంటుంది.
కాబట్టి సహృదయులు మన సత్రమునకు సొంత భవనము కొరకు విరివిగా విరాళములు ఇవ్వవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

గంగానదికి దగ్గరలో నాలుగు అంతస్తుల భవనం 36 గదులతో భవనం నిర్మాణం కొరకు.

ఒక గజం భూదానం
రూ 91,116/- విరాళము ఇచ్చిన
దాతలకు పుష్కరకాలం పాటు
సంవత్సరానికి
మీరు కోరిన 5 రోజులు ఉచిత వసతి,
భోజన సౌకర్యములు కల్పించబడును.

ఒక గది నిర్మాణం కొరకు
రూ 5,55,111/- విరాళము ఇచ్చిన
దాతల పేర్లు శిలాఫలకం పై
ముద్రించబడును.
దాతలకు పుష్కరకాలం పాటు
సంవత్సరానికి మీరు కోరిన 21 రోజులు
ఉచిత వసతి, భోజన
సౌకర్యములు కల్పించబడును.

Sri Goutami Nityannadana Trust
+91 96347 17899

9634717899@okbizaxis

**గమనిక: విరాళములు ఇచ్చే దాతలకు 80G పన్ను మినహాయింపు వర్తిస్తుంది.**

SRI GOUTAMI NITYANNADANA TRUST
HARIDWAR

Union Bank of India — A/C No: 1226 111 0000 5075, IFSC CODE: UBIN0534218

Canara Bank — A/C No: 1200 2655 2628, IFSC CODE: CNRB0018735

శ్రీ గౌతమి నిత్యాన్నదాన ట్రస్టు

telugusatram

YouTube

DONATION EXEMPTION UNDER SEC 80G OF INCOME TAX ACT 1961 REG NO AAYTS4708FE20214 VALID UP TO 2025




**Dhanwantari Chamundi Agrahara near Bangalore is a prestigious project taken up by DFI Ventures Ltd, the Investments and Real Estate Wing of DFI Group of Companies. This is the first venture taken up by DFI outside the Telugu States of Andhra Pradesh and Telangana. DFI has so far taken up Real Estate Ventures successfully at Rajahmundry, Visakhapatnam, Vijayawada and Tirupathi of Andhra Pradesh and at Siddipet & Jadcherla of Telangana State. DFI is now entering into Karnataka State, tying up with M/s. Essenn Infra Township Pvt. Ltd., the firm which has already executed more than 20 projects, sold about 20,000 Residential plots and now taking up this mega 450 acre residential township titled "Silver Kites".**

## Salient Features

- The Site is located on the Bangalore–Hyderabad National High way on the Bangalore outskirts at a distance of 17 KMs from DEVANAHALLI on SH-35 towards Shidlaghatta from Jangama Kote Circle.
- It will be a 20 minute drive from the Kempa Gowda International Airport, 20 Minute drive from Hoskote Industrial Area, 20 Minute drive from ITIR – Information Technology Investment Region, joint venture of Central and State Governments which would bring 20 Billion Dollar investment, create 4 million direct and indirect jobs and also generate 40 billion dollar revenue annually when developed in 10,500 acres of land in two phases.
- The site is ideally located close to the BMRDA Nandagudi Township and in proximity to Aero Space SEZ of around 918 acres & Hardware Technology Park of around 400 acres.
- 3 KMs from the famous 100 acre Bangalore University between Kolar and Devanahalli.
- 30 minutes from Whitefield-ITPL. ◆ India's first Nano Park is also located near Devanahalli.
- Manipal Education is setting up a 200 acre university Campus there.
- Over 55 Multinational IT companies have shown interest in the BIAL (Bangalore International Airport Ltd) Investment Region, a mammoth 12000 acre project.
- Infosys Technologies has signed an MOU for a 40 acre unit at Devanahalli with a proposed investment of Rs.700 crores and creating 12,000 jobs.
- The site is near to Nadipinayakahalli, the birthplace of the legend Sri Narayana Murthy, CEO Infosys.
- Proximity to India's first International Finance City (IFCI) close to Bangalore International Airport
- 22Kms from the world famous Tourist spot " Nandi Hills". National cricket academy's proposed Australia Brisbane Model Cricket stadium by spending 100 cr. is within 10 kms. Proposed golf course with international standards is coming up in 250 acres near our layout.

**Latest developments of Chamundi Agrahara in Bangalore** : ◆ **We are happy to inform that we obtained duly approved DTCP Layout Permission Vide Proceeding No. DTCP-03-BLR/CDR/LAY/2022-23 dt:18-08-2022.** ◆**RERA approval is obtained vide ACK/KA/RERA/1254/465/PR/161122/006527** ◆Futher, Hydro geological survey of land is completed. ◆The ready to use refurbished container site office has been established at the project site. Entrance structure with Security surveillance system is fully established at site (except the road part). All round peripheral boundary wall for the layout land and grading of high earthen mounds in the layout portion is completed to facilitate road formation. Clonstruction of artificial water body in the layout by impounding rain water is partially completed.◆The activity of plots registration will commence soon.

**AMENITIES PROPOSED** ◆ Main Roads with 60' width and internal roads with minimum of 30' width ◆ 7 star club house with Swimming Pool, Gymnasium, Tennis Court, Golf Court, Basketball Court, Amphitheatre, Bowling Alley, Spa, Mini AV Room etc. ◆ League Size Cricket Stadium. ◆ 24/7 security with Gated Compound Wall. ◆ 5 Acres of Engineered Lake. ◆ Lush Green Parks and Gardens. ◆ In-house Maintenance of the Township. ◆ Children playground. ◆ Open space for Civic amenities. ◆ International School. ◆ Bhagavan Shirdi Sai Baba Mandir.

**Latest Technology And Techniques Adopted.** ◆ Roadside Tree Plantation (Tree Lined Avenues).
◆ Underground Electric & Telephone Cabling. ◆ Underground Drainage (UGD). ◆ Storm Water Drains.
◆ Rain Water Harvesting. ◆ Sewage Treatment Plant.
◆ Ground level reservoirs and Overhead tanks with 10 lakh litre capacity.

**PLOT DIMENSIONS :** 30' X 40', i.e. 1200 Sq. Ft / 133.33 Sq. Yards 30' X 50', i.e. 1500 Sq. Ft / 166.66 Sq. Yards 40' X 60', i.e. 2400 Sq. Ft / 266.66 Sq. Yards

**COST OF PLOT : RS. 1500/- per Sq.ft.** Site Registration Charges Extra

## TERMS OF PAYMENT

Rs. 12,000/- on Plot Booking (To be adjusted towards AMC – Non-refundable in case of cancellation).

* 50% of the plot cost within 1 Month / after site visit whichever is earlier. Balance 50% at the time of Registration.
* 100% payment at the time of booking/within one month in case of corner plot.
* Extra 5% on plot cost in respect of corner plots and east facing plots.

**The remittances can be made to the account of M/s. DFI Ventures Ltd., Union Bank of India, Dilsukhnagar Branch, Hyderabad, A/c No. 555701010050250, IFSC Code UBIN0545627**




*For further details, members may please contact*
*Smt. Akella Anuradha Administrator : DFI Ventures Ltd . @ 93471 23079*
*Smt. K. Padma, Head of Marketing @ 93471 23078*

Admin Office : 2-3-693 / 4, Between D'Mart and Alicafe Road, Vaddera Basthi
Amberpet, Hyderabad - 13 Ph: 27551914, 27551915, 27552484

BANGALORE Office: No. 23, 5th Main, Sarvabhoumanagar, Near Raghavendra Swamy Muth,
Chikkalsandra, Bangaluru- 61, Landline: 080- 26296226
Mob.: 96327 86238, 88921 87095

DR.P. KAMALAKARA SHARMA
Managing Director


Opening
Shortly
DFI HOSPITALS
DFI HOSPITALS
DFI HOSPITALS
Abode of Holistic Health Care



## Who Are We?

Dhanwantari Foundation International (DFI) believes the greatest form of prayer is ***being healthy***. Named after the god of medicine, healing and health - *Dhanwantari,* DFI Hospitals delivers Ethical Health Care to Members of Society with passion and sympathy.

**Vision:**

**Holistic health care of body, speech and mind for true prosperity**

**Mission:**

**Affordable health care for all**

### A New Beginning:

With an objective to bring the best medical services to people, Dhanwantari Foundation International takes immense pride in announcing the launch of a Super Specialty Hospital, located right in the heart of the city at:


2-3-693, D Mart- Alicafe Road, Amberpet, Hyderabad 500 044.


**Distinct Features**

- The hospital will be spread across half an acre of land (2420 sq.yds.)
- It shall be launched in less than a span of one year.
- Affordable cost to even middle class society with top class medical facilities.
- All types of diagnostic services will be provided.

### Basic medical services offered

All the medical services right from basic to advanced delivered by the best in class






## *Investment*

***Financials :***

- ***The Project outlet is 150 cr***
- ***Cost of Civil Works and Infrastructure is 50 cr***
- ***Cost of Equipment is 50 cr***
- ***Major operational expenditure & maintenance is 20 cr***
- ***Cost of Land is 30 cr***

## Important updates

***Approvals :***

**Required GHMC approvals obtained.**

- Project coming up with 2 underground (Cellars) & Top 5 floors. Each with about 10,000 sft. Totally 70,000 sft.
- Borewell is dug. Obtained about 5” water at a depth of 650 ft.
- Excavation work completed.
- As per Vastu from southwest corner Column erection work started.
- Entire Excavation of 2 Cellars (30 feet) completed.
- Erection of 50 columns completed.
- Total retaining wall erection completed.
- Plinths beam, floor laying and ramp is completed.

First floor roof work also completed

Rs. 20 cr has already been invested towards purchase of land resource to initiate construction of the facility Architecture designs are finalized.

About 15 crores is spent on excavation & steel, cement,sand, footings etc.,

**Hospitals with basic services will start functioning as soon as two cellars and two floors are constructed**

***For further information please contact***

Smt. Anuradha Akella
Administrator | 93471 23079

Smt. K. Padma
Head of Marketing | 93471 23078

Dr. P. Kamalakara Sharma
Managing Director | 93910 56404

# DFI LANDS DEPARTMENT

The developments in respect of land are informed to the members through this magazine regularly.

**Ananthasagar**

Members can now go to interior areas by compacted motorable road. Google view of the Ananthasagar area could be viewed on https://www.google.co.in /maps /place /DFI+ Saraswati+ Agraharam. The roads made in the land are clearly visible in the satellite image usually taken from a height of 677 km. and 765 km. from Earth's surface.

**Midjil—**

The roads are laid connecting Sheltors –II, III & IV plots from Mallapuram side to Madaram and also connecting GCMS'agricultural plots. The goshala is also well connected with roads and the mango garden is well developed along the line of the road.There is electrical connection to the area.

**Revised Rates of Plots in Midjil—**

There are some plots for sale. The rates of plots located in Mallapuram, Madaram/ Kothur area in Midjil Mandal, Mahaboob nagar Dist covering Sheltor –II, Sheltor –III and Sheltor –IV are likely to be revised shortly.

**Midjil—Goshala**

The Goshala at our Midjil land is fully functional with cows under the supervision and care. The Goshala is full-fledged with provision of fodder and storage facility.

**Punyakshetram –Rajahmundry**

We have taken up works to keep the Venture in a neat and good condition and we have cleaned the land by removing the bushes. The venture is intact in all respects. Our watchman is stationed to keep 24 hours vigil and the site supervisor visits everyday.

**Narasingabilli—Visakhapatnam**

**The following works are in full swing at Narasingabilli (VIZAG) Layout**

1. Two transformers installed
2. Electric poles erection work completed
3. Electrical wiring work completed and power supply given
4. Street lights work is done
5. Avenue plantation works are completed
6. All BT road work is completed
7. Park Walls white wash completed
8. All Development works are completed.
9. Weedicides spraying work is going on the roads regularly to control growth of grass.
10. Compound walls are constructed and gates are fixed to all parks

**TIRUPATI**

- ⋆ Layout Development Works such as Laying of internal and external roads, water and electric supply lines erection, utililities and amenities, overhead tank for water storage, rain water harvesting pits, avenue plantation, development of parks, sewage lining, compound walls etc., as per TUDA norms are in progress. The compound wall for layout is also under consideration.

**DEVELOPMENT AND MAINTENANCE**

As the members are not regularly paying the maintenance charges it is dificult for the organisation and burden on the finances . Hence it is decided that Plot owners only to manage the same on their own. DFI will only take up the property protection service if the member pays the service charges.

For the information of the members, we furnish the details as under:

**DHANWANTARI AGRAHARAM**

**Property Protection service charges from January 2023 onwards**

**A) Members owning Farm lands and Residential Plots:**

1) Acres (1.24 guntas farm land at Midjil and 22 guntas farm land + Residential plot of 1000 sq.yds.) at Ananthasagar .. Rs.8,000/-per annum

2) Acres (1.22 guntas farm land + Residential plot of 1000 sq.yds.) at Ananthasagar.. Rs.6,000/- per annum

3) Acre ( 22 guntas farm land + Residential plot of 1000 sq.yds.) at Ananthasagar.. Rs.4,000/- per annum.

**B) Owners of Residential Plots**

1) Above 500 sq.yd. upto and inclusive of 1,000 Sq.Yds Rs. 2,000/- per annum (Donor-I)

2) 500 sq.yd plots Rs. 1,000/- per annum (Donor-II)

3) Less than 500 sq.yd. Rs. 500/- per annum ( Carved out of D-I & D- II)

**SHELTORS & ASSOCIATED COMPANIES**

**Property Protection service charges from January 2023 onwards**

A) Ananthasagar & Midjil

1) Aboe 500 Sq.Yds and upto and inclusive of 1,000 sq.yd ..Rs.2,000/-per annum
2) 500 sq.yd. ..Rs. 1,000/- per annum
3) Less than 500 sq.yd. ..Rs. 500/- per annum

The Property protection service charges is on yearly basis. Members are requested to pay the amounts accordingly.

**NARSINGABILLY— VISAKHAPATNAM**

We wish to inform the members/owners to safeguard their interests from encroachments and illegal occupations by unscrupulous elements and also to protect all the installations and plantations and DFI will Provide Property Protection Service other facilities. are extended only to those who pay service charges as above and those who fail to pay will have to take care of their holdings by themselves & DFI will have no responsibility whatsoever.

All the Plot Owners of Dhanwantari are requested to cooperate by depositing immediately the property protection service charges applicable as mentioned above. Our staff will be contacting you and we extend our service for collection of cheque from you.

**For Online Transfer - Bank Account Details :**

1. **Dhanwantari Agraharam**: NAME OF ACCOUNT : DHANWANTARI AGRAHARAM BANK : UNION BANK OF INDIA, BRANCH : DILSUKHNAGAR, HYDERABAD ACCOUNT NO : 555701010050047 IFSCODE: UBIN0545627
2. **Sheltors / Associated Companies:** NAME OF THE ACCOUNT : DHARANI SHELTORS PRIVATE LIMITED BANK: UNION BANK OF INDIA, BRANCH : DILSUKHNAGAR, HYDERABAD,ACCOUNT NO : 32760101022011, IFSC CODE : UBIN0545627
3. **Narsingabilly-Visakhapatnam Venture:** NAME OF THE ACCOUNT : DFI NIRMAAN PVT.LTD. BANK: UNION BANK OF INDIA, BRANCH : DILSUKHNAGAR, HYDERABAD, ACCOUNT NO : 555701010050247, IFS CODE : UBIN0545627

For further details you may contact

**94412 36919, 76708 21088**

---

## డిఎఫ్ఐ 'భవ్య'(బ్రాహ్మణ వృద్ధాశ్రమం)

**ధన్వంతరి భవన్స్, రాఘవేంద్ర హిల్స్, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, హైదరా బాద్ -5**

అభివృద్ధిపథంలో పయనించే పిల్లలు అందుబాటులో లేక పెద్ద వారైన తల్లిదండ్రులు తమ వార్ధక్యాన్ని ఎక్కడ గడపాలో తెలీక వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు.ఈ నేపథ్యంలో *ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్* తన ఆశయాలలో భాగంగా "భవ్య" పేరిట వృద్ధాశ్రమాన్ని 2012 నుండి నిర్వహిస్తోంది. పిల్లలు తమ తల్లిదండ్రుల బాధ్యతను విస్మరించకుండా, ట్రస్టు రక్షణలో వృద్ధాప్యాన్ని ఆనందంగా, ఆహ్లాదంగా గడపడానికి తగిన ఏర్పాట్లతో సిద్ధంగా వుంది.

**వృద్ధాశ్రమం(భవ్య)కల్పించే ఏర్పాట్లు**

∗ ఏసి గదులు, సాధారణ గదులు, హాలు **(Dormitory) & (Day Care)** ∗ నడవడానికి వీలుగా విశాలమైన ప్రాంగణం ∗ అనుబంధ సంస్థగా సకల వైద్య సదుపాయాలు కలిగి వున్న శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్స్ ∗ఉదయం గం.8.00 నుండి గం. 9.00 వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనము గం.12.30 నుండి గం.2.00 వరకు, సాయంత్రం గం. 4.00 నుండి 5.00 వరకు టీ, రాత్రి భోజనము గం. 7.30కు. ∗ రోజూవారీ (Day Care) వారికి కూడా పలహారం, భోజనం, టీ, రాత్రి భోజనము పైన చెప్పిన సమయాలలోనే అందించబడును. ∗ టీవీ మరియు న్యూస్ పేపర్

వివరాలకు: సెల్ నెం. 80746 51663 / 93471 23086

**ధన్వంతరి సభ్యులకు మనవి**

**1)** వృద్ధాశ్రమంలో చేరిన వారు ట్రస్టు యొక్క నియమ నిబంధనలు పాటించాలి. మంచి ప్రవర్తనతో పాటు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వుండవలసి వుంటుంది. వీటికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై ట్రస్టుదే తుది నిర్ణయం.

**2)** ఆశ్రమంలోని వృద్ధుల సుఖ సంతోషాలలో పాలు పంచుకుంటూ, పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర వేడుకలు నిర్వహిస్తూ 'భవ్య' వృద్ధాశ్రమంతో బంధాన్ని, అనుబంధాన్ని పెంచుకోమని, వృద్ధులకు ఆసరాగా నిలవమని ధన్వంతరి సభ్యులకు ఆహ్వానం పలుకుతున్నాము. 'భవ్య' వృద్ధాశ్రమంలోని వారి పుట్టినరోజులను మీరే నిర్వహించవచ్చు, ఇంకా రోజువారి భోజన సదుపాయాలు సమకూర్చి వారిలోని తృప్తిని చూడవచ్చు. పెద్దలకు సేవ చేసిన సంతృప్తి మీరు పొందవచ్చు.

**BANK PARTICULARS**

**Name of beneficiary** : Dhanwantari Foundation International Bhavya
**A/c No.** : 110092926830, **IFSC :** CNRB0001178
**Bank** : Canara Bank, Rajendranagar

**Note :** For Details About Corpus fund, Refundable Deposit, Monthly Maintenance Charges, Donations etc., Please Contact : Sri N. Rama Mohana Rao, Administrator @ 94415 85999.

**Dr. P. Kamalakara Sharma,**
**Managing Trustee**




సగ్గు బియ్యం కిచిడీ ఆరోగ్యకరమైనదే కాదు సులభంగా చేయవచ్చు కూడా. సాబుదాన, దీనినే సగ్గు బియ్యం అని కూడా అంటారు . సగ్గు బియ్యం కిచిడీ భారతీయ సంప్రదాయ వంటకాల్లో ఒకటి. నార్త్ ఇండియా ప్రాంతంలో శివరాత్రి, నవరాత్రులు అయిన హిందూ పర్వదినాల్లో ఉపవాస సమయం లో ఎక్కువగ తీసుకుంటారు. అనేక చోట్ల ఉదయం అల్పాహారంగా చేసుకుంటారు. దేవాలయాలలో ఈ పదార్థాన్ని నైవేద్యంగా కూడా నివేదిస్తారు తక్కువ సమయంలో చేసుకునే రుచి కలిగిన వంటకం ఇది.

భారతదేశం ఎన్నో నోరూరించే మరియు అత్యంత పోషక విలువలు కలిగి ఉండి, ఆరోగ్యాన్ని అందించే ఎన్నో వంటలకు పుట్టినిల్లు. అలాంటి ఎన్నో అత్యంత ప్రసిద్ధి చెందిన భారతీయ వంటకాల్లో, కొన్ని వంటలు కేవలం వాటి రుచి వల్ల మాత్రమే కాకుండా భారతీయ ప్రజల సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలవటం వలన కూడా ఎంతో ప్రసిద్ధి చెందాయి. అటు వంటి అమృతపు వంటల వరుసలో "సగ్గుబియ్యం కిచిడీ" కూడా ఒకటిగా నిలిచింది.

## సగ్గు బియ్యం అంటే ఏమిటి?

'సగ్గు బియ్యం కిచిడీ' తయారుచేసే విధానాన్ని చూసే ముందు, సగ్గుబియ్యం గురించి కొన్ని విషయాలను తెలుసుకుందాం. సగ్గు బియ్యాన్ని ముఖ్యంగా కర్ర పెండలం అనే దుంపల యొక్క గుజ్జు (పిండిపదార్థం) నుండి తయారుచేస్తారు. ఇది చూడటానికి తెల్లగా ముత్యాల మాదిరిగా ఉంటుంది. ఇందులో పిండి పదార్థం(స్టార్చ్) ప్రధానంగా కలిగిఉంటుంది.

కేరళలోని ట్రావెన్‌కోర్ రాజ్యాన్ని పాలించిన ఆయిల్యం తిరునాళ్ రామవర్మ మొదటిసారిగా సగ్గుబియ్యాని ప్రవేశపెట్టాడని చెబుతారు. రాజ్యాన్ని పీడిస్తున్న ఘోరమైన కరువు నుండి ప్రజలను రక్షించడానికి ఈ విదేశీ దుంప ఆ సమయంలో ఉపయోగించబడింది. రాజు సోదరుడు బ్రెజిల్ నుండి ఈ పంటను భారతదేశానికి తెచ్చిన వృక్ష శాస్త్రజ్ఞుడు అని చెబుతారు.

సాబుదానా యొక్క మరొక మూల సిద్ధాంతం ఏమంటే ఇది దక్షిణ అమెరికాలో ఉద్భవించిందని మరియు 17వ శతాబ్దంలో పోర్చుగీస్ వ్యాపారులు భారతదేశానికి పరిచయం చేశారని చరిత్ర కారులు చెబుతున్నారు.

## సగ్గుబియ్యం కిచిడీ తయారు చేసే విధానం

సగ్గు బియ్యం ఒక కప్పు
పల్లీలు లేదా వేరుశెనగ పప్పు అరకప్పు
బంగాళా దుంప ఒకటి లేదా రెండు (సగ్గుబియ్యాన్ని బట్టి)
పచ్చిమిర్చి 4 (సగ్గుబియ్యాన్ని బట్టి),
కొద్దిగా జీలకర్ర
ఉప్పు రుచికి సరిపడా.
నెయ్యి అయితే బావుంటుంది. నూనె కూడా వేయవచ్చు(పప్పు నూనెలు)
కొత్తిమీర ఒక గుప్పెడు, కరివేపాకు 2 రెమ్మలు

## తయారుచేయు విధానం

ముందుగా కప్పు సగ్గు బియ్యాన్ని తీసుకొని మంచి నీటితో శుభ్రంగా కడిగి నాలుగైదు గంటలు రెండు కప్పుల(సగ్గుబియ్యం మనిగేంత) నీటిలో నానబెట్టాలి. (మజ్జిగలో నానబెడితే ఇంకా బావుంటాయి. ఉపవాస సమయంలో మజ్జిగ నిషిద్ధం కదా)

స్టౌ పై మూకుడు కానీ పెట్టి వేడయ్యాక వేరుశెనగ గుళ్ళు(పల్లీలు) వేసి సన్నని మంటపై దోరగా మాడకుండా వేరుశెనగ పప్పులోని పచ్చి వాసన పోయేవరకు వేయించుకోవాలి. చల్లారాక పొట్టుతీసి రోటిలో లేదా మిక్సీ జార్‌లో వేయించిన వేరుశెనగపప్పు వేసి మెత్తగా పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. బంగాళా దుంపలను తొక్క తీసి మరీ చిన్న ముక్కలు, మరీ పెద్ద ముక్కలు కాకుండా మధ్యస్థంగా తరిగిపెట్టుకోవాలి. మూకుడులో కొద్దిగా నెయ్యి లేదా నూనె వేసి తరిగిన బంగాళాదుంప ముక్కలను చిన్న మంటపై దోరగా వేగనిచ్చి పక్కన పెట్టుకోవాలి.

స్టౌ పైన వెడల్పాటి దళసరి గిన్నె కానీ మూకుడు కానీ పెట్టి అది వేడెక్కక సన్నగా తరిగిన పచ్చి మిర్చి ముక్కలు, జీలకర్ర, కరివేపాకు వేసి 2 నిమిషాల పాటు వేగనివ్వాలి. ఇప్పుడు ముందుగా నానపెట్టిన సగ్గుబియ్యాన్ని వేసి, ఒకసారి కిందనుంచి పైకి కలిపి తరువాత వేగిన బంగాళా దుంపముక్కలు వేసుకొని రెండు నిమిషాల పాటు కలిసి అందులోనే దంచి పెట్టుకున్న వేరుశెనగ పప్పు పొడి మిశ్రమాన్ని వేసి రుచికి సరిపడ ఉప్పు వేసి కలిపి 5 నిమిషాల పాటు మగ్గనిచ్చి తీసివేయాలి. చివరగా కొత్తిమీర చల్లుకుంటే సరి ఎంతో రుచిగా ఉండే సగ్గు బియ్యం కిచిడీ సిద్ధమయినట్లే. ఇక ఈ సాత్వికాహారంతో మీ ఉపవాస దీక్షను విరమించి మహాదేవుని కృపకు పాత్రులు కండి.





# శ్రీమదాంధ్ర మహాభారతము

గత సంచిక తరువాయి

ఘోర సంగ్రామాలలో జయించరాని బలంతో విక్రమించుము' అని దీవించి గొప్ప సుహృత్ భావంతో చిత్రసేనుడనే గంధర్వ రాజు దగ్గర అర్జునుడు గీతవాద్యనృత్య విద్యలు నేర్చుకొనటానికి ఏర్పాటు చేశాడు. ఈ విధంగా దేవేంద్రుడి దగ్గర అర్జునుడు వుండగా భూలో కంలో ఐదు సంవత్సరాలు గడిచాయి.


తరువాత ఒకానొక రోజు రోమశుడు అనే గొప్పముని ఇంద్రుని కడకు వచ్చాడు. రోమ శుడిని దేవతలందరు అర్చించారు. దేవేంద్రు డితో పాటు అర్ధాసనంపై ఆసీనుడై ఉన్న అర్జునుడిని చూచి, ఆశ్చర్యం పొంది, ఇంద్రు డితో రోమశుడు ఈ విధంగా పలికాడు. 'పెక్కు యుగాలు కోరి దీక్ష వహించి గొప్ప తపస్సు చేసినవారు కూడ నీ కొలువు కూటం చేరుకోలేరు. అది వారికి కూడ సుదూరం. ఒకవేళ ఇంత సుదూరమైన నీ కొలువుకూటం చేరుకొన్నా నీ దయ సంపాదించటం అంత కంటె కష్టం.

అటువంటి స్థితిలో, నీతోపాటు నీ అర్ధా సనం ఎక్కి నీ రెండవ మూర్తియా అన్నట్లు తోచే ఈ మానవుడు ఎవడు? ఎక్కడివాడు?' అని అడుగగా, ఆ మునిశ్రేష్ఠునికి దేవేంద్రుడు ఇట్లా బదులు పలి కాడు.

"ఓ రోమశ మహర్షీ! ఇతడు నరుడనే మహర్షి. భూలోకంలో నా అంశతో జన్మించి నవాడు. ఇతడు మేధావి. కుంతీపుత్రుడు. గొప్ప తేజస్వి, విష్ణుదేవుడి మిత్రుడు. పరమేశ్వరుడు ఈ అర్జునుడిని అను గ్రహించి పాశుపతాస్త్రాన్ని ప్రసాదించాడు. నేనును, దిక్పాల కులతో పాటు ఈతడికి దివ్యాస్త్రాలు ఒసగి ఉన్నాను. ఇప్పుడు ఈతడు తన పరాక్రమ బలోన్నతిచేత నా సంతోషం కొరకు దేవత లకు ప్రయోజనకరమైన కర్తవ్యాన్ని సవిన యంగా నెరవేర్చ నున్నాడు. భూమిని పాతాళం వరకు తొలచటం చేత గర్వం చెందిన సగరసుతులను తన వాడి చూపుల అగ్నిచేత కాల్చివేసిన కపిలుడనే గొప్పముని నారాయణుడయ్యాడు. అట్టి నరనారా యణులు ఆది ఋషులు. వారు విశ్వ శ్రేయస్సును ఒనగూర్చే వారు; దైత్యులను, దానవులను వధించి, భూభారాన్ని తీర్చటానికై అవతరించిన కారణ జన్ములు.

దేవతలకు కీడు చేసిన రాక్షసులు, పాతా ళంలో నివసించేవారు అయిన ఆ నివాత కవచులను మహావీరుడైన ఈ అర్జునుడు అజేయుడై సంహరించగలడు.

ఆ విధంగా నరనారాయణుల మహిమ వివరించి, ఇంద్రుడు రోమశునితో ఇట్లా అన్నాడు : 'మునీంద్రా! నీవు భూలోకానికకి వెళ్ళి ధర్మరాజును చూచి అతడికి, అతడి తమ్ములకు సంతోషం కలిగేటట్లు నా ఒద్ద అర్జునుడు కుశలంగా వున్న వార్త తెలిపి - అర్జునుడు భీష్మ ద్రోణ కర్ణాది మహావీరు లను జయించగల దివ్యాస్త్రాలు పొందాడు. అతడు మీ దగ్గరికి శీఘ్రంగా రాగలడు. చిం తించవద్దు' అని చెప్పుము. నా మాటగా చెప్పి నీవు ధర్మరాజును తీర్థయాత్రలు చేయ నియోగించుము. అట్లా చేస్తే అతడు పాపర హితుడై తిరిగి సమస్త భూరాజ్యం పొంద గలడు. అతడు తీర్థయాత్రలు చేసేటప్పుడు నీవాతనికి సహాయుడివై ఉండుము' అని ఇంద్రుడు రోమశుడిని ఆదేశించాడు. ఇక్కడ, భూలోకంలోఓ ధృతరాష్ట్రుడు వ్యాసు డివలన అర్జునుడు దివ్యాస్త్రాలు సంపాదిం






చాడని తెలిసికొని మిక్కిలి కలవరపాటు చెంది, సంజయుడితో ఇట్లా అన్నాడు.

అర్జునుడు సునసేనాసమేతుడైన దేవేంద్రుడిని ఓడించి, ఖాండవ వనాన్ని ఒంటరిగా దహనం చేశాడు. సముద్రాలచేత చుట్టబడిన భూమండలంలో ఉండే రాజులను అందరిని జయించి ధర్మరాజు చేత రాజసూయ యాగాన్ని మిక్కిలి సామర్థ్యంతో నిర్వహింప జేశాడు. నైసర్గికంగా గొప్ప బలం కల సింహా నికి కవచం తొడిగి (కవచంతో) సత్కరించి నట్లు పరమశివుడితో పాటు దేవతలు అందరు పాశు పతం మున్నగు దివ్యబాణాలిచ్చి అర్జునుడిని సమ్మానించారు కదా! అట్టి శౌర్యధురంధరుడు యోధుడై ఉండగా ఇక పాండవులను మార్కొనేవారు ఎవరుంటారు?

పాండవులు ధర్మం తప్పనివారు; సత్య సంధులు; పరిశుద్ధమైన ప్రవర్తన కలవారు. కనుక వారు దేనిని కోరినా పొందగలరు. ఇతర వీరులు ఎవరైనా సరే పాండవులతో సరిపోలగలరా? అట్టి పాండవు లతో విరోధం వహించి దుర్యోధనుడు తనకున్నూ, తన బంధుమిత్రు లకున్నూ చేతులారా కీడు తెచ్చి పెట్టుకొన్నాడు. పర్వతాలు వజ్రాయుధం దెబ్బకు ఒకవేళ పగిలి పోకుండా ఉన్నప్పటికిని, అర్జు నుడి దివ్యబాణ సముదాయాల చేత మిగులకుండా నశించి పోతాయి. అని అనగా, ఇక శత్రువులసేన ఎట్లా బ్రతుకుతుంది?

ప్రళయ కాలంలో ఉదయించే సూర్యుడి వేడికిరణాలకు చరా చరాలన్నీ మాడిపోయేటట్లు, అర్జునుడి వాడి బాణాలకు దుర్యోధ నాదులు సహించలేని బాధ పొందుతారు అని ధృతరాష్ట్రుడు దుఃఖించగా సంజయుడు ఇట్లా అన్నాడు.

'దుర్యోధన దుశ్శాసనుల అసూయతో పాండవులకు నిండు సభలో కీడు చేయటం విని, వాళ్ళను శిక్షించకుండ, నీ విప్పుడు దుఃఖంతో బాధపడటం తగునా? నీ అశ్రద్ధవలన పాండవులు దుర్యోధనుడు పన్నిన మాయజూదంలో ఓడిపోయి రాజ్యాన్ని వదలి కామ్యకవనంలో ఉన్నారు. అక్కడికి శ్రీకృష్ణుడు పెక్కుమంది రాజులతో కలిసి వెళ్ళి, పాండవులను పరామర్శించి, నీ కొడుకులు చేసిన మోసానికి, ద్రౌపదికి జరిగిన అవమానానికి చింతించి, మిక్కిలి కోపించి 'మీకు కీడు చేసిన దుర్యోధనాదులను నిందించి, ధర్మరాజును హస్తినాపురంలో పట్టాభిషిక్తుడిని కానిస్తాను' అని ప్రతిజ్ఞ చేసి, 'మీకు రాజసూయయాగ సమయంలో ఇంద్రప్రస్థ పురంలో ఏర్పడిన వైభవంకంటె గొప్ప వైభవం కలిగిస్తా'నని ద్రుపద, సృంజయ, కేకయ, ధృష్టద్యుమ్న, బలదేవ, సాంబ, సాత్యకి ప్రభృతుల ముందు పలికాడు. కాని సత్యసంధులైన పాండవులు తాము ఒడంబడిన సమయాన్ని మీరలేమని శ్రీకృష్ణుడి సంరంభాన్ని మాన్పి, అతడిని అర్జునుడికి సారథ్యం చేయుటానికి అంగీకరించుమని ప్రార్థించారు అని విన్నాము. గొప్పవారైన పాండవులు పదమూడేండ్లు గడచిన వెనువెంటనే పదునాల్గవ సంవత్సరంలో శ్రీకృష్ణుడిని ముందు పెట్టుకొని విడువని పూనికతో యుద్ధానికి జగద్విదితంగా ప్రయత్నిస్తారు.




మిగతా వచ్చే మాసం




పుచ్చకాయ ఆరోగ్య ప్రయోజనాలు, ఉపయోగాలు తెలిస్తే దీనిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటారు. ముఖ్యంగా వేసవి సమీపించిందంటే వాటర్ మెలన్ విరివిగా లభిస్తుంది. పుచ్చకాయ ఆరోగ్యానికి అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. వేసవి ఉష్ణోగ్ర తల నుంచి ఉపశమనం ఇస్తుంది. దాహాన్ని తీర్చుతుంది. చాలా మందికి ఇంతవరకే తెలుసు. కానీ దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు తెలిస్తే పుచ్చకాయను తినకుండా ఉండలేరు.

### 1. శరీరంలో నీటి కోసం పుచ్చ కాయ



శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా పుచ్చకాయ సాయపడు తుంది. శరీర ఉష్ణోగ్రతలు నియం త్రణలో ఉండాలన్నా, అవయ వాలు సక్ర మంగా పనిచేయాలన్నా, కణాలకు పోషకాలు అందాలన్నా శరీరంలో తగినంత నీరు ఉం డాల్సిందే. తాగే నీటి ద్వారా, నీటి కంటెంట్ ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరం డీహైడ్రేష న్‌కు గురికాకుండా ఉంటుంది. ఇందుకు సరైనది పుచ్చకాయ. ఇందులో 92 శాతం నీరే ఉంటుంది. పైగా పుచ్చకాయలో క్యాలరీలు తక్కువ. అందువల్ల కడుపు నిండినట్టుగా ఉంటుంది. బరువు కూడా పెరగరు.

### 2. వాటర్‌మెలన్‌లో పోషకాలు పుష్కలం

పుచ్చకాయలో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ ఎ, విట మిన్ సి సహా పలురకాల పోషకాలు ఉన్నాయి. పైగా వీటిలో క్యాలరీలు చాలా తక్కువ. అమైనో యాసిడ్ అయిన సిట్రులైన్ మన శారీరక చురుకుదనాన్ని పెంచుతుంది. విటమిన్ సి, కెరొటి నాయిడ్, లైకోపీన్, కుకుర్బిటాసిన్ సహా పలు యాంటీఆక్సిడెంట్లు పుచ్చకాయలోని పోషకాలు. ఈ సమ్మేళనాలన్నీ ఫ్రీరాడికల్స్‌తో పోరాడేందుకు సాయపడతాయి. ఫ్రీరాడికల్స్ శరీరంలో పేరుకు పోయినప్పుడు కణాలను దెబ్బతీసి డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణమవుతాయి.

### 3. పుచ్చ కాయ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది..

గుండె జబ్బులకు కారణమయ్యే కొలెస్ట్రాల్, బీపీని తగ్గించడానికి వాటర్‌మెలన్‌లోని లైకోపీన్ సహాయపడుతుందని అధ్యయనాలు సూచించాయి. అధిక కొలెస్ట్రాల్ స్థాయి వల్ల కలిగే దుష్ప్రభావాలను కూడా నివారించడంలో లైకోపీన్ సాయపడుతుంది. పుచ్చకాయలో ఉండే సిట్రలిన్ అమైనో యాసిడ్ శరీరంలోని నైట్రిక్ ఆక్సైడ్ స్థాయి పెంచేందుకు దోహదపడుతుంది. ఇది మీ రక్త నాళాలు విస్తరించ డానికి సహాయపడుతుంది. బ్లడ్ ప్రెషర్ తగ్గిస్తుంది.

### 4. పుచ్చకాయలో యాంటీ క్యాన్సర్ గుణాలు

పుచ్చకాయలో ఉండే లైకోపీన్, కుకుర్బిటాసిన్ సహా పుచ్చ కాయలో కనిపించే సమ్మేళనాలు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయని పలు అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా లైకోపీన్ ప్రొస్టేట్, కొలొరెక్టర్ క్యాన్సర్ల ముప్పు తగ్గుతుంది. కుకుర్బి టాసిన్ కణితి పెరుగుదలను నివారిస్తుంది.

### 5. ఇన్‌ఫ్లమేషన్ తగ్గించే పుచ్చకాయ

అనేక దీర్ఘకాలిక వ్యాధులకు మూలమైన ఇన్‌ఫ్లమేషన్ (వాపు, మంట)ను తగ్గించడంలో వాటర్‌మెలన్‌లోని లైకోపీన్, విటమిన్ సీ కలయిక సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ లైకోపీన్ అల్జీ మర్స్ వ్యాధి త్వరగా రాకుండా, అలాగే వచ్చినా ముదరకుండా సాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచించాయి.

### 6. కండరాల నొప్పి నుంచి ఉపశమనం ఇచ్చే పుచ్చకాయ

పుచ్చకాయలో ఉంటే సిట్రులైన్ అమైనో యాసిడ్ కండరాల నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శరీరంలోని నైట్రిక్ యాక్సైడ్ పెంచడం ద్వారా కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త నాళాలు విస్తరించడంలో సాయపడుతుంది.

### 7. పుచ్చకాయతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది

పుచ్చకాయలో అధిక మొత్తంలో నీరు, తక్కువ మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫైబర్ మీ ప్రేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సాయ పడుతుంది. నీరు మీ జీర్ణ వ్యవస్థలోని వ్యర్థాలను బయటకు పంపి స్తుంది.

### 8. కంటి, చర్మ ఆరోగ్యానికి మేలు

పుచ్చకాయలో ఉంటే విటమిన్ ఏ, విటమిన్ సీ వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం కొలాజెన్ తయారు చేయడానికి ఉపయోగపడుతుంది. మీ జుట్టు బలంగా ఉండడంలో దోహద పడుతుంది. అలాగే మీ కంటి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.






ఆనాటి బ్రాహ్మణ మహనీయులు

పురందర దాసు (1470-1564) ప్రప్రథమ కర్ణాటక సంగీత విద్వాంసులు, వాగ్గేయ కారుడు, కర్ణాటక సంగీత పితామహులు. ఇతడు రచించిన కీర్తనలు ఎక్కువగా కన్న డంలో, కొన్ని సంస్కృతంలో ఉన్నాయి. అన్ని కీర్తనలు విష్ణుమూర్తికి అంకితమిస్తూ 'పురందర విఠలా' తోనే అంతం చేశాడు. కొందరి అంచనా ప్రకారం దాసుగారు 4,75,000 కీర్తనలు రచించారు. అయితే అందులో ఒక వెయ్యి మాత్రమే మనకు లభించాయి. పురందర దాసు కీర్తనలు చాలా పుస్తకాలు, వెబ్ సైటులలో ఉన్నాయి. వీటిలో ఇంచుమించు 225 బహుళ ప్రాచుర్యం పొందినవి అచ్చువేశారు. ఇంచుమించు 100 కీర్తనలు ఇంగ్లీషులో అచ్చువేశారు. పురందర దాసు సంఘంలో అన్ని తరగతుల వారికి చెందిన కీర్తనలు రచించారు. ప్రతి కీర్తన భాషా పరంగా, సంగీతపరంగా అత్యంత విలువలు కలవిగా ప్రశంసించ బడ్డాయి.

**జీవితచరిత్ర**

పురందర దాసు సా.శ. 1470లో పూణే సమీపాన గల గ్రామంలో జన్మించాడు. ఇతని తండ్రి వరదప్ప నాయక్ ప్రముఖ వడ్డీ వ్యాపారి. తల్లిదండ్రులు వేంకటేశ్వరుని భక్తులగుటచేత పురందరునికి శ్రీనివాస నాయక్ అని నామకరణం చేశారు. శ్రీనివాసుడు బాల్యంలో సంస్కృతం, కన్నడం చదువుకున్నాడు. తరువాత సరస్వతీ బాయినిచ్చి పెళ్ళి చేశారు. తండ్రి చనిపోయిన తరువాత ఆతని అడుగుజాడ లలో వ్యాపారం చేస్తూ లక్షలకు లక్షలు గడించాడు. మిక్కిలి ధన వంతునిగా గణనకెక్కాడు. పిసినారిగా కూడా ప్రసిద్ధిగాంచాడు. ఒకనాడు పరమేశ్వరుడు భార్యద్వారా జ్ఞానోదయం కలిగించాడు. పిదప తన సర్వస్వం బీదలకు పంచి పెట్టి, కట్టుబట్టలతో విద్యా నగరం (విజయ నగరం) చేరాడు. వ్యాసరాయలను ఆశ్రయిం చాడు. నాటి నుండి శ్రీనివాసులు పురందర దాసుగా దేశం నలు మూలలా హరినామ సంకీర్తనం చేస్తూ తిరిగాడు. సాధారణ భక్తి భావం మొదలుకొని, కీలకమైన తత్త్వబోధ ఆయన కీర్తనలలో కనిపిస్తాయి.

పురందరదాసు తొంబై ఐదు సంవత్సరాలు జీవించి సా.శ. 1564లో కాలధర్మం చెందాడు. పుట్టుకతో మహారాష్ట్ర వాడైనా కన్నడ భాషలో రచనలు చేసి, కన్నడ దేశంలోనే అధిక భాగం గడిపి, కర్ణాటక ప్రజలకు ప్రీతిపాత్రుడైనాడు.

తన వాగ్గేయ కృతులకు ఈయన సమకాలికులికులైన ఆంధ్ర పదకవిత పితామహుడైన అన్నమాచార్యులను గురువుగా భావిం చాడు. వ్యాసతీర్థులు, కనకదాసులు ఈయనకు ఇతర సమకాలి కులు.

**పురందర దాసు , కర్ణాటక సంగీతము**

కర్ణాటక సంగీత సాధనకు పురందర దాసు అనేక శాస్త్రీయ పద్ధ తులు కనుగొన్నారు. ఎన్ని వందల సంవత్సరములు గడిచినా, ఈ నాటికి అవే పద్ధతులను సంగీత భోధనకు ఉపయోగించడం ఒక విశేషం. ఇతను కర్ణాటక సంగీతంలో ప్రధానమైన "రాగ మాయ మాళవగౌళ" పద్ధ తిని అవిష్కరించాడు. ఇతర బోధనా పద్ధతు లైన స్వరావళులు, జంట స్వరాలు, అలంకా రాలు, లక్షణ గీతాలు, ప్రబంధాలు, యుగ భోఘులు, దాటు వరసలు, గీతాలు, సూల దిలు, కృతులు వంటి అంశాలు కూడా కనుగొన్నారు. సాధరణ మానవులు కూడా అనువుగా పాడుకొనుటకు అనువైన జానప దులను కూడా రచించాడు. పురందర దాసు ఒక వాగ్గేయకారుడు, సంగీత అధ్యయన వేత్త, కృతి కర్త. అందుకే అతన్ని "కర్ణాటక

**DFI DEVELOPMENTS**
**DFI MEMBERSHIP as on 27-02-2024**

| | |
|---|---|
| GCM | 446 |
| DONOR - 1 | 370 |
| DONOR -2 | 560 |
| LIFE MEMBER SHIP | 21,488 |
| PREMIER MEMBER SHIP | 2,386 |
| GENERAL MEMBER SHIP | 2,27,512 |
| TOTAL | **2,52,762** |

సంగీత పితామహా'' అని పిలుస్తారు. కర్ణాటక సంగీతంలో మొదటి లాలి పాటను రచించి, శ్రుతులు కట్టినాడు.

## పురందర దాసు, త్యాగరాజు

ప్రముఖ వాగ్గేయకారులు అయిన త్యాగరాజు గారు ( 1767 1847 మే 4 జనవరి 6) పురందర దాసు నుండి ప్రేరణ పొందారని చరిత్రలో చెప్పబడింది. త్యాగరాజు గారు తన రచన ప్రహ్లాద విజయంలో పురందర దాసు గారిని ఈ విధముగా శ్లాఘించారు. పాపములను పారద్రోలు ఆ భగవంతుడు అయిన హరి కీర్తించెద ఎల్లపుడు నేను మదిలోన పురందరుని తలుచుకొని. వీరు ఇద్దరు రాముడు, కృష్ణుడు ఎడల అధిక భక్తి భావం, ఆరాధనా భావము కలిగి వుండెడి వారు. వారి రచనలు ఎంతో సాధారణంగా వున్నాకూడా అంతర్లీనముగా ఎంతో తాత్విక ఆధ్యాత్మికతను కలిగివుండేవి. వారు ఇరువురు నరస్తుతిని చేయలేదు. గొప్ప వాగ్గేయకారులయనప్పటికిని ఏనాడు రాజాశ్రము చేయలేదు, రాజ కానుకలను ఇష్టపడలేదు. పురందర దాసు తమ సమకాలీనుడయిన విజయనగర రాజు అనుగ్రహము, ఆశ్రయమును ఆశించలేదు. అదే విధముగా త్యాగరాజు కూడా మైసూరు, తాంజావురు, ట్రావెన్కోర్ సంస్థానముల రాజుల పిలుపులను తిరస్కరించారు. తమ మనసులోని భావాలను సంగీత రూపంలో వ్యక్తపరిచి జాతిని వుద్ధరించారు.

## సత్కారములు

తిరుపతి తిరుమల దేవస్థానం ప్రచారం, దాసా సాహిత్య ప్రాజెక్ట్ కింద పురందర దాసు సాహిత్య ప్రచారం చేస్తున్నది. పురందర దాసు విగ్రహం అలిపిరిలో తిరుమల పాదాల వద్ద స్థాపించబడింది.

## పురందరుని అంతర్మథనం

పురందర దాసును ఆధునిక కర్ణాటక సంగీతానికి ఆద్యుడుగా చెప్పుకున్నాము కదా! పుట్టుకతో ధనవంతుడూ, పిసినారి అయిన ఆయన పరమ భక్తుడు కావడం వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. పురందర దాసు మహారాష్ట్ర, పూనా సమీపంలోని పురందరగడ్ అనే కుగ్రామంలో జన్మించాడు. ఇది అప్పట్లో విజయనగర సామ్రాజ్యంలో ఉండేది. ఆయన జన్మనామం శ్రీనివాస నాయక్. వారి పూర్వీకులు వజ్రాల వ్యాపారం చేసేవారు. బాగా కలిగిన కుటుంబం కూడాను. పురందర దాసు కూడా అదే వ్యాపారంలో ప్రవేశించి బాగా ధనం సంపాదించాడు. ఆయన్ని నవకోటి నారయణుడు అని కూడా అనేవారు. అయితే మొదట్లో చాలా పిసినారిగా ఉండేవాడు. డబ్బు తప్ప వేరే ఆలోచన లేకుండా ఉండేవాడు. ఆయన భార్య పేరు సరస్వతీ భాయి. ఆమె పరమ భక్తురాలు. దయాగుణం కలది. భర్త లోభ గుణం గురించి తెలిసినా ఏమీ చేయలేకపోయేది.

ఇలా ఉండగా ఒక రోజు ఒక పేద బ్రాహ్మణుడు తన కుమారుడి ఉపనయనం కోసం ధన సహాయం చేయమని శ్రీనివాస నాయక్ దగ్గరకు వచ్చాడు. ఆయన్ని తర్వాత రమ్మంటూ పంపించి వేశాడు. అలా ఆ బ్రాహ్మణుని చాలా రోజులు తన చుట్టూ తిప్పుకుంటూనే ఉన్నాడు కానీ ధన సహాయం మాత్రం చేయలేదు. ఆ బ్రాహ్మణుడు కూడా పట్టు విడువకుండా అలా తిరుగుతూనే ఉన్నాడు. ఆరు నెలలు గడిచాయి. చివరకు ఆ బ్రాహ్మణుడిని ఎలాగైనా వదిలించుకోవాలని తన దగ్గరున్న పనికిరాని రాగి నాణేలన్నీ ఒక కుప్పగా పోసి అందులో అతనికి నచ్చిన ఒక నాణేన్ని తీసుకోమని మళ్ళీ ఎప్పుడూ తిరిగి రావద్దని చెప్పాడు. ఆ బ్రాహ్మణుడు చేసేదేమీ లేక నిరాశతో అక్కడ్నుంచి వెనుదిరిగాడు.

వెళుతూ వెళుతూ సరస్వతి భాయి ధార్మిక గుణం గురించి తెలుసుకొని నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్ళి, ఆమె భర్త తనను చాలా కాలం తిప్పుకుని; చివరకు రిక్త హస్తాలతో ఎలా తిప్పిపంపాడో వివరించాడు. ఆమె ఆ పేద సుబ్రాహ్మణుడి పట్ల తన భర్త ప్రవర్తించిన తీరు విని చాలా బాధ పడింది. ఎలాగైనా ఆ బ్రాహ్మణుడికి సహాయ పడాలనుకుంది. కానీ తన భర్త అనుమతి లేకుండా అతని సొమ్ము చిల్లిగవ్వ కూడా ఇవ్వలేనంది. ఆ బ్రాహ్మణుడు కొద్దిగా ఆలోచించి "అయితే మీకు పుట్టింటి వారు ఇచ్చింది ఏదైనా ఉంటే ఇవ్వండి'' అన్నాడు. అప్పుడామె తన ముక్కెరను తీసి ఆయనకు ఇచ్చింది.

ఆ బ్రాహ్మణుడు అది తీసుకుని నేరుగా శ్రీనివాస నాయక్ దుకాణానికే వెళ్ళాడు. మళ్ళీ తిరిగి రావద్దన్నా ఎందుకొచ్చావంటూ ఆ బ్రాహ్మణున్ని కోప్పడ్డాడు శ్రీనివాస నాయక్. ఆ బ్రాహ్మణుడు శాంతంగా "అయ్యా! నేను యాచించడానికి రాలేదు. ఇదిగో ఈ ముక్కెర తాకట్టు పెట్టి కొంత ఋణం తీసుకుందామని వచ్చాను'' అన్నాడు. ఆయన ఆ ముక్కెర చూడగానే తన భార్యదేనని గుర్తుపట్టేశాడు. ఆ బ్రాహ్మణుడిని అడిగితే అది ఎవరో దాత ఇచ్చిందని తెలిపాడు. ఆ బ్రాహ్మణుడిని మరలా రేపు రమ్మని, ఆ ముక్కెరను జాగ్రత్తగా ఇనప్పెట్టెలో దాచి ఇల్లు చేరాడు శ్రీనివాస నాయక్. తన





భార్యను పిలిచి ముక్కెర ఏదని అడిగాడు. ఆమె పొంతన లేని సమాధానాలు ఇచ్చేసరికి దాన్ని చూపించవలసిందిగా పట్టుబట్టాడు. ఆ పేదబ్రాహ్మణుడికి ఆమే తన ముక్కుపుడక దానం చేసి ఉంటుందని ఆయన అనుమానం.

సరస్వతీ భాయికి కాళ్ళ కింద భూమి కదులుతున్నట్లయింది. నిజం చెబితే భర్త తన్ని ఖచ్చితంగా శిక్షిస్తాడని భయపడింది. మరో ప్రత్యామ్నాయం ఆలోచించక ఆమె ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. ఒక చిన్న గ్లాసులోకి విషాన్ని ఒంపుకొని నోటి దగ్గరకు తీసుకోబోయింది. ఇక తాగబోతుండగా ఆమెకు ఆ గ్లాసులో ఏదో గలగల మని సవ్వడి వినిపించింది. కిందికి దింపి చూస్తే తను బ్రాహ్మణుడికి దానం చేసిన ముక్కెర కనిపించింది. ఆమె తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. ఆమె హృదయం ఆనందంతో, కృతజ్ఞతతో నిండిపోయింది. తన ఇంట్లోని కృష్ణ విగ్రహం ముందు మోకరిల్లి దాన్ని తీసుకుని వెళ్ళి తన భర్తకు చూపించింది. దాన్ని చూసేసరికి శ్రీనివాస నాయక్ కు మతి పోయినంత పనైంది. అది అచ్చం తాను అంగడిలో దాచి వచ్చిన ముక్కుపుడక లాగే ఉంది.

వెంటనే ధృవీకరించుకోవడానికి తన దుకాణానికి వెళ్ళాడు. తను ఉంచిన చోట చూస్తే ఆ ముక్కుపుడక లేదు. ఆయన మాట పెగల్లేదు. తిరిగి ఇంటికి వెళ్ళి అసలేం జరిగిందో చెప్పమని భార్యను ఒత్తిడి చేశాడు. ఆమె జరిగిందంతా పూసగుచ్చినట్లు వివరించింది. ఇదంతా విన్న ఆయన మనసులో సంక్షోభం చెలరేగింది.

తీవ్ర అంతర్మథనం తర్వాత, ఆ బ్రాహ్మణుడెవరో కాదు, సాక్షాత్తూ ఆ విఠలుడే అని తెలుసుకున్నాడు. గత ఆరు నెలలుగా జరిగిన సంఘటనలన్నీ పురందర దాసు కళ్ళముందు కదలాడాయి. తన పిసినారితనం, ప్రవర్తన మీద ఆయనకే అసహ్యం వేసింది. తన భార్య తన కన్నా అదృష్టవంతురాలని అనిపించింది. తనకు ధనం మీద ఉన్న వ్యామోహం వల్లనే భగవంతుని ఈ విధంగా కష్ట పెట్టవలసి వచ్చిందని తలంచి తన దగ్గరున్న సమస్త సంపదలూ భగవంతుని పేర దాన ధర్మాలు చేసేశాడు.

అప్పట్నుంచీ ఆయన శ్రీహరి పరమ భక్తుడయ్యాడు. నవకోటి నారయణుడు, నారాయణ భక్తుడైపోయాడు. బంగారు, వజ్రాల నగలతో అలంకరింపబడ్డ చేతులిప్పుడు తంబురను చేతబట్టాయి. వివిధ రకాల బంగారు హారాలతో వెలసిన మెడలో ఇప్పుడు తులసి మాలలు దర్శనమిస్తున్నాయి. తన దగ్గరకు దేహీ అని వచ్చిన అనేక మంది యాచకులను తిప్పి పంపిన తను ఇప్పుడు ఉదర పోషణార్థం భిక్షమెత్తుతున్నాడు. నలుగురితో పాటు జన్మించి నలుగురితో పాటు మట్టిలో కలిసిపోవాల్సిన శ్రీనివాస నాయక్ పురందర దాసు అయ్యాడు. పుట్టిన కొన్ని శతాబ్దాల తర్వాత కూడా తన కీర్తనల ద్వారా ప్రజల నాలుకలపై నాట్యమాడుతూ ఉన్నాడు. పరసవేది స్పర్శతో రాయి కూడా బంగారమైనట్లు పరమ లోభి కూడా ఆ భగవంతుని కృపతో హరిదాసులకు ఆది గురువయ్యాడు.

*వచ్చేమాసం మరో ఆనాటి మహనీయుని సేకరణతో...*

---

*21వ పేజీ తరువాయి*

ఏది చేసినా శ్రద్ధాభక్తులతో చేయాలి. నీవు ఎంత ఇచ్చావన్నది కాదు, ఎలాంటి భావనతో ఇచ్చావన్నది ముఖ్యం. ఈ దీపదానం లాగానే భక్తిశ్రద్ధలతో చేసే ఇతర దానాలకు పెద్దవైనా, చిన్నవైనా; అంటే భూదానం, గోదానం, సువర్ణదానం, గృహదానం, కన్యాదానం... వీటికెంత మహాత్మ్యమో చెప్పనవసరం లేదు. అంతశక్తి లేకపోతే, వస్త్ర దానం, తృణమో, పణమో, ఫలమో, జలమో, పాలో, నెయ్యో - ఇవ్వగలిగింది యోగ్యుని చూసి శ్రద్ధతో దానం చేసి, తరించడానికి తిరుమలక్షేత్రం మహదవకాశం ఇచ్చింది.

అక్కడ ఇచ్చే దానం, హుండీలో వేసే ధనం కష్టార్జితమూ, తాను ధార్మికంగా సంపాదించినదో, పొందినదో అయి వుండాలి. తప్పుడు పనులు చేసి అక్రమార్జనలో భాగంగా భగవంతునికి సమర్పణ చేసి పుణ్యమా? పాపమా? అన్న ప్రశ్న ఈ రోజుల్లో తలెత్తుతోంది. శాస్త్రం ఈ విషయంలో నిస్సందేహంగా నిష్కర్షగా చెబుతోంది. అలా పాపపు సొమ్ముతో చేసే ఆ దానాలు పాపాన్ని కడిగివెయ్యలేవు. చేసిన పాపానికి ఫలం అనుభవించాల్సిందే... హుండీలో వేసిన దాని ఫలం ఉండకపోదు. పాపిష్టి డబ్బైనా దానిని వదులు కోవడానికి సిద్ధమైనందుకు అంతకు తగినఫలం ఉంటుంది. చేసిన తప్పుకు పశ్చాత్తాపంగా వచ్చినదంతా ప్రాయశ్చిత్తంగా సమర్పిస్తే, భగవదను గ్రహం తప్పక కలుగుతుంది.

*వచ్చేమాసం మరో కథనంతో*

# ప్రకృతి, జీవాత్మ, పరమాత్మ మరియు దైవమాయ

సిహెచ్.ఎస్.ఆర్. శర్మ, 95815 98714

గత సంచిక తరువాయి

"సూన్య ప్రకృతి జడమైనది, మార్పుచెందునది. దీనినుండి జగత్తు ఆవిర్భవించింది. బ్రహ్మము యొక్క ఉన్నత ప్రకృతి (పరాకృతి) యగు చిదాభాసుడు అభాస చైతన్యరూపుడు, జీవురూపుడు. పరాప్రకృతి జగత్తుకు చేతనత్వం కల్పిస్తుంది. పరాప్రకృతి, అపరాప్రకృతి కంటే శ్రేష్ఠమైనది.


పరాప్రకృతి అపరాప్రకృతి కంటే శ్రేష్ఠమైనప్పటికి (స్వప్నములో ప్రాణమున్న జీవి స్వప్నములో జడమైన రాతి కంటే ఉత్తమమైనట్లు) రెండూ కూడా భ్రాంతియే. బ్రహ్మము ఒక్కడే సత్యము.

పైన వివరించిన దానిని 'నీటి కుండలో సూర్యుని ప్రతిబింబాన్ని' ఉదాహరణగా తీసుకొనిన బాగుగా అర్థము చేసుకొనవచ్చును. క్రింది చిత్రమును చూడుము.

కుండ పంచభూతములను (భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము) సూచించును. కుండలోని నీరు మనస్సు, బుద్ధి, అహంకారములను సూచించును. అలా నీటితో ఉన్న కుండ న్యూన ప్రకృతిని లేక అపరాప్రకృతిని సూచించును. నీటిలో సూర్యుని ప్రతిబింబము ఉన్నత ప్రకృతి లేదా పరాప్రకృతిని సూచించును.

సూర్యుడు బ్రహ్మమును సూచించును.

బ్రహ్మము అపరాప్రకృతికి, పరాప్రకృతికి అతీతుడు. విలక్షుణుడు. కుండ, కుండలోని నీరు, సూర్యుడి ప్రతిబింబము మిథ్యయే. బ్రహ్మము మాత్రము సత్యము. పరా అపరాప్రకృతి సంయోగం ద్వారా సకల జీవులు జన్మిస్తాయి. తిరిగి పరమాత్మలో లీనమవుతాయి.




చిత్రపటము 5 : ప్రకృతి, జీవాత్మ మరియు పరమాత్మ

**సూచిక 1 :** నీటితో నిండిన కుండ, భగవంతుని యొక్క అపరా ప్రకృతిని విశ్వస్థాయిలో జగత్తుగాను, వ్యక్తిగత స్థాయిలో దేహముగాను సూచిస్తుంది. భగవాన్ శ్రీకృష్ణుడు తన మాయ (క్రింద వివరించబడినది) ఈ అపరాప్రకృతి ద్వారా పనిచేస్తుంది అని ప్రకటించెను.

**సూచిక 2 :** సూర్యుని ప్రతిబింబము భగవంతుని పరాప్రకృతిని విశ్వస్థాయిలో ఈశ్వరుడుగా, దేహములో జీవుడుగా సూచించును. అయితే ఈశ్వరాధీనములో మాయ వుంటే, మాయ ఆధీనములో జీవుడు వుంటాడు. పరాప్రకృతి దేహంలో అంతర్యామిగా ఉండి, బుద్ధికి చేతనత్వాన్ని కల్పించి, 'నేను - నాది' అనే భావన కల్పిస్తుంది.

**సూచిక 3 :** నీటితో వున్న కుండ (అపరాప్రకృతి) మరియు ప్రతిబింబము (పరాప్రకృతి), ఇవి మాత్రము అన్ని వికారములకు లోనగును. కానీ సూర్యుడికి (పరమాత్మ, బ్రహ్మము, పురుషుడు, భగవానుడు) ఏ వికారములు ఉండవు. ఉండటానికి అవకాశము లేదు.

**గమనిక :** పై ఉదాహరణలో సూర్యుని (పరమాత్మ / బ్రహ్మమును) సులువుగా అర్థము చేసుకొనుటకు విడిగా చూపించినప్పటికి, వాస్తవానికి ఉన్నది ఒక్కటే. ముత్యపు చిప్పపై వెండివలె, పరమాత్మ/ బ్రహ్మముపై అంతా అధ్యారోపితమై యున్నది.

## దైవమాయ

''దైవ సంబంధమైనదియు, త్రిగుణాత్మకమైనదియునగు నాయొక్క మాయ దాటుట కష్టసాధ్యమైనది. ఎవరు నన్నే శరణు బొందుచున్నారో వారీ మాయను దాటివేయగలరు''

**-భగవాన్ శ్రీకృష్ణ (భగవద్గీత, విజ్ఞానయోగము, 7వ అధ్యాయము, 14వ శ్లోకము)**


దైవమాయ / మూలప్రకృతి త్రిగుణాత్మకమై యున్నది. అవి సత్వగుణం, రజోగుణం మరియు తమోగుణం (అధ్యాయము 8 చూడుము.) ఈ గుణములే మనిషిని (జీవాత్మను) బంధించి ఉంచుతాయి. మాయ మూడు రకముల దోషములను (దోషత్రయమును) కలుగుచేస్తుంది. అవి 1) ఆవరణ సత్యము గోచరించని స్థితి) 2) విక్షేపము (అసత్యము, సత్యముగా గోచరించును) 3) మల దోషము (జీవ భ్రాంతి / దుఃఖము), ఆవరణ దోషము ఒక్కటే దుఃఖము కలిగించలేదు. కానీ ఆవరణ యొక్క ఫలితములైన విక్షేపము మరియు మలము దుఃఖమును, ఆదుర్దాను, విచారమును, చింతను, భయాన్ని మొదలైనవి కలిగిస్తాయి. ఉదాహరణకి తాడు కనపడకపోతే (ఆవరణ) ఏమీ భయము లేదు. కానీ తాడు బదులు సర్పము కనబడితే (విక్షేపము) భయం, ఆదుర్దా, చింత మొదలైన మలదోషములు కలుగుతాయి. ఆది శంకరాచార్యుల ప్రకారము ''దైవమాయ బ్రహ్మము యొక్క జటిలమైన భ్రాంతి మూలక శక్తి. దీనివలన బ్రహ్మము భౌతిక ప్రపంచముగ వివిధ రూపములతో వ్యక్తమవును''. **మాయ ముఖ్యముగ రెండు పనులు నిర్వహించుతుంది. అవి 1) బ్రహ్మమును సాధారణ మానవుల జ్ఞానమునకు గోచరింపకుండా ఉంచుట.** 2) బ్రహ్మము బదులు భౌతిక ప్రపంచాన్ని చూపుట. మాయ యొక్క ఉనికి బ్రహ్మము ఇంద్ర జాలకుడు తన ఇంద్రజాలానికి లోబడనట్లు బ్రహ్మము తన

మాయకు లోనుకాడు. అంటే బ్రహ్మము ఆధీనములో మాయ వుంటుంది.

అరిషడ్వర్గాల వలన బలపడు మాయ వర్ణనాతీతము.

**పునరుద్ఘాటన** : 1) ఆత్మ / శుద్ధ చైతన్యము సర్వత్రా (పాలలో వెన్నలా) వ్యాపించి ఉన్నది. దీనిని బృహత్ ప్రకృతిలో బ్రహ్మముగా, జీవునిలో ఆత్మగా తెలుపబడినది. దీనినే పరమాత్మ అని అందురు. ఇది పదార్థమునకు చైతన్యము ప్రసాదించును. కానీ పదార్థము చేయు / చేయని కర్మలు దానిని ప్రభావితము చేయలేవు. 2) ఆత్మ, వాసనలు మరియు పదార్థముల యొక్క సముదాయముచే జీవాత్మ ఏర్పడుతుంది. వాసనలు మరియు పదార్థముతో దేహము, మనస్సు, బుద్ధి ఏర్పడును. ఇవి స్థూల మరియు సూక్ష్మ పంచభూతముల యొక్క కలియక వలన తయారగును. వాసనలు మరియు పదార్ధములను పంచకోశాలుగా మరియు మూడు ఉపాధులుగ (స్థూల, సూక్ష్మ, కారణ ఉపాధులుగా) చూపవచ్చు. 3) పరమాత్మ, జీవాత్మ మరియు ప్రకృతుల యొక్క సంబంధమును నీరు ఉన్న కుండలో సూర్యుని ప్రతిబింబము, ఉదాహరణ ద్వారా బాగుగా అర్థము చేసుకొన వచ్చును. 4) ఆత్మ / శుద్ధ చైతన్యము / పరమాత్మ ప్రతి మనిషిలోని పంచకోశాలు / మూడు ఉపాధుల మధ్య (చిత్రము - 2 మరియు 4 చూడుము) నిక్షిప్తముగా ఉండును. ఈ మూడు ఉపాధులు / పంచకోశాలు తానుగా భావించ కొనకుండా సాధకుడు వాటిని అధిగమించి, త్రిగుణాలతో కూడిన మాయను జయించి, తనలోని పరమాత్మను సోధించి, సాధించి అతనిలో ఐక్యము చెందాలి. 5) ప్రతి జీవి జీవిత లక్ష్యము ఆ పరమాత్మ / శుద్ధ చైతన్యము / బ్రహ్మమును సోధించి, సాధించి అతనిలో ఐక్యము చెందడమై ఉండాలి. అదే సత్-చిత్- ఆనంద స్థితి.

గీతా సందేశము తత్త్వమసి (తెలుగు)నుండి గ్రహించబడింది


श्री श्री जगदगुरु शङ्कराचार्य महासंस्थानम् ,
दक्षिणाम्नाय श्री शारदापीठम् , श्रृङ्गेरी
Sri Sri Jagadguru Shankaracharya Mahasamstanam
Dakshinamnaya Sri Sharada Peetham, Sringeri - 577 139.

Ref : 5-33 / 5967 Camp : SRINGERI Date :

08-11-2014

శ్రీ చావలి శివరామకృష్ణ శర్మగారికి,

మీరు వ్రాసిన పత్రము, దానితో పంపిన "గీతాసందేశము" అనే పుస్తకము అందినవి. శ్రీచరణుల సన్నిధిన సమర్పించినాను.

శ్రీశారదా చంద్రమౌళీశ్వరుల అనుగ్రహమువలన మీ అభీష్టములు నెరవేరి మీకు, మీ కుటుంబ సభ్యులకు, దీర్ఘాయురారోగ్యాది సకల శ్రేయస్సులు లభించుగాకయని శ్రీచరణులు ఆశీర్వదించి అనుగ్రహించిన ఆశీర్మంత్రాక్షతలు శ్రీశారదా చంద్రమౌళీశ్వరుల ప్రసాదము పంపుచున్నాను.

Encl: Prasadam

ఇట్లు
T. Dakshinamurthi

Sri Ch.S.R.Sarma,
Flat no. 505,
Prabhatkar Apartments,
10-2-355/2, Vijayanagar Colony,
**Hyderabad –500057**
**Telangana.**
Email: sarmasr@hotmail.com
Ph : 040 – 23342537 / 9581598714.

## శ్రద్ధాంజలి



డిఎఫ్ఐ భవ్య వృద్ధాశ్రమంలో వుంటున్న

**శ్రీమతి ఇంద్రకంటి రాజా** గారు

2024, జనవరి 29వ తేదీన పరమ పదించారు.

వారి ఆత్మకు శాంతి కలగాలని, భవ్య వృద్ధాశ్రమంలోని వారికి, కుటుంబ సభ్యులకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుతూ...

**ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్**

## శ్రద్ధాంజలి



డిఎఫ్ఐ వనస్థలిపురం శాఖలో


చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తున్న

**శ్రీ గణేష్** గారు

2024, ఫిబ్రవరి 12వ తేదీ పరమ పదించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుతూ...

**ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్**

శ్రీమతి లక్కరాజు కృష్ణకుమారి, 98666 30726



# విశ్రాంతి

"అమ్మా నాకు విశ్రాంతి కావాలి" స్కూలు, కాలేజీల చదువులతో అలసిన కూతురు తల్లితో చెప్పింది.

"మంచి మార్కులు వచ్చి మంచి ఉద్యోగం వస్తే తరువాత విశ్రాంతే కదా బాగాచదువు". కూతురు లేచి చదవటం మొదలు పెట్టింది, విశ్రాంతి అలాగే మిగిలి పోయింది.

"మంచి సంబంధం వుందిట మీ నాన్నగారు పెళ్ళి చేస్తానంటున్నారు" అన్న అమ్మతో...

"అమ్మా! కొంచెం సమయమిస్తావా... విశ్రాంతి తీసుకుంటాను" అప్పుడే ఆఫీసు నుంచి అలసిపోయి వచ్చిన కూతురు నీరసంగా పలికింది.

"ఇది మంచి సంబంధం. ముందు పెండ్లి చేసుకో; తరువాత విశ్రాంతే కదా" అన్నారు తల్లిదండ్రులు.

"ఇప్పుడే ఎందుకు అమ్మా! రెండు మూడేళ్ళు ఆగవచ్చు కదా"

"ఏ వయసుకి ఆ ముచ్చట అన్నారు పెద్దలు. సరియైన సమయంలో అన్నీ అయితే ఎటువంటి కంగారు ఉండదమ్మా, పెళ్లి అయిన తరువాత విశ్రాంతేగా". కూతురు పెండ్లికి సిద్ధమయింది. విశ్రాంతి అన్న మాటేలేదు. పెండ్లి అయింది. ఇద్దరు పిల్లల తల్లీ కూడా అయ్యింది. విశ్రాంతి తీసుకోవటం అలాగే మిగిలి పోయింది.

"ఇప్పుడు నువ్వు అమ్మవు అయ్యావు. పిల్లలను జాగ్రత్తగా పెంచాలి".

"నాకు ఆఫీసు పనికి ఏవిధమైన ఇబ్బంది కలగకూడదమ్మా" అంది కూతురు.

"ఇంకొన్ని సంవత్సరాలే కదా! ఓపికపట్టు పిల్లలు పెద్దవాళ్ళయితే నీకు విశ్రాంతే కదా".

ఇద్దరు పిల్లలకోసమై ఎన్నో రాత్రులు నిద్ర లేక గడిచి పోయాయే కాని విశ్రాంతి దక్కనే లేదు. పిల్లల హెూంవర్కు, ప్రాజెక్టు వర్కు, లంచ్ బాక్సులు, ఆర్థిక సమస్యలు, సంసారం వడిదుడుకులు ఊపిరి సలపని స్థితిలో విశ్రాంతి అన్న ఆలోచనే మాయమయింది.

పిల్లలు చదువులయి ఉద్యోగాలు చేస్తూ తమంత తాము బతుకుతున్నారు. ఇప్పుడైనా కాస్త విశ్రాంతి తీసుకోవాలి అనుకుంది.

"అప్పుడే విశ్రాంతి అంటే ఎలా? పిల్లల పెళ్ళి చేయాలి. ఈ బాధ్యత తీరితే ఇంక నీకు హాయేకదా. నీ ఇష్టంవచ్చినట్లు ఉండ వచ్చు" హెచ్చరించారు బంధుజనం.

నిజమై కదా అని ఆమె ఓపిక చేసుకుంది. పిల్లలకు మంచి సంబంధాలు చూసి ఏ లోటు లేకుండా పెళ్ళిచేసింది. విశ్రాంతి లేక నీరసపడిపోయింది. పిల్లల సంసారాలతో వాళ్ళపాటికి వాళ్ళు బాగానే ఉన్నారు. ఇప్పుడైనా కొంచెం విశ్రాంతి తీసుకుంటాను అనుకుంది ఆమె.

ఇంతలో అమ్మాయి కడుపుతో వుంది అనే కబురు. అరే రామ అమ్మాయికి తొలి కాన్పు, పురుడు పోయాలి, నామకరణం వగైరా అన్నీ అయి అది కాపురానికి వెళ్ళిన తరువాత ఇంక విశ్రాంతే విశ్రాంతి అనుకుంటూ... కూతురికి జరపాల్సిన వన్నీ జరిపించింది.

అబ్బ ఈ జంజాటం ముగిసింది. ఇంక విశ్రాంతి తీసుకుంటాను. అనుకునే లోపే "అమ్మా నేను ఉద్యోగానికి వెళతాను. నీవు మనవడిని చూసుకోవాలి" అని కూతురి ఆకాంక్ష.

తప్పదు మనవడి సంరక్షణలో ఆడుతూ పాడుతూ పరుగులు తీస్తూ గువ్వయి పోయింది. మనవడు పెద్దవాడైనాడు. వాడిపన్లు వాడు చూసుకుంటున్నాడు తన అవసరంలేదు ఇంక విశ్రాంతి తీసుకోవచ్చు అనుకోనేలోపు "ఏమేవ్ వినిపిస్తోందా! నా మోకాళ్ళ

---

ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్ విభాగం ధన్వంతరి వాణి మాస పత్రికలో 2021, జులై మాసం నుండి బాలల కోసం 'బాలవాణి' శీర్షికను నిర్వహిస్తున్నాను. ఈ శీర్షికకు విశేషమైన ఆదరణ లభించింది. ఈ శీర్షిక ద్వారా ఎందరో బాల బాలికలు తమ ప్రతిభాపాటవాలను చాటుకున్నారు. కొందరి మహిళల అభ్యర్థన మేరకు ఈ మాసం నుంచి "వనితా వాణీ" పేరిట ఈ శీర్షిక నిర్వహింపబడుతుంది. ప్రతి ఒక్కరూ సహకరించగలరు. ఈ శీర్షికలో 30 నుండి 90 సంవత్సరముల మహిళలు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తారు. రచనలు(పద్యాలు, పాటలు, రియల్ స్టోరీలు, చారిత్రక, సామాజిక, ఆధ్యాత్మిక అంశాలు)ఏవైనా ఇతరులకు స్ఫూర్తిదాయకంగా వుండాలి. అభ్యంతరకరమైన రచనలు ముద్రించబడవు. అర్హతను సంపాదించిన రచనలు అధిక సంఖ్యలో వున్నయెడల పత్రికలోని స్థలమును బట్టి ప్రచురించబడతాయి. రచనలపై తుది నిర్ణయం శీర్షిక నిర్వాహకులిదే. "మీకు తెలుసా" యధావిధిగా ప్రచురించబడుతుంది.

నెప్పులు ఎక్కువయ్యాయి. లేవటానికి కష్టంగా ఉందంటే; బిపీ గాని ఎక్కువ యిందేమో, షుగర్ కంట్రోల్లో పెట్టుకుని జాగ్రత్తగా ఉండ మన్నారు డాక్టరుగారు'' అన్నారు శ్రీవారు.

పతిదేవుడి సేవతో అంతో ఇంతో ఉన్న ఆ శక్తి కూడ కరిగి పోయింది. శరీరం తోలు తిత్తి అయింది. విశ్రాంతి అన్న పదమే మర్చి పోయింది. ఒకరోజు భగవంతుడే స్వయంగా భూమికి దిగివచ్చి విశ్రాంతి తీసుకుందువుగానిరా అనిపిలిచాడు.

ఆమె రెండుచేతులూ జోడించి ఆనందభాష్పాలతో సన్నద్ధ రాలైంది. భగవంతుడు ఆమెను పిలుచుకొని వెళ్ళాడు. చివరకు ఆమెకు శాశ్వతంగా విశ్రాంతి దొరికింది . మహిళా దినోత్సవం సందర్భంగా అవిశ్రాంత నారీమణులందరికీ ఈ కథ అంకితం.

---



**మీకు తెలుసా**

**మీకు తెలుసా?**

మనం పీల్చే ఆక్సిజన్‌లో **20%** మెదడే ఉపయోగించుకుంటుంది.




స్త్రీ మూర్తులకు జోహార్లు
ఓ మహిళా నీకు జోహార్లు

నాడనక, నేడనక పురాణాల్లో,
చరిత్ర పుటల్లో,. వన్నె కెక్కి,
తరతరాలుగా, నీ శక్తి, యుక్తులను
చాటుకున్న ఓ మహిళా! నీకు జోహార్లు

భూదేవి కున్నంత ఓర్పు, సహనం,
కుటుంబం పట్ల, నీ ఆదరాను రాగాలు
నిరంతర నీ సేవ దృక్పదం, అలుపెరుగని
నీ నిర్విరామ కృషి ఏంతో శ్లాఘనీయం
ఓ మహిళా నీకు జోహార్లు

సత్యభామగా, ఝాన్సీ రాణిగా, యుద్ధాలలో
స్త్రీ అబల కాదు, సబల అని చరిత్ర కెక్కిన
నిన్ను ఏమని పొగడను!
ఓ మహిళా నీకు జోహార్లు.

సంగీతంలో, సాహిత్యంలో ఆటపాటల్లో
నాటక రంగాల్లో, రాజకీయాల్లో ఇలా
బహుముఖ ప్రజ్ఞాశాలిగా నీ శక్తి,
యుక్తుల నిరూపించుకున్న నిన్ను
ఏమని పొగడను
ఓ మహిళా నీకు జోహార్లు

భారత దేశాన్ని ఏలిన ఇందిరా గాంధీని
ఆదర్శంగా తీసుకొని
మహిళ లందరూ ముందుకు సాగాలని
మన దేశ ఘనత ప్రపంచ దేశాలకు చాటాలని ఆకాన్విస్తు.
ఓ మహిళా నీకు జోహార్లు

వై.వి.ఎస్.ఎస్. అన్నపూర్ణ, 8897230481



**పరిణయ వాణి**

'ధన్వంతరి వాణి'లో వివాహ ప్రకటనలను పూర్తి వివరాలతో, రూ. 200/-లు €HŽĚŽ'Ģ 'DFI Publications Pvt.Ltd.', Account No. 555701010050128 with Union Bank of India, Dilsukhnagar, Hyderabad 500 060. IFSCode UBIN0545627 కు పంపగలరు. చెక్ / డిడి, డి.ఎఫ్.ఐ. పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద పంపగలరు. ఇతర వివరాలకు : 97041 41062 , 93471 23076

DFI SWAYAMVARAM DETAILS : 76708 21044, 76708 21050
Website : www.dfiswayamvaram.com
e-mail: info@dfiswayamvaram.com


**MONTHLY MARRIAGE BUREAU REGISTRATIONS**

(1st February 2024 to 27th February 2024)



| | |
|---|---|
| Bride Grooms | 19 |
| Brides | 4 |
| **Total** | **23** |
| **MARRIAGES SETTLED** | |
| 2007 to 27.02.2024 | |
| Brides | 8028 |
| Bride Grooms | 8410 |
| **Total** | **16,438** |



(గత సంచిక తరువాయి)

*సంజయ ఉవాచ*

9) శ్లోకం॥ ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతప
న యోత్స్య ఇతి గోవిందమ్ ఉక్త్వా తూషీం బభూవహ॥

**తా:** సంజయుడు పలికెను. "ఓ రాజా! ఈ విధముగా పలికిన తరువాత అంతర్యామియైన కృష్ణునితో గుడా కేశుడైన అర్జునుడు.. 'నేను యుద్ధము చేయను అని స్పష్టముగా చెప్పి మౌనముగా వుండెను.

10) శ్లోకం॥ తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత ।
సేనయోరుభయోర్మధ్యే విషీదంత మిదం వచః॥

**తా:** ఓ ధృతరాష్ట్రా ఇరు సేనల మధ్య శోక సంతప్తుడైన అర్జునుని చూసి శ్రీకృష్ణుడు చిరునవ్వుతో ఇట్లు పలికెను.

*శ్రీ భగవాన్ ఉవాచ*

11) శ్లోకం॥ అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః

**తా:** శ్రీ భగవానుడు పలికెను. "ఓ అర్జునా శోకింపదగని వారి కొర్కై నీవు శోకించుచున్నావు. పైగా గొప్ప జ్ఞానివలె మాట్లాడుచున్నావు. పండితులైన వారు ప్రాణములు పోయిన వారిని గూర్చి గాని, ప్రాణములతో వున్నవారిని గురించి కాని శోకింపరు.

12) శ్లోకం॥ సత్వేవాహం జాతు వాసం నత్వంనేమే జనాధిపాః
న చైవ న భవిష్యామః సర్వే వయమతః పరమ్॥

**తా:** నీవు గాని నేను గాని ఈ రాజులు కానీ ఉండని కాలమే లేదు. ఇకముందు కూడ మనము వుండము అను మాటయే లేదు. అన్ని కాలములలోను మనము ఉన్నాము. ఆత్మ శాశ్వతము. అది (అన్ని కాలముల యందును ఉండును. శరీరము పడిపోయినను అది నశించునది కాదు).

# శ్రీమద్భగవద్గీత

## సాంఖ్య యోగః(2వ అధ్యాయం)

**శ్రీమతి ఆకెళ్ళ విశాలాక్షి, 91000 22242**

13) శ్లోకం॥ దేహినోస్మిన్ యధా దేహే కౌమారం యౌవనం జరా।
తథా దేహాంతర ప్రాప్తిః ధీరస్తత్ర నముహ్యతి ॥

**తా:** జీవాత్మకు ఈ దేహమునందు కౌమారము, యౌవనము, వార్ధక్యము ఉన్నట్లే మరియొక శరీర ప్రాప్తియు కలుగును. ధీరుడైన వాడు ఈ విషయమున మోహితుడు కాడు.

14) శ్లోకం॥ మాత్రా స్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసు ఖదుఃఖదా ।
ఆగమాపాయినో నిత్యాః తాంస్తితి క్షస్వ భారత ॥

**తా:** "ఓ కౌంతేయా విషయేంద్రియ సం యోగము వలన శీతోష్ణములు, సుఖదుఃఖములు కలుగుచున్నవి. అవి పుట్టుట, నశించుట కలిగియున్నవి. అవి అనిత్యములు కనుక భారతా వాటిని సహింపుము(పట్టించుకొనవద్దు)".

15) శ్లోకం॥ యా హి నవ్యధయం త్యేతే పురుషం పురుషర్షభ ।
సమ దుఃఖసుఖం ధీరం సోమృతత్వాయ కల్పతే ॥

**తా:** ఏలననగా "ఓ పురుషశ్రేష్ఠా ధీరుడైనవాడు సుఖ దుఃఖములను సమానముగా చూచును. అట్టి పురుషుని విషయేంద్రియ సంయోగములు చలింపచేయ జాలవు. అతడే మోక్షమును పొందుటకు అర్హుడు.

16) శ్లోకం॥ నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోం తః త్వనమో స్తత్వదర్శిభిః ॥

**తా:** అసత్తు అనుదానికి (అనిత్యమైన దానికి ఉనికియే లేదు. సత్తు అనుదానికి లేమి లేదు. ఈ విధముగా ఈ రెండిటి యొక్క వాస్తవ స్వరూపములను తత్వజ్ఞానియైన వాడొక్కడే తెలుసుకొనగలడు.

17) శ్లోకం॥ అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశీమవ్యయస్యాస్య నకశ్చిత్ కర్తుమర్హ తి ॥

**తా:** నాశరహితమైన ఆ సత్యము (పరమాత్మ తత్వము) జగత్తునందు అంతటను వ్యాపించి యున్నదను నశింప చేయజాలరు.

18) శ్లోకం॥ అంతవంత ఇమే దేహ నిత్య స్యోక్తా శరీరణః ।
అనాశినో ప్రమేయస్య తస్మాద్యుద్వ స్వ భారత ॥

**తా:** "ఈ శరీరములు అన్నియు నశించునవియే. కానీ జీవాత్మ నాశరహితము. అప్రమేయము (అనిర్వచనీయము), నిత్యము కనుక (ఈ విషయములను తెలిసికొని) ఓ భరతవంశీ, అర్జునా నీవు యుద్ధము చేయుము".

వచ్చే మాసం మరికొన్ని శ్లోకాలతో...

# శివపార్వతుల వింత వివాహం



**ఆ**దియోగి శివుడు ఇంకా పార్వతి దేవీల వివాహం అనేది ఒక గొప్ప వేడుక. పార్వతి ఒక యువరాణి కనుక, ఆ ప్రాంతంలోని ప్రముఖులంద రినీ ఆహ్వానించారు. రాజులూ, రాణులూ, దేవుళ్ళూ, దేవతలూ, ఒకరిని మించి ఒకరు గొప్పగా, అందంగా ముస్తాబై వచ్చారు.

అప్పుడు పెళ్ళికొడుకు శివుడు, జడలు కట్టిన జుట్టుతో ఆపాద మస్తకం విభూతి రాసుకుని, రక్తం కారుతున్న ఏనుగు చర్మాన్ని ధరించి వచ్చాడు. ఆయన పరమానందపు మత్తులో మునిగి తేలుతూ ఉన్నారు. అతని పరివారంలో ఉన్న జీవులందరూ మానవ రూపంలో కాకుండా, ఎదో వికృతమైన మరియు వక్రీకరించిన రూపాలతో ఉన్నారు. ఎవరికీ అర్థం కానీ ఏదో భాషలో వారిలో వారు మాట్లాడుకుంటు ఏవో శబ్దాలు చేస్తు న్నారు.

పార్వతి తల్లి మైనావతి పెళ్ళికొడుకుని చూసి, కళ్ళు తిరిగి పడి పోయింది. అప్పుడు పార్వతి శివుడి దగ్గరకి వెళ్ళి, “మీరు ఇలా ఉండ దంలో నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరెలా ఉన్నా పర్లేదు, నాకు కావాల్సింది మీరు. కానీ మా అమ్మ కోసం కొంచెం ప్రశాంతమైన రూపాన్ని ధరించండి” అని వేడుకుంది.

ఆయన సరే అని, ఒక అందమైన రూపాన్ని ధరించి, చక్కగా అలంక రించుకుని వచ్చాడు. అది చూసి అప్పుడు ఆయన్ని అందరూ ‘సుందర మూర్తి’ అన్నారు. అంటే ఆయన లాంటి అందమైన వ్యక్తిని ఎక్కడా చూడ లేదు. అయన తొమ్మిది అడుగుల ఎత్తున్నాడు. ఆయన నిలుచుంటే గుర్రం తలతో సమానంగా ఉంటాడు. అయన దక్షిణ భారత దేశానికి వచ్చినప్పుడు, అక్కడ సాధారణంగా నాలుగున్నర నుంచి ఐదడుగుల ఎత్తు ఉండే స్త్రీలకి, రెండింతలు ఎత్తు ఉన్నాడాయన. అతి సుందరంగా ఉన్నాడు అందరూ ఆయన్ని చూసి ముగ్ధులయ్యారు.

**శివుడు, పార్వతి ని పెళ్ళాడిన తరుణం**

శివుడు పెళ్లి పీటల మీద కూర్చున్నాడు. భారతదేశంలో, ముఖ్యంగా వివాహాలలో పెళ్ళికొడుకు, పెళ్లి కూతురుల పుట్టు పూర్వోత్తరాలను ఎంతో గొప్పగా చెప్తారు. వారి వంశం, ఎక్కడి వారు, ఎలాంటి రక్తం నుండి వచ్చారంటూ వాళ్ళ వంశ వృక్షాన్ని గురించి చెప్తారు. పెళ్లి కూతురి విషయానికి వస్తే, ఆమె తండ్రి హిమవంతుడు, హిమాలయ పర్వత ప్రాంతాలన్నిటికీ రాజు. వధువు యొక్క వంశం గురించి చాలా అద్భుత మైన విషయాలు చెప్పారు. ‘మరి ఇప్పుడు పెళ్లి కొడుకు సంగతేమిటి?’ అని అడిగారు. శివుడు మౌనంగా అలా కూర్చుని ఉండి పోయాడు. ఏమీ చెప్పలేదు. పోనీ అతని పరివారంలో వీరి భాషను అర్థం చేసుకోగలిగిన వారు కూడా ఎవరూ లేరు. వారేవో అర్థం కాని శబ్దాలు చేస్తున్నారు. పెళ్లి కూతురి తండ్రికి ఇదొక అవమానంగా అనిపించి... “పుట్టుపూర్వోత్త రాలు లేని వ్యక్తి, నా కూతుర్ని ఎలా పెళ్లి చేసుకుంటాడు? అయన ఎక్కడివాడో ఎవరికీ తెలీదు. అయన తల్లిదండ్రులెవరో తెలీదు. ఏ వంశమో తెలీదు. అలాంటి వ్యక్తికి నా కూతుర్నిచ్చి ఎలా పెళ్లి చెయ్యను?” అంటూ కోపంతో లేచాడు. పెళ్ళికి అతిథిగా వచ్చిన నారదముని, తన ఏకతారా పట్టుకుని ముందుకు వచ్చాడు. ఏకతారా అనేది ఒక్కటే తీగ ఉండే ఒక సంగీత వాయిద్యం. అయన తన ఎక్తారతో ‘టంగ్, టంగ్, టంగ్’ అని శబ్దం చేసాడు. రాజుకు మరింత కోపం వచ్చింది ‘ఇప్పుడు ఎక్తార ఎందుకు వాయిస్తున్నారు?’ అన్నాడు. నారదుడు... ‘ఇదే అతని మూలం. అతనికి తల్లి లేదు, తండ్రీ లేదు’.

‘అయితే మరి అతనికి మూలమేది?’ ‘టంగ్.. ఆయన మూలం నాదం, ప్రకంపన. నాదం నించే ఆయన ఆవిర్భవించాడు ఆయనకు తల్లిదండ్రులు, తాతముత్తాతలు లేరు, వంశవృక్షమే లేదు. ఆయన స్వయం భువు. స్వయంగా సృష్టించుకున్న వాడు, పూర్వోత్తరాలు అంటూ ఏమీ లేని ఒక అస్తిత్వమే ఆయన’. రాజు మండి పడుతూనే ఉన్నాడు, అయినా శివపార్వతుల వివాహం జరిగింది.

**ఈ కథ దేనికి ప్రతీక?**

ఈ కథ – మనం ఆదియోగి అన్నప్పుడు, ఆయన ఒక సున్నితమైన, నాగరిక వ్యక్తి కాదని, ఆయన జీవత్వంతో ఎల్లప్పుడూ సంపూర్ణంగా మమేకమైన స్థితిలో ఉండే ఒక మూల రూపం అని గుర్తు చేస్తుంది. అయన స్వచ్ఛమైన చైతన్యం, ఎటువంటి కపటమూ లేని, నిత్య నూతన మైన, ఎప్పుడూ స్ఫూర్తితో ఉండే, ఎప్పటికీ వినూత్నమైన, తెంపు లేని క్రియాత్మకత గలవాడు. ఆయనే జీవం.

ఆధ్యాత్మిక ప్రక్రియకు ప్రాధమికంగా కావలసినది ఇదే. మనమిక్కడ కేవలం ఆలోచనలు, నమ్మకాలూ, ఇంకా అభిప్రాయాల మూటలాగా కూర్చుని ఉంటె, అంటే, బైటనించి పోగుచేసుకున్న ఒక మెమరీ స్టిక్కుతో ఉంటె, మానసిక ప్రక్రియలకు బానిసలై పోతామంతే. కానీ, అదే మన మిక్కడ ఒక జీవంగా కూర్చుని ఉంటె, ఈ జగత్ప్రక్రియతో ఐక్యమౌ తాము. మనం దీనికి సిద్ధపడితే ఈ విశ్వమంతటినీ దర్శించ గలుగు తాము. జీవితం అన్నిటినీ అందుబాటులోనే ఉంచింది. ఈ ఉనికి ఎవరికీ కూడా దేన్నీ నిరాకరించలేదు. తలుపు తట్టండి. ద్వారం తెరుచు కుంటుంది. అసలు తట్టాల్సిన అవసరం కూడా లేదు, ఎందుకంటే, నిజానికి తలుపనేదే లేదు. జ్ఞాపకాల, పునరావృత్త జీవితాన్ని పక్కన పెట్టటం ఎలాగో తెలిస్తే, నేరుగా వెళ్ళవచ్చు. జ్ఞానోదయానికి దారి ఎప్పుడూ తెరిచే ఉంటుంది.

**సేకరణ**

# संस्कृत-भाषाभ्यासः

ఈ కథను https://www.youtube.com/watch?v=vRV-sUv-IZo లింక్ ద్వారా వినగలరు.

रोहिदासः कस्यचन चर्म-कारस्य पुत्रः। सः गङ्गा-नद्याः तीरे वसति स्म। सः चर्मकारस्य पुत्रः इति कारणतः स्व-जीवने चर्मकार-वृत्तिम् एव स्वीकृतवान्। सः पादरक्षा-निर्माणं करोति, विक्रयणं करोति, स्वजीवनं निर्वहति च। परन्तु सः हरि-भक्तः धर्मिष्ठः च। तत्कारणतः सः सर्वदा हरि-नाम भजति स्म। पादरक्षा-निर्माण-समये अपि सः हरि-नाम वदति स्म। एतत्कारणतः सः प्रसन्नः शान्तः आसीत्। सः आनन्द-पूर्णः आसीत्। सर्वदा व्यवहार-समये अपि सः आनन्द-पूर्णः भवति स्म। तत्कारणतः जनाः वदन्ति स्म - 'एषः आत्मानन्दं प्राप्तवान् अतः एव सर्वदा आनन्दपूर्णः भवति' इति। तस्य बहवः शिष्याः आसन्। एकः धनिकः धर्मिष्ठः शिष्यः आसीत्। सः चिन्तितवान् यत् मम गुरुः क्षूद्रं पाद- रक्षा-निर्माणं करोति। एतेन जीवनं करोति। एवं न भवितव्यम्। सः जीवने उत्तम-वृत्तिम् आश्रयेत्। एतेन जीवनं कुर्यात् इति चिन्तयति। सः एकम् उपायं चिन्तयति। गुरोः समीपम् आगच्छति वदति च यत् 'गुरो! अहं श्वः तीर्थयात्रां गमिष्यामि। मम समीपे एकः निकषः మహిమగల రాయి special stone अस्ति। तं निकषम् अहं भवतः गृहे स्थापयामि। एक-मासानन्तरं प्रति- स्वीकरोमि' इति। निकषः विशिष्टः अस्ति। निकषेण सह यदि अन्यः लोहः metal। भवति तर्हि सः लोहः अपि सुवर्णं भवति। भवान् एतस्य निकषस्य उपयोगं कर्तुम् अर्हति' इति उक्तवान् रोहिदासः अपि अङ्गीकृतवान्। शिष्यः स्व-गृहतः निकषम् आनीय गुरोः गृहे कोणे स्थापितवान्। तीर्थ-यात्रार्थं शिष्यः गतवान्। एक-मासानन्तरं प्रत्यगतवान्। सः चिन्तयति मम गुरूः इदानीं धनिकः अस्ति। तस्य गृहे यथेष्टं धनम् अस्ति। तस्य गृहम् अपि इदानीं भव्यं जातम् అయినది became अस्ति। एवं चिन्तयति। सः गुरोः गृहम् आगच्छति पश्यति च। प्राचीनम् एव गृहम्। गुरूः अपि तथैव अस्ति। तदेव कार्यं करोति। पाद-रक्षायाः निर्माणं करोति। हरि-नाम जपन् జపం చేస్తున్న వాడై a man reciting तिष्ठति। शिष्यः गुरो समीपम् आगत्य पृच्छति-गुरो! अहम् एकं निकषं दत्तवान्। सः निकषः कुत्र अस्ति? गुरूः किञ्चित् स्मरणं कृतवान् इव चिन्तयित्वा वदति-'शिष्य! सः निकषः कुत्र स्यात् ఉండవచ్చును may be there? भवान् यत्र स्थापितवान् तत्र एव स्यात्! अन्वेषणं करोतु'। एषः शिष्यः स्वयं यत्र स्थापितवान् तत्र गत्वा पश्यति। सः निकषः तत्र एव अस्ति। यथा सः स्थापितवान् तथैव अस्ति। ततः एव शिष्यः गुरोः मुखं पश्यति। सः गुरूः आनन्दपूर्णः अस्ति। मुखे आनन्द-कान्तिः दृश्यते। समग्र-गृहम् आनन्दपूर्णम् अस्ति। तदा गुरूः एव वदति-'वत्स! निकषस्य उपयोगेन अहं किं वा करोमि? सुवर्णं कुर्याम्। सुवर्णेन मम कः लाभः? अकस्मात् सुवर्ण-निर्मितिः भवति चेत् अपि, गृहे सुवर्णं धनादिकम् अस्ति चेदपि तस्य रक्षण-विषये मया चिन्तनीयम्। परन्तु सुवर्ण-लोभ-कारणतः तस्य रक्षणादि- विषये चिन्तामग्नः भवितुम् अहं न इच्छामि। मम आनन्दपूर्ण-स्थितितः पतितुम् अहं न इच्छामि। अतः मम जीवने सुवर्णस्य निकषस्य आवश्यकता एव नास्ति। तदा शिष्यः रोमाञ्चितः भवति। एवं सरल-जीवनं करोति चेत् एव आनन्दपूर्णः भवति मनुष्यः। तर्हि अहम् अपि निकषस्य उपयोगं न स्वीकरोमि। निकषं गङ्गा-नद्यां क्षिपामि। मम अपि जीवने निकषात् प्रयाजनं मास्तु इति चिन्तयित्वा सः अपि निकषं नद्यां क्षिपति। अनन्तरं गुरोः समीपं गत्वा वदति यत् 'गुरा! भवान् मम कृते अपि तम् आनन्दं प्राप्तुं कः उपायः इति बोधयतु'। अनन्तरं शिष्यः अपि स्व-जीवनं कर्म-योग-मयं करोति। हरि-नाम जपन् सरलां वृत्तिम् अश्रित्य जीवनं करोति। श्रेष्ठः भवति।

73962 49650,
okrupalu@gmail.com




గత సంచిక తరువాయి

"అంటే సత్యానికి అంత శక్తి వుంది. హరిశ్చంద్రుడు రాజ్యం పోయినా, కొడుకు చనిపోయినా సత్యవ్రతమే గొప్పదని, ఇవన్నీ ఎప్పుడైనా నశించేవని కానీ సత్యవ్రతం శాశ్వతమైనటువంటి ఐశ్వర్య మని వివేకంతో గ్రహించాడు. అందుకనే రాజ్యం పోయినా భార్యను పోగొట్టుకున్నా ఆయన ఎప్పుడూ దుఃఖ పడలేదు. విశ్వామిత్ర మహర్షి లేకపోతే హరిశ్చంద్రుడే లేడు. అతని చరిత్రా లేదు.

విశ్వామిత్రుడు "హరిశ్చంద్రుని సత్యవ్రత దీక్షను ఎవరూ పరీక్షించలేరు. నేను పరీక్షిస్తాన"ని ఆ విధంగా హరిశ్చంద్రుడిని పరీక్షలో నిలబెట్టి, "నా పరీక్షలో నీవు నిలబడగలిగావు. నీవు ఏది అడిగినా ఇస్తాను కోరుకో మన్నాడు. అలా హరిశ్చంద్రుడి కోరికలన్నీ తీర్చాడు.

విశ్వామిత్రుడు సప్తఋషి మండలంలో ఒకడుగా వున్నాడు. తలచిన వెంటనే దర్శన మిచ్చే మహాత్ముడు. ఆయన ఎంతశక్తి మంతుడో అంతటి ఔదార్యం కూడా వుంది. ఆయన గొప్ప దాత, క్షాత్ర లక్షణం కలిగిన దాత. లోకంలో ఒక వాడుక వున్నది. దానం చేస్తే క్షత్రియుడే చేయాలి లేకపోతే వైశ్యుడే చేయాలి అని. దాతృత్వం వెనకాల రజోగుణం వుంటుంది. దాత ఒక వీరుడు, ధీరుడై వుండాలి. కర్ణుడు మొదలైన వాళ్ళు ఇటువంటివారే.

బ్రాహ్మణుడు సత్వ గుణం చేత దాత కాలేడు అని స్మృతులలో కూడా వున్నది. అయితే ఎవరూ చేయలేని దానం బ్రాహ్మణుని చెయ్యమని స్మృతిలో ఒకచోట వున్నది. మహాభారతంలో కూడా లోకానుగ్రహం కోసం తపస్సు చేసి ఆ ఫలాన్ని ధారపోస్తే సహజంగా ముక్తి లభిస్తుంది. యజ్ఞయాగాదులు చేసి ఆ ఫలం ఈశ్వరార్పణ మని, బ్రహ్మార్పణమని చెయ్యాలి. అలా చేస్తే లోకానికి క్షేమం కలుగుతుంది.

ఇప్పుడు ఇది అని నిర్ణయించడానికి లేదు. క్షాత్ర లక్షణం కలిగిన బ్రాహ్మణులు, బ్రాహ్మణుడైన క్షత్రియుడు ఈ కలియుగంలో వున్నారు. కలియుగంలో అందరూ ఆచరించవలసినది, ప్రధానమైనది సత్య ధర్మము. మనస్సు, బుద్ధి చిత్తముల శుచి ముఖ్యం. అంతఃకరణలో శుచి లేనివాడు వ్యర్థుడే. పూర్వయుగంలో శారీరక శౌచం కూడా చాలా గొప్పగా ఉండేది. యోగ బలం చేత వాళ్ళు నిరాహారులుగా వుండేవారు. పరిపూర్ణమయిన శుచితో శరీరాన్ని తపస్సులో వినియోగించాలి. నిత్య జీవితంలో శారీరక శుచి కంటె మానసిక శుచి ప్రధానం, శరీరం ఎంత శుచిగా వుంటే అంత క్షీణించి లోపల ఆత్మబలం వృద్ధి పొందుతుంది. ఇదే తపస్సు. ఇప్పుడు దానినే యోగా అంటున్నారు.



ఆహారం ప్రాణ శక్తి కోసమే కదా! ఆ ప్రాణ శక్తి అంతటా వ్యాపించి వుంది. ఆ ప్రాణశక్తి నీళ్ళల్లో ఆకాశంలో వుంది. గాలిలో వుంది. కాబట్టి ఆహారం లేకుండా ప్రాణశక్తిని ఎవరైతే తీసుకోగలుగుతారో ఇవన్నీ ప్రయత్నాలు. వీటన్నిటికి మూలము సంకల్పం. ధృడమైన సంకల్పం వుంటే మనిషి ఏదైనా చేయగలడు. మనిషి తనను తాను గౌరవించాలి అంటే ఆత్మ గౌరవము వుండాలి. అట్టి ఆత్మగౌరవానికి యోగ్యత సంపాదించాలి. కలియుగంలో ఈ ధర్మాలు ఎక్కువగా చెప్పారు.

ఇటువంటి ధర్మాలను మనకు అందించిన మహనీయుడు విశ్వామిత్రుడు. విశ్వామిత్రుడు గొప్ప ధర్మ నిరతుడు. దీక్షకు, పట్టుదలకు మరో పేరు ఈయన.

బాగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి. అలా నిర్ణయం తీసుకున్న తరువాత ఎన్ని కష్టాలు వచ్చినా దాని అంతు కనుక్కోవలసిందే. ఆ పట్టుదలే ఆర్యుల లక్షణం. ఈ పట్టుదల రజోగుణం వల్లనే వస్తుంది. ఇటువంటి అత్యద్భుతమైన ఆర్యధర్మాల, ధర్మసూక్ష్మాల సాకార రూపమే విశ్వామిత్ర మహర్షి. యుగాలు గడచినా తరిగిపోని తేజస్సు ఆయనది. ఆయనను తలవడం, ఆయన బోధలను అనుసరించడమే మన కర్తవ్యం, ఇహపర సాధకం.

*వచ్చేమాసం మరో ఋషితో*






తెలుగుజాతి గర్వించదగ్గ ప్రాతః స్మరణీయులైన మహిళా మణులు ఎందరెందరో కలరు. అలాంటి వారిలో త్యాగనిరతికి, నిస్వార్థ ప్రేమకు ప్రతీకఅయి అన్నం పెట్టే అమ్మ, అన్నపూర్ణమ్మ అని ఎందరెందరిచేతో కీర్తించబడిన శ్రీమతి డొక్కా సీతమ్మ గారి గురించి కొన్ని విషయాలు.

సీతమ్మ గారు 1841 అక్టోబర్లో తూర్పుగోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు వీరి తల్లిదండ్రులు శ్రీమతి నరసమ్మ, శ్రీ అనుపిండి భవాని శంకరం గారు.

సీతమ్మ తల్లిదండ్రుల వద్ద నుంచి కథలు, పాటలు, పద్యాలు, పెద్ద బాలశిక్ష వంటి గ్రంథాలు అభ్యసించారు. ఆ రోజులలో స్త్రీ విద్యకు అవకాశాలు అంతగా లేవని చెప్పవచ్చు. బాల్యంలోనే తల్లి కాలం చేస్తే ఇల్లు చక్కదిద్దేవారు. అతిథులను ఆదరించేవారు.

లంక గన్నవరం గ్రామస్తులైన డొక్కా జోగన్న పంతులు మంచి వేద పండితులు, పెద్ద రైతు. ఆయన ఒకసారి పండిత సభకు వెళ్లి తిరిగి వస్తూ మండపేటలో భవాని శంకరం గారింట ఆతిథ్యం స్వీకరి స్తారు. అక్కడ సీతమ్మ గారి ఆదరణకు ముగ్ధులై ఆమెను వివాహం చేసుకుంటారు. అలా సీతమ్మ డొక్కా సీతమ్మగారు అయ్యారు.

జోగన్నగారు, సీతమ్మ గారిది మంచి అన్యోన్య దాంపత్యం. ఆ రోజులలో గోదావరి దాటటానికి పడవ మాత్రమే ప్రయాణ సాధనం. వీరిది గోదావరికి మార్గమధ్యంలో ఉన్న లంక గ్రామమైనందు వలన అలసి వచ్చిన ప్రయాణికులకు వీరు అన్నం పెట్టి ఆదరించేవారు.

డొక్కాసీతమ్మ గారు చేసిన అన్నదానాలకు సంబంధించిన కథలు ఎంతో మధురమైన గాథలుగా అక్కడి ప్రజలు చెప్పుకుంటారు.

ఒకనాడు అర్ధరాత్రి సమయంలో కొంత మంది కూలీలు వారి ఇంటి తలుపు తట్టి అమ్మా ప్రొద్దుట నుంచి పని దొరకలేదు. అన్నం లేదు మీ పేరు విని అన్నం కోసం మీ ఇంటికి వచ్చాం అనగానే అర్ధరాత్రి వంట వండి వారికి పెట్టి ఆకలి తీర్చారు ఆ తల్లి.

ఒకసారి సీతమ్మ గారు అంతర్వేది తీర్థానికి వెళ్లాలని ప్రయాణమై పడవ ఎక్కబోతుండగా కొంతమంది యాత్రికులు సుదూరం నుంచి ప్రయాణం చేసి వస్తున్నాము. సీతమ్మ గారి ఇంట్లో అన్నం తిని ప్రయాణము కొనసాగి స్తాము అని మాట్లాడుకోవడం విని అంతర్వేది వెళ్లడం మానేసి వెనక్కి తిరిగి ఇంటికి వచ్చి అందరికీ వంట వండి పెట్టారట.

ఒకనాడు గోదావరి పొంగి ఉరకలు వేస్తోంది. ఆ సమయంలో రాత్రిపూట పెరట్లోకి వెళ్లిన సీతమ్మ గారికి సీతమ్మ తల్లి అని వినపడి నది. ఆ గొంతు హరిజనుడు వెంకట్రాముడిది అని గ్రహించి ఏమైంది అని అడగగా వరద నీటిలో చిక్కుకుపోయాను. ప్రొద్దుటినుంచి అన్నం లేదు అన్న అతని మాటలకి చెల్లించిపోయి వెంటనే అన్నం కలిపి ఉత్తరీయంలో మూటకట్టి ఇస్తే ఆమె భర్త డొక్కా జోగన్నగారు గోదావరికి అడ్డంగా ఈదుకుంటూ వెళ్లి అతని ఆకలి తీర్చారు. ఆకలి తీరిన అతను నా చర్మంవలచి చెప్పులు కుట్టి ఇచ్చినా మీ ఋణం తీర్చుకోలేను అంటాడు.

ఈ సంగతి దేశమంతటా వ్యాపించి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వ పాలకులను కూడా ఆశ్చర్యపరచింది. వెంటనే వారు ఆమెను సన్మానించాలని రాజధాని నగరానికి రావలసిందిగా ఆహ్వానించారు.

సన్మానాల కోసం చేస్తున్నానా; సర్వేశ్వరుని కోసం చేస్తున్నాను కానీ అని ఆమె వెళ్లలేదు. అయినా ప్రభుత్వం వారు జిల్లా కలెక్టర్ ద్వారా ఒక బంగారు పతకాన్ని ఒక ప్రశంసా పత్రాన్ని ఆమె ఇంటికే పంపించి గౌరవించారు.

అన్నదానానికి మించిన దానం లేదు. అన్నం పెట్టేటప్పుడు కులము, మతము మొదలగునవి చూడకూడదని ఆమె తన కుమారులతో చెప్పేవారట. అందుకే సీతమ్మ గారు అన్నదానానికి, ఆదరణకు మారుపేరుగా నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారు

సేకరణ



# శ్రీ మద్రామాయణం *(అయోధ్యాకాండము)*



(గత సంచిక తరువాయి)

అసత్యము చెప్పువానిని చూచి, జనులు సర్పమును చూచి భయపడునట్లు భయపడుదురు. ఇహ లోకములో, సత్యమే ఉత్తమ ధర్మము.ఇది స్వర్గమునకు కూడ మూలకారణమని చెప్పు దురు. ఈ లోకములో సత్యమే ఈశ్వరుడు. లక్ష్మి ఎల్లపుడు సత్య మును ఆశ్రయించి ఉండును. అన్నిటికిని సత్యమే మూలము. సత్యమును మించిన ఉత్తమధర్మ మేదియు లేదు. దానము, యాగము, హోమము, తపస్సు, వేదములు ఇవన్నియు సత్యము మీదనే ఆధారపడి యున్నవి. అందుచే మానవుడు సత్యమును అవలంబింపవలెను.

లోకములో ఒకడు రాజ్యమును పాలించును. ఒకడు వంశ మును వృద్ధిలోనికి తెచ్చును. ఒకడు నరకములో పడును. ఒకడు స్వర్గములో గౌరవమును పొందుచుండును. (ఇవి సత్యాసత్యముల వలన వచ్చు ఆ యా ఫలములు). నేను సత్యప్రతిజ్ఞ కలవాడను. తండ్రి యెదుట సత్యముపై శపథము చేసి సత్యమైన, అతని యాజ్ఞను పరిపాలించ కుండ ఎట్లుందును? సత్యప్రతిజ్ఞ కల నేను నా తండ్రిగారి సత్యమను సేతువును లోభము వల్లకాని, చిత్త భ్రమ వలన కాని, తమోగుణ ముచే కలిగిన అజ్ఞానము వలన గాని భేదిం చను. అసత్యసంధుడై, చిత్తస్థైర్యము లేక, చపలుడుగా ఉన్నవాడు సమర్పించిన హవ్యకవ్యాదులను దేవతలు గాని, పితృదేవతలు గాని స్వీకరించరని మేము విన్నాము. సత్యమనే ఈ ధర్మము, సాక్షాత్తు ప్రత్యగాత్మ యని నేను తలచుచున్నాను. అందుచేతనే సత్పురుష లాచరించిన ఈ కష్టమైన కార్యమును నేను గౌరవించుచున్నాను.

నీచులు, క్రూరులు, దురాశాపరులు, పాపాత్ములు అయినవారు సేవించునదీ, కొంచెము ధర్మముతో కూడినను, అధర్మముతో నిండి నదీ అయిన క్షత్రియ ధర్మమును నేను పరిత్యజించెదను. మాన వుడు ముందుగా మనస్సుతో నిర్ధారణ చేసుకొని, పిమ్మట దేహ ముతో పాపకర్మ చేయును. నాలుకతో అసత్యము పలుకును. ఈ విధముగా పాపము మానసికము, కాయికము, వాచికము అని మూడు విధములు. భూమి, సత్కార్యాదులచే కలిగిన కీర్తి, పౌరుషా దులచే కలిగిన యశస్సు, లక్ష్మి ఇవి సత్యవంతుడైన పురుషుని చేరవలెనని కోరుచుండును. అతడు స్వర్గస్థుడయినను అతనినే చూచు చుండును. అందువలన సత్యమునే అవలంబించవల యును.

నీవు శ్రేష్ఠము అని నిర్ణయించి, యుక్తియుక్తములైన మాటలతో 'మంగళకరమైన దీనిని చేయుము' అని నాతో చెప్పిన దంతయు చెడ్డదే. నేను వనవాసము చేసెదను అని తండ్రిగారి ఎదుట ప్రతిజ్ఞ చేసి, ఇపుడు ఆయన మాట కాదని భరతుని మాట లెట్లు చేయు దును? నేను తండ్రి ఎదుట స్థిరమైన, ప్రతిజ్ఞ చేసితిని. అపుడు కైకేయీ దేవి కూడ చాల సంతోషించినది. నేను పరిశుద్ధుడనై, మిత భోజనము చేయుచు, పవిత్రములైన మూలఫలములతో, పితృదేవ తలను తృప్తి పొందించుచు, పంచేంద్రియములను సంతుష్టి కల వాటినిగా ఉంచుకొనుచు, కపటము విడనాడి శ్రద్ధావంతుడనై కార్యా కార్యములనుతెలుసుకొనుచు, ఈ విధముగా వనవాసము చేయుచు జీవితమును గడిపెదను.

ఈ కర్మభూమిని పొందినవాడు, శుభమైన కర్మను తప్పక చేయ వలెను. అగ్ని వాయుచంద్రులు, వారు చేసిన కర్మలకు ఫలముగా ఆ యా పదములను పొందగలిగినారు. దేవేంద్రుడు నూరు యజ్ఞ ములు చేయుటచేతనే స్వర్గాధిపత్యమును పొందినాడు. మహర్షులు తీవ్రమైన తపస్సులు చేసి స్వర్గమునకు వెళ్ళినారు.

ఉగ్రమైన తేజస్సు గల దశరథ కుమారుడైన రాముడు, నాస్తికత్వ ముతో కూడిన ఆ జాబాలి చేసిన హేతువాదమును విని, దానిని సహించజాలక అతని మాటలు ఖండించుచు ఇంకను ఇట్లు పలి కెను.

"సత్యము, ధర్మము, పరాక్రమము, భూతదయ, ప్రియవాక్కు, దేవబ్రాహ్మణాతిథుల పూజ, ఇవి స్వర్గమునకు మార్గములని సత్పు రుషులు చెప్పుచున్నారు. అందుచేతనే బ్రాహ్మణులు, విషయ మును సరిగా తెలుసుకొని, తప్పక సత్ఫలము నిచ్చు మార్గమును అవలం బించి, ఏమరుపాటు లేకుండగ, సకల ధర్మములను యథా విధిగా ఆచరించుచు, ఉత్తమ లోక ప్రాప్తిని కోరుచున్నారు.

చెడు మార్గమునందు ప్రవర్తించుచున్న బుద్ధికలవాడవూ, ఈ విధమైన ఆలోచనలతో సంచరించుచున్న నాస్తికుడవూ, ధర్మ మార్గము నుండి చ్యుతుడవూ అయిన నిన్ను చేరదీసిన మా తండ్రి గారిని నేను నిందించుచున్నాను. బుద్ధుడు చోరుని వంటివాడు. అతడు నాస్తికుడని తెలుసుకొనుము. అందుచే అతడు ప్రజలకు శంకాపాత్రుడు. పండితుడు ఎన్నడును నాస్తికునితో సంబంధము ఉంచుకొనరాదు.

నీకంటే పూర్వులు, శ్రేష్ఠులు అయిన జనులు శుభకర్మలు చేసిరి. ఇహలోకమును పరలోకమును కూడ జయించిరి. ఆ కారణము వలన బ్రాహ్మణులు హోమమును, కర్మలను మంగళార్థమై చేయు చుందురు.

*మిగతా వచ్చే మాసం*

# వాక్కు పరబ్రహ్మ స్వరూపమ్




"శబ్దం పరబ్రహ్మ స్వరూపమ్. శబ్దం యొక్క విశిష్టమైన, ప్రత్యేకమైన, గొప్పదైన పరిణామమే వాక్కు. శబ్దము ఆకాశం నుండి పుట్టినది. శబ్ద, స్పర్శ, రూప, రస గంధములనే పంచతన్మాత్రలు ఆకాశము నుండి వాయువు, తేజస్సు, భూమి నుండి నీరు పుట్టినవి. సృష్టికి కారణము ప్రణవ నాదమైన ఓంకారము. 'ఓం' అనబడే అకార, ఉకార, మకార సంయుక్తాక్షరము 'బ్రహ్మ' అని భగవద్గీత, ఉపనిషత్తులు చెబుతున్నాయి. అందుకే ఓంకారము పరమాత్మ యొక్క రూపమైన బ్రహ్మ స్వరూపమే.

పరమేశ్వరుని ఢమరుక వాయిద్యం నుండి శబ్దములు ఏర్పడినవి. తర్వాత ఆ శబ్దములే అక్షరములుగా రూపొందినాయి. ఈశ్వరుని 14 సూత్రాలుగా అయి ఉణ్, ఋళుక్, ఏఓఙ్, ఐఔచ్, హయవరట్, లణ్, ఞ మ ఙణనమ్, ఘ భ ఞ్, ఘ ఢధష్, జబగడదశ్, ఖషచర, ధచటతవ్, కపయ్ శషసర్, హల్ ॥


ఈశ్వరుడు ఢమరుకం వాయిస్తూ మహాతాండవం చేసే సమయంలో ఆ ఢమరుక నాదం నుండి మహేశ్వర సూత్రాలు కైలాసంలో ప్రతిధ్వనించాయి. వర్ణమాలగా ఏర్పడినవి అన్నీ వాగ్రూపములే. అగ్నియే వాగ్రూపమున మానవుని ముఖము నుండి వెలువడు చున్నదని ఉపనిషత్తులు చెబుతున్నవి. కనుక అగ్ని ఎంత పవిత్రమైనదో వాక్కును కూడా అంత పవిత్రమైనదానిగా భావించ వలెను. అగ్నికి ఎంత మహిమ కలదో వాక్కునకు అంతే మహిమ ఉన్నదని పేర్కొన్నారు. అగ్ని ఎంత ప్రమాదకరమైనదో, వాక్కు కూడా అంతే ప్రమాదకరమైనదని తెలుసుకోవలెను.

మానవ మనుగడకు అగ్ని ఎంత సహాయ కారియో వాక్కు కూడా అంత సహాయకారి అని గమనించవలెను. వాక్కు కాలము కన్నా ముందు ఉన్నదని శృతి చెబుతుంది. సృష్టి ఆదిలో బ్రహ్మకు సహకరించుటకై ప్రకృతి ఆదిశక్తిగా అవతరించి సరస్వతీ రూపాన్ని సంతరించుకుంది. బ్రహ్మముఖము నుండి ఆరు వర్ణనలు, నాలుగు ఆవృత్తులలో గాయత్రీ మంత్ర రూపములో సరస్వతీ దేవి ఆవిర్భవించింది. గాయత్రియు, సరస్వతియు ఒకే తత్వమని వేదము చెబుతోంది. చిద్రూపిణి అయిన పరాశక్తి శబ్ద ప్రపంచముగా బయటపడి వెనువెంటనే అర్ధ ప్రపంచముగా పరిణమించింది. ఆమె పరా, పశ్యంతి, మధ్యమా, వైఖరీ అనబడు నాలుగు రూపములుగా మారి విభిన్న రూపాల భాషా ప్రపంచములో వివిధ భాషలకు, అనుభూతులకు మూలకారణమైనది.

శబ్దము మానవులలో మూలాధార చక్రములో 'పరా' రూపముగను, నాభియొక్క స్వాధిష్ఠాన చక్రములో 'పశ్యంతి' రూపముగాను, హృదయము యొక్క అనాహత చక్రములో 'మధ్యమా' రూపముగానూ, కంఠము యొక్క విశుద్ధ చక్రము నుండి వెలువడుతున్నప్పుడు 'వైఖరీ' రూపముగాను పరిణితి చెందుతూ వాక్కు రూపములో వెలుపలికి వస్తుంది. ఈ వాక్కు శక్తియే వర్ణము, పదము, మంత్రములుగా వ్యవహరింపబడుతోంది.


అకారమే సమస్త శబ్ధమని వేదము చెబుతోంది. భగవద్గీత కూడా అక్షరములన్నింటియందు అకారమే సారమైనదని, భగవత్ స్వరూపము అంది. స్త్రీ రూపములో ఉన్న వాక్కు భగవత్ తత్వమని చెబుతారు. వర్ణములు ఎనిమిది వర్గములుగా విభజిస్తారు. ప్రతీ వర్గమునకు ఒక్కొక్క వాగ్దేవత వుంటుంది. వశిని, కామేశ్వరి, మోదిని, విమల, అరుణ, జయని, సర్వేశ్వరి, కౌలిని అనే దేవతలు అధినేత్రులుగా వుంటారు. ఈ వాగ్దేవతల అనుగ్రహం సంపాదించడానికి ఎనిమిది వర్గాల వర్ణాలపై అవగాహన సాధించాలి. పరాశక్తియే ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అనే శక్తుల సమిష్టి రూపము. క్రమశిక్షణ, సంస్కారము, వాక్కు నియమములలో ఈ శక్తిని ఉపాసించిన వారి వెంట శుభప్రదములైన వాక్కులే వస్తాయి.

ప్రతి అక్షరంలోనూ అనంతమైన బీజశక్తి వుంది. అర్ధవంతమైన వాక్కు ముఖ్యం. వాక్కు, అర్ధం ప్రకృతి పురుషుల్లా, పార్వతీ పరమేశ్వరులుగా వేరు చేయలేనివని మహాకవి కాళిదాసు రఘువంశము మహాకావ్యంలో వాక్కు అర్ధం పార్వతీ పరమేశ్వరుల విభూతులు అని వర్ణించారు. *"వాగర్థా వివ సంపృక్తౌ వాగర్ధ ప్రతిపత్తయే ।*
*జగతః పితరౌవందే పార్వతీ పరమేశ్వరౌ ॥*



## పదకేళి - 16

**ఆసక్తికరమైన ఈ పదకేళి శీర్షికను క్రింద ఇవ్వబడిన ఆధారాలతో, మీ ఆలోచనలకు పదును పెట్టి సరియైన సమాధానాలను గళ్ళల్లో పూరించండి. పూరించిన పదకేళిని వాట్సాప్ 87903 17548 నెంబర్‌కు పంపవలసిందిగా కోరుతున్నాము. సరియైన సమాధానాలు వ్రాసినవారి పేర్లను పత్రికలో ప్రచురించగలము.**



**నిర్వహణ : శ్రీ చిల్లర సీతారామారావు, 87903 17548**

**అడ్డము :**

1. గోన గన్నారెడ్డి అను చారిత్రాత్మక నవలను రచించిన రచయిత ఎవరు? (7)
6. తలకట్టు, గుర్రపుశాల (2)
7. శుష్కోపవాసము (3)
8. డప్పు, డప్పు కొట్టుచు చేయు ప్రకటనము (3)
10. అటు నుంచి కాకి (2)
11. పనిపడు, కర్మ ప్రకారము హింసించువాడు, యముడు (5)
12. ఒక శబ్దాలంకారము (4)
15. ఒక గొల్లది, కర్ణుడి పెంపుడి తల్లి (2)
17. నల్లనిది, ఒక సంవత్సరము పేరు (2)
19. మనోవ్యధ, దుఃఖించు, పాడగు (2)
20. వధ, నరకుట (4)
22. శక్తి, తేజస్సు, మహాత్మ్యము (4)
25. భ్రాంతి, తిరుగలి, సుడి (3)
26. తిరము-శబ్దములో అంత్యాక్షరము లుప్తము (2)
27. తృష్ణ, దిక్కు, కోరిక (2)
28. ఇంగ్లీషు భాషలో డబ్బు, ధనము (2)
29. వ్రాతపూర్వకమైనది (2)
31. సి. నారాయణ రెడ్డి గారి గొప్ప కావ్యం (4)
32. తెలివిగలది (4)
34. రధమునెక్కువాడు, ఎద్దులు గట్టిన బండి (2)
35. విద్వాంసుడు (2)
36. కంఠమును అలంకరించిన నగ, ఒక ప్రసిద్ధ నాటకము (6)

**నిలువు :**

1. మూతి వెడల్పు గల కుండ, అల్లిక (3)
2. తలపై కొట్టు దెబ్బ, సొరకాయ బుర్ర, అల్లరి పిల్లవాడు (4)
3. ఆశ్చర్యము (2)
4. పిండివంట, నేత్రము (4)
5. జడ (4)
6. రావూరి భరద్వాజగారి ప్రసిద్ధ నవల (5)
9. చమురు - శబ్దములో ప్రథమాక్షరము లుప్తము (2)
13. చింతన, ధ్యానము, గమనము (4)
14. వ్రాయుటకు ఉపయోగించు సాధనము, లేఖిని, పంన్రెండు తూముల పరిమాణము (3)
16. ఒక ప్రసిద్ధ నవల. ఈ నవల ఆధారముగానే డా. చక్రవర్తి సినిమాను తీయడం జరిగింది. ఈ నవలా రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి (5)
18. లెక్కలు సరిచూచు గ్రామ కరణము (3)
19. పుష్పము, కలువ (2)
21. నరము, కండము, అగసాలెవాని గొట్టము (3)
23. కిరాతార్జునీయము అను సంస్కృత కావ్యమును రచించిన కవి (3)
24. దశరథుని తనయుడు, శ్రీరాముడు (4)
27. భూషణము, తొడవు (4)
29. ధ్వని, చప్పుడు (2)
30. ఎదురించుట, చంపునది, అంటుకొనెడి చెడ్డవ్యాధి, డేగ (3)
32. కర్మ, బ్రహ్మ, కాలము, విధము (2)
33. జన సమూహము, కొన్ని గ్రామములు కలిసిన సంస్థానము(2)

**గత నెల 'పద కేళి' 15 సమాధానాలు**

**అడ్డం :** 1. చిత్రలేఖిని 4. తాబేదారు 7. టవళి 9. ఖజ 10. జీవము 12. లాసు 13. ఇల 14. విరి 15. ఇక్షుధ్వనుడు 17. మదనుడు 19. గయుడు 20. దండియము 21. రగడ 23. కాక్షము 25. అయనము 26. లుకలుక 28. రామము 29. కనుగొలుపు 31. కలు 32. ఓం 33. మనుజు 34. ఢాం

**నిలువు :** 1. చిరంజీవి 2. లేహ్యము 3. నిటలాక్షుడు 4. తాళి 5. దాఖల 6 రుజ 8. వసుధ 11. వరిమడి 13. ఇడుగడ 15. ఇనుము 16. ముడుపు 18. దయనీయము 20. దండి 21. రక్ష 22. గములుగొను 23. కాముక 24. కలుపు 25. అమలు 27. కలుజు 28. రాక 30. నుమ

సరియైన సమాధానాలు రాసిన వారు:

**శ్రీయుతులు సిహెచ్.శివశంకర శాస్త్రి, సి.హెచ్. కృష్ణ కిషోర్, శ్రీమతులు ధనలక్ష్మి, ఎల్. వరలక్ష్మి, కె. కనకదుర్గ, డి. లలిత, ఆర్. కమలకుమారి, జి. రాజేశ్వరి**

**DHANWANTARI FOUNDATION INTERNATIONAL**
Regd.Office:8-1-206/A,RaghavendraHills, Mylardevpalli, Rajendranagar(M),Hyderabad-500 005, (R.R.Dist.)
Admin Office:H.No.2-3-693 / 4, Between D'Mart and Alicafe Road, Vaddera Basthi, Amberpet, Hyd.-13 Ph.: 040- 27551915, 27552484,27552185,27551914. Email: homarketing@dhanwantri.org

**NORTH ZONE**
V. KRISHNA KUMARI
Ph. 9347123081

**EAST ZONE**
B. RAJANI
Ph. 93471 23083 / 7670821009

**SOUTH TELANGANA ZONE-1**

**KHAMMAM**
S. SRIDEVI,
Ph.7670821084

**BHADRACHALAM**
A.VARALAKSHMI,
Ph. 7670821080

**NORTH TELANGANA ZONE**

**NIZAMABAD**
C.H. SUNILKUMAR,
Ph. 9948227467

**WARANGAL**
D. SUDARSHAN
Ph. 76708 21086 / 90520 78141

**SANGAREDDY**
K. MADHAVI
Ph. 7670821082/ 9030582735

**RAYALSEEMA ZONE**

**ANANTHAPUR**
K. RADHA, Ph. 7670821060

**TIRUPATHI**
M. RAMADEVI, Ph. 7670821077 98496 90991

**KADAPA**
SRINIVASARAO, Ph. 7670821061

**VIZAG ZONE**

**VIZAG**
V. V. MALLIKARJUNA SHARMA
Ph.0891-2731617/ 2721617, 94414 65626

**SRIKAKULAM**
G. KANAKA DURGA,
Ph.7670821076

**VIZIANAGARAM**
R. VIJAYALAKSHMI, Ph.7670821078

**CENTRAL ZONE**
P PADMAJA
Ph. 9347123071/ 7670821018

**MEHDIPATNAM**
P.GAYATRI,
Ph. 7670821058

**VIJAYAWADA ZONE**

**VIJAYAWADA**
S.K.S.VANI,
Ph.92931 40582
7670821075

**PRAKASAM ZONE**

**ONGOLE**
R. VARALAKSHMI,
Ph.7670821068 / 7670821069
99083 26918

**EAST & WEST GODAVARI ZONE**

**RAJAHMUNDRY**
D. SURYALAKSHMI
Ph.76708 21071
72072 47061

**KAKINADA**
M. LAKSHMI KUMARI
Ph.7670821057/ 9885719520

**INTERSTATE BRANCHES**

**BENGALURU**
SATISH KULKARNI
Ph.080-26396226, 9632786238

**DELHI**
K. PADMAJA,
Ph.011-45874196/ 09313985357

**MUMBAI**
B.R. ACHARYULU,
Ph. 9869072257

**SOUTH ZONE**
M.B.S. L. PADMAVATHI
Ph. 9347123086

**WEST ZONE**
Bh. SUNITHA,
Ph. 9347123072, 9346853075

**SERVICE CENTERS AT BANGALORE - KARNATAKA**

**BANGALORE-1 (BTMLAYOUT)**
Ph. 9902137956

**BANGALORE-2 (JAYANAGAR)**
Ph. 9482219306, 6363559159

**BANGALORE-3 (K.R.PURAM)**
Ph. 917899422133

**BANGALORE-4 (YELAHANKAI)**
Ph. (0)8495836415

**BANGALORE-5 (J.P.NAGAR)**
Ph. (0)9880908926

**BANGALORE-5 (PEENYA-3RDPHASE)**
Ph.9901920362

*సంస్థ సభ్యులకు మనవి*

ప్రతి మాసం పత్రిక **57, 58** పేజీలలో సభ్యుల సౌకర్యం కోసం ఏపి, తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో వున్న సంస్థ శాఖల చిరునామాలను, నిర్వాహకుల పేర్లు, ఫోన్ నెంబర్లతో సహా వివరంగా ఇవ్వడం జరుగుతోంది. పత్రికలో స్థలా భావం వల్ల శాఖ నిర్వాహకుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లను మాత్రమే ఇవ్వడం జరిగింది. దయచేసి సభ్యులు సహకరించ ప్రార్థన.

Printed, Published and Edited by Dr. Pantangi Kamalakara Sharma on behalf of M/s. DFI Publications Private Limited H.No. 8-1-206/A, C/o. Raghavendra Hospitals, Raghavendra Hills, Mylardevapally, R.R.Dist, Hyderabad-500 005. Printed at DFI Publications Private Limited, 2-3-693 / 4, Between D'Mart and Alicafe Road, Vaddera Basthi, Amberpet, Hyderabad - 500 013.

# DFI INFRA PROJECTS PRIVATE LIMITED

DFI INFRA PROJECTS PVT. LTD., i s one of the Commercial wings of Dhanwantari Foundation International, involved in developing residential and commercial spaces.

We believe in delivering high quality product in order to meet the needs of the customers to their utmost satisfaction.

## WE ARE A PROGRESSIVE CIVIL ENGINEERING & CONSTRUCTION COMPANY ENGAGED IN INFRASTRUCTURE PROJECTS

### OUR SERVICES

- Construction Activities
- Land Developments
- Government Approvals for Constructions
- Home Renovations
- Property Management
- Liaisoning with sale of Lands / Plots / Flats

**Your Property - Our Priority**





### ADMIN OFFICE

**2-3-693 / 4, Between D'Mart and Alicafe Road,**
**Vaddera Basthi, Amberpet,**
**Hyderabad - 500 013**

Email:- dfiinfraprojectspvtltd@gmail.com

Avail the opportunity *& Let us prosper together*

For further particulars Members may please contact

Administrator : Smt. Anuradha Akella @ 93471 23079
Head of Marketing : Smt. K. Padma @ 93471 23078

Dr. P. Kamalakara Sharma
Managing Director

FEBRUARY 2024 Date of Publications.
**Postal Reg. No. HSE/902/2022-2024**

**DHANWANTARI VANI**
**RNI Reg. No.APMUL/2009/30041**




# ధన్వంతరి స్వాస్థ్య కార్డు

**పేద, మధ్య తరగతి వారికి కూడా అందుబాటు ధరలతో, నైతిక విలువలతో, ఆధునిక వైద్యము అందించటం ఈ కార్డు ముఖ్య ఉద్దేశ్యము.**


ప్రత్యేకతలు: 1. వయసుతో సంబంధం లేకుండా అందరికి ఇది వర్తిస్తుంది. సామాన్యంగా 40 సంవత్సరాలు దాటిన తరువాత కార్డు ధర పెంచుతారు. ధన్వంతరి కార్డు విషయంలో ఏ వయసు వారికైనా ఒకే రుసుము ఉంటుంది.

2. సామాన్యంగా హెల్త్‌కార్డు అమ్మేటప్పుడు సరైన వివరాలు తెలుపరు. కొన్న తరువాత అవసరమై వెళ్ళినప్పుడు ఇది Pre existing disease కార్డు కొనక ముందే ఉన్న ఆరోగ్య సమస్య కాబట్టి ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాల తరువాతనే చెల్లుబాటు అవుతుంది అని దాటవేస్తారు. ధన్వంతరి కార్డు ద్వారా మన DFI Hospitalsలో అందుబాటులో నున్న అన్ని వైద్యసేవలకు ఆ కార్డు పొందినప్పటి నుండి Pre existing disease అనే సాకు చెప్పక రాయితీ లభిస్తుంది. ఏ డాక్టరు సర్టిఫికెట్ అవసరం లేకుండా ఈ ధన్వంతరి కార్డు ఇవ్వబడుతుంది.
3. ప్రస్తుత పరిస్థితులలో ఇన్సూరెన్స్ ఉన్నవాళ్ళకు ఒకరకంగా, లేనివాళ్ళకు ఒకరకంగా వైద్య సేవలందిస్తారు. కార్డు విలువను బట్టి ఆర్థిక పరిమితి మొత్తము లాగేసేటట్లు, అనైతిక చర్యలతో వైద్యసేవలుంటాయి. ధన్వంతరి కార్డు ద్వారా ఎటువంటి ఆరోగ్య సమస్యలైనా ఉన్న వసతులతో, నైతిక విలువలతో కూడిన వైద్యము, చెప్పిన రాయితీతో అందించబడుతుంది.
4. సామాన్యంగా హెల్త్ కార్డు ద్వారా లభించే అధిక రాయితీ పూర్తయితే మళ్ళీ, డబ్బు కట్టే వరకు ఏ రాయితీ లభించదు. ఒకవేళ వాడక పోయినా ఒక సంవత్సరం తరువాత అది చెల్లుబాటు కాదు. మళ్ళీ మరుసటి సంవత్సరానికి అప్పటి పెరిగిన ధరలతో కొనవలసిందే. ధన్వంతరి కార్డు ఐదు సంవత్సరాల పాటు చెల్లుబాటవుతుంది. వ్యక్తిగత కార్డులు దాదాపు 14 వేల నుండి ఒక సంవత్సరం చెల్లుబాటుతో ఉన్నాయి. వీటి ద్వారా 2 లక్షల నుండి 20 లక్షల వరకు రాయితీలుంటాయి. వయస్సు పెరిగినకొద్దీ కార్డు ధర దాదాపు రూ. 35 వేలు ఆ పైనే వెచ్చించవలసి వస్తుంది. కేవలం ఒక సంవత్సరం కాలపరిమితి లేదా నిర్ణీత పరిమితి దాటితే ఇక చెల్లుబాటుకాదు. ధన్వంతరి కార్డు ద్వారా కనీసం వైద్యసేవలలో 15% రాయితీ లభిస్తుంది. అది ఎన్నిసార్లయినా వైద్యానికయ్యే ఆర్థిక పరిమితి లేకుండా 5 సంవత్సరాల పాటు అందుబాటులో ఉంటుంది.
5. కార్డు ఉన్న వారికి సామాన్యంగా అయ్యే ఖర్చును బాగా పెంచి అందులో రాయితీ కల్పిస్తామని చెపుతారు. అది చివరకు ఏ రాయితీ లేకుండా ఉన్నవారికి అందుబాటులో నున్న ధరకంటే ఎక్కువే అవుతుంది. ధన్వంతరి కార్డు ద్వారా ఈ అరమరికలు లేకుండా, నైతిక విలువలతో కూడిన వైద్యము, నిజమైన రాయితీతో అందించబడుతుంది.
6. అత్యవసర పరిస్థితులలో, చేతిలో డబ్బులేనప్పుడు ఆరోగ్యసమస్యకు అయ్యే సుమారు ఖర్చు తెలుపుతారు. భరించగలము అనుకొంటే సమయానికి డబ్బు లేకున్నా వైద్యసేవలు ధన్వంతరి కార్డు ద్వారా అందుబాటులో ఉంటాయి. డిస్చార్జ్ అయ్యేలోపు వాళ్ళు చెల్లించాల్సి ఉంటుంది.
7. రెండు తెలుగు రాష్ట్రాలలో కేవలం బ్రాహ్మణ యాజమాన్యంలో రాబోతున్న ఏకైక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.
8. ప్రస్తుతం హైదరాబాద్‌లో మొదలయ్యే ఈ హాస్పిటల్, రాబోయే రోజులలో అన్ని జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు విస్తరించబోతుంది. వీటికి అనుబంధంగా మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు మొదలైనవి ఆవిర్భవిస్తాయి.

**పైన పేర్కొన్న అన్ని వసతులతో ధన్వంతరి హెల్త్ కార్డు కేవలం 11,000/- పదకొండువేల రూపాయలు మాత్రమే**

★ ఇది కేవలం మూడు నెలలు మాత్రమే ఇవ్వబడుతుంది. ★ వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తిస్తుంది. ★ అందుబాటులో నున్న అన్ని వైద్యసేవలకు ఆరోగ్య సమస్య ఎప్పటిదైనా రాయితీ వర్తిస్తుంది.

★ ఔట్‌పేషంట్ విభాగంలో 5% రాయితీ, డయాగ్నోస్టిక్ విభాగంలో 5%, ఇన్‌పేషంట్ విభాగంలో 5% రాయితీ లభిస్తుంది. ఈ విధంగా దాదాపు కనీసం 15% రాయితీ లభిస్తుంది. ధన్వంతరి సభ్యులందరు ఈ మహదవకాశాన్ని సద్వినియోగపరచు కోవలసినదని కోరుతున్నాము.




**DSC GENERAL** — VALIDITY : 5 yrs from issue of DSC

| | | Procedure | Discount |
|---|---|---|---|
| Facilities | | OP | 5% |
| | Diagnostics | Lab | 10% |
| | | Biochemistry | 10% |
| | | Imaging | 5% |
| Day Care Procedures and In Patient Services | Surgical / Non Surgical | 5% on service charges; Consumables - Actuals | |

**If Undelivered return to : DFI PUBLICATIONS PVT. LTD.,** 2-3-693 / 4, Between D'Mart and Alicafe Road, Vaddera Basthi, Amberpet, Hyderabad - 500 013 **Ph: 040- 2755 1914, 2755 1915**